కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 300 పేజీలు : 10+4 వెల : 6.50



కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



రైతు బంధు

ఎకరాకు ఏటా రూ. 16,000 కు పెంచబడుతుంది

కేసీఆర్ బీమా

దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ₹5 లక్షల బీమా

కేసీఆర్ భరోసా



రెసిడెన్షియల్ స్కూళ్లు అగ్రవర్ణ పేదలకు

అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున

ఆసరా పింఛను

నెలకు ₹5,016 కు పెంచబడుతుంది

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి

అసైన్డ్ భూములు

ఆంక్షలు ఎత్తివేత

సౌభాగ్యలక్ష్మి

₹3,000 నెలకు పేద మహిళలకు

గ్యాస్ సిలిండర్

అర్హులైన పేద కుటుంబాలకు ₹400 కే

సొంత భవనాలు

మహిళా స్వశక్తి గ్రూపులకు

కేసీఆర్ ఆరోగ్య రక్ష

ఆరోగ్య బీమా పరిమితి ₹15 లక్షలకు పెంపు

పింఛన్ దివ్యాంగులకు

నెలకు ₹6,016 కు పెంపు

అన్నపూర్ణ పథకం

సన్నబియ్యం సరఫరా

రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి



బుధవారం సిద్దిపేట రంగధాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి హరీష్‌రావు



బుధవారం భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



బుధవారం హైదరాబాద్ బిర్లామందిర్‌లో ప్రత్యేక పూజలు చేసిన పిసిసి చీఫ్ రేవంత్

## ముగ్గురు పోలీసు అధికారులపై వేటు

సి.వి ఆనంద్‌తో పాటు కొన్ని జిల్లాల ఎస్‌పిలను, కమిషనర్లను ఎన్నికల సంఘం బదిలీ చేయడం తెలిసిందే. కొందరికి వేరే పోస్టింగులు లభించగా ఆనంద్ సహా మరికొందరికి ఇంకా ఎలాంటి పోస్టింగ్ లభించలేదు. దీని తరువాత కూడా మరికొందరిని ఎన్నికల సంఘం బదిలీ చేసింది. అయితే ఎన్నికలకు ఒక్కరోజు ముందు హైదరాబాద్‌లో ఏకంగా డిసిపితో పాటు ఎసిపి, ఇన్‌స్పెక్టర్లను అది కూడా ఒకే జోన్‌కు చెందిన వారిపై సస్పెన్షన్ వేటు వేయడం పోలీసు శాఖలో సంచలనం రే పింది.

**బిఆర్ఎస్ నాయకుడి తనయుడి డబ్బులు పట్టుబడితే మరో ఇద్దరిని నిందితులుగా చూపినందుకే వేటు**

ఇదిలావుండగా సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు నాయక్, చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్‌లపై ఎన్నికల సంఘం వేటు వే యడం వెనుక పెద్ద తతంగం నడిచిందని తెలిసింది. ఎన్నికల తనిఖీల్లో భాగంగా ముషీరాబాద్‌లోని సంతోష్ ఎలైట్ అపార్ట్‌మెంట్‌లో 18 లక్షల రూపాయల నగదు, చెక్ బుక్, రెండు సెల్‌ఫోన్లు పోలీసులు పట్టుకున్నారు. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో ఈ డబ్బులు ముషీరాబాద్ ఎంఎల్‌ఎ ముఠా గోపాల్ తనయుడు ముఠా జయసింహావి చెందినవిగా తేలింది. అయితే ఎఫ్ఐఆర్‌లో ముషీరాబాద్ పోలీసులు గుర్తు తెలియని వ్యక్తులవిగా రాశారు. ఇదే సమయంలో దీనికి సంబంధించి సరైన సె క్షన్లు కూడా నమోదు చేయలేదు. దీనిపై కాంగ్రెస్ నాయకులు గొడవకు దిగితే ముఠా గోపాల్ అనుచరులు సంతోష్, సుధాకర్‌లు అసలైన నేరగాళ్లని చెబుతూ వారిని అరెస్ట్ చేశారు. దీనిపై కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు అన్ని ఆధారాలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో దీనిపై విచారించిన ఎన్నికల సంఘం సెం ట్రల్ జోన్ డిసిపిగా వున్న నాన్ కేడర్ ఎస్పీ వెంకటేశ్వర్లు నాయక్, చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్‌లను ఎన్నికల సంఘం విధుల నుంచి సస్పెండ్ చేసింది. వీరి స్థానాల్లో తాత్కాలికంగా ఇతరులను నియమించారు.

## తాజా పరిస్థితిపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

వారి అంచనా. గత ఎన్నికల్లో 12 శాతం ఓటర్లున్న ముస్లిం మైనారిటీలు గంపగుత్తగా బిఆర్ఎస్‌కు ఓటు వేశారని, కానీ, ఈ సారి మెజారిటీ ఓటర్లు కాంగ్రెస్‌కు మొగ్గు చూపారని, ఆదే విధంగా క్రిస్టియన్ మైనారిటీలు కూడా అనుకూలంగా మారారని, తెలుగుదేశం పార్టీతో పాటు జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సీమాంధ్రులు పార్టీ వైపు మొగ్గు చూపటం కలిసొచ్చే అంశ మని, గత ఎన్నికల్లో 3 లక్షలకు పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు గంపగుత్తగా బిఆర్ఎస్‌కి ఓట్లేశారని, ప్రస్తుతం వారు కూడా కాంగ్రెస్‌కు జైకొట్టనున్నారని కాంగ్రెస్ నేతల విశ్లేషణ. 30 లక్షలకు పైగా ఉన్న నిరుద్యోగులు, పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు, కాంగ్రెస్ నేతల మధ్య ఐక్యత, ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఉన్న నేతలకు టికెట్లు ఇవ్వడం, సిపిఐతో పాటు, విప్లవ పార్టీల మద్దతు, పార్టీ అగ్రనేతల ప్రచారం తదితర అంశాలు పార్టీని గెలిపిస్తాయని అంచనా వేస్తున్నారు.

## బస్, రైల్వే స్టేషన్లు కిటకిట

ఊళ్లలోనే వుండడం విశేషం . ఈ క్రమంలో వీరంతా గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి తమ ఊళ్లకు వెళ్లి ఓటు వేయనున్నారు. ప్రముఖుల విషయం ఇలావుంటే ఉద్యోగులు, వ్యాపారులు కూడా ఇదే పంథాను అనుసరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓటింగ్ నాడు హైదరాబాద్‌లో వుంటున్న వారంతా తమ సొంత ఊళ్లలో ఓటింగ్‌లో పాల్గొని విధిగా ఓట్లు వే స్తుండడం ఎప్పటి నుంచో జరుగుతోంది. ఇక గురువారం నాటి ఎన్నికల కోసం జంట నగరాలు, శివార్లలోని వేలాది కాలనీలకు చెందిన లక్షలాది మంది ప్రజలు ఇప్పటికే తమ సొంత ఊళ్లకు వెళ్లగా మరికొందరు గురువారం నాడు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. పోలింగ్ కోసం సొంత ఊళ్లకు వెళుతున్న ఓటర్లతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా కనిపించాయి. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు కూడా రద్దీగా కనిపించాయి. ఓటింగ్ కోసం వెళ్లే వారిని దృష్టిలో వుంచుకుని ఆర్టీసీ సహా ప్రైవేటు బస్సుల నిర్వాహ కులు అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. మరికొందరు సొంత వాహనాలలో ఓటింగ్‌లో పాల్గొనేందుకు బయలు దేరారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంత ఊళ్లకు లక్షలాది మంది హైదరాబాద్ నుంచి బయలుదేరడంతో హైదరాబాద్‌లోని రహదారులపై వాహనాల రద్దీ చాలావరకు తగ్గింది. నిన్నటి వరకు నగర రహ దారులు వాహనాలతో కిటకిటలాడిపోగా బుధవారం నాడు ఇందులో మార్పు కనిపించింది. నగరంలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు ఇతర మార్గాల్లో వాహ నాల రద్దీ తగ్గడంతో వాహనాలు సగటు వేగం కొంతమేర పెరిగింది. మరోవైపు కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సొంత ఊళ్లకు వెళ్లడంతో అక్కడ దొంగలు హల్ చల్ చేయకుండా చూసేందుకు పోలీసులు గస్తీ బృందాలను అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు. వాస్తవానికి గస్తీ బృందాలు గురువారం నాడు పోలింగ్ ఏర్పాట్లలో బిజీగా వుండే వీలున్నా తమ తమ సెక్టార్లలో నిఘా కొనసాగించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఓట్లు వేసేందుకు సొంత ఊళ్లకు వెళ్లిన నగరవాసులు గురువారం సాయంత్రం లేదా శుక్రవారం నాటికి తిరిగి హైదరాబాద్‌కు చేరుకునే వీలుండడంతో అప్పటి వరకు కాలనీలపై నిఘా వుంచాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# ఓటుకు అంతారెడీ

పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉన్న 13 నియోజకవర్గాలలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతున్న ప్పటికీ సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. సిర్పూర్, చెన్నూర్, బెల్లంపల్లి,మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం,అశ్వారావుపేట,భద్రాచలం నియోజకవర్గాలు ఈ జాబితాలో ఉన్నాయి. మిగతా 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీఏర్పాటు చేసింది.27,094 పోలింగ్‌కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాటు కొనసాగుతున్నా యి. ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించి కుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొననున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 2290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇందులో 2068 మంది పురుషులు, 221 మంది మహిళలు కాగా ఒకరు ట్రాన్స్ జెండర్ ఉన్నారు. బిఆర్ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ ఉండగా... కాంగ్రెస్ అభ్యర్థులు 118 చోట్ల బరిలో ఉన్నారు. బిజెపి అభ్యర్థులు 111 స్థానాల్లో పోటీలో నిలవగా.. మిత్రపక్షం జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తోంది.సిపిఎం 19,సిపిఐ ఒక స్థానంలో,బిఎస్పీ నుంచి 108 అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఇతర పార్టీలు,స్వతంత్రులు ఈ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో పోటీలో నిలిచారు. అత్యధికంగా ఎల్బీనగర్‌లో 48 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా, అత్యల్పంగా నారా యణపేట, బాన్సువాడలో కేవలం ఏడుగురు అభ్యర్థులు మాత్రమే ఎన్నికల బరిలో నిలిచారు. ప్రతిదానికి ఒక సెక్టార్ ఆఫీసర్ ఉంటారని, ముఖ్యంగా అతనే ఆ కేంద్రంలో కోఆర్డినేట్ చేస్తారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు.. పీఓ దగ్గర ఏమైనా సమస్య ఉంటే వారు సెక్టార్ ఆఫీసర్‌తో మాట్లాడతారు. ఈవీఎంలో ఏమైనా సమస్య వస్తే ఎక్స్‌ట్రా ఈవీఎం ఆయన దగ్గరే ఉంటుంది. వీళ్లకి ఆ కేంద్రంలో ప్రత్యేక అధికారాలు ఉంటాయి. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారికి రవాణా సదుపాయంతో పాటు 21,686 వీల్ చైర్స్ సిద్ధం చేశారు. 80 ఏళ్లకు పైబడిన వారికి కూడా ఉచిత రవాణా సదుపాయం ఉంటుంది. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు,నమూనా బ్యాలెట్లు ముద్రించారు. ఓటింగ్ శాతాన్ని పెంచే కసరత్తులో భాగంగా స్థానిక సంస్కృతిని ప్రతిబింబిస్తూ 644 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. 120 కేంద్రాలను దివ్యాంగులు, 597 కేంద్రాను మహిళలు నిర్వహించనున్నారు.

ఎన్నికల కదనరంగంలో ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. ఆకర్షణీయమైన పథకాలు,హామీలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని రకాల వ్యూహ ప్రతి వ్యూహాలను అమలు చేశాయి. మేనిఫెస్టోలు, గ్యారంటీలు,భరోసా అంటూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. అభ్యర్థులు, పార్టీ నేతలు,కార్యకర్తలు,శ్రేణులతో పాటు ముఖ్యనేతలు,అగ్రనేతలు ప్రచారాన్ని హోరెత్తించారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అధికార బిఆర్ఎస్ తీవ్రంగా యత్నిస్తోంది. 2014,2018 ఎన్నికల్లో ఘన విజయంతో రాష్ట్ర పాలనా పగ్గాలు దక్కించుకొన్న కెసిఆర్ నేతృత్వంలోని గులాబీ దళం.. హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. పదేళ్లుగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్న నినాదంతో ఎన్నికలు ఎదుర్కొంటోంది. పార్టీ అధినేత కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కెటిఆర్,హరీశ్‌రావు మంత్రులు,అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.

**ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిననప్పటికీ రెండు ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్...**

ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని శ్రమిస్తోంది. ఇటీవలి కర్ణాటక ఎన్నికల గెలుపు స్ఫూర్తితో రాష్ట్రంలోనూ అదే తరహా వ్యూహంతో ముందుకెళ్లింది. ఆయా వర్గాలే లక్ష్యంగా గ్యారంటీలు ప్రకటించి..గతానికి భిన్నంగా దూకుడుగానే వెళ్లిందని చెప్పవచ్చు. పొత్తులో భాగంగా సిపిఐకి ఓస్థానాన్ని కేటాయించిన కాంగ్రెస్... కోదం డరాం నేతృత్వంలోని జన సమితి మద్దతు పొందింది. షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్‌టీపీ సంఘీభావం ప్రకటించింది. మార్పుకావాలి. కాంగ్రెస్‌రావాలి అంటూ కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది. అభ్యర్థిత్వాల విషయంలో సుదీర్ఘ కసరత్తు చేసిన పార్టీ సర్వేల ఆధారంగా ఎంపిక చేసింది. బిఆర్ఎస్‌లో అవకాశం రాని సీనియర్ నేతలు,బిజెపిలో అసంతృప్తిగాఉన్ననేతలను పార్టీలోచేర్చుకొని వారికిఎన్నికల్లో అవకాశం ఇచ్చింది. ఆర్థికంగా, ఇతర రకాలుగా బలంగా ఉన్న నేతలకు టిక్కెట్లు ఇచ్చి బరిలో దింపింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో బిజెపి ఎన్నికలపై కమలం అధినాయకత్వం దృష్టి సారించింది. రెండు చోట్లా బిజెపి ప్రభుత్వం ఉంటే అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందంటూ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. సర్కార్ వైఫల్యా లను ఎండగడుతూ...కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ కార్యక్రమాలు ప్రధాన అస్త్రాలుగా ఎన్నికలకు వెళ్లింది.

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 26లక్షల 2వేల 799 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు ఒక కోటీ 62లక్షల 98వేల 418 ఓట్లు, మహిళలు ఒక కోటీ 63లక్షల ఒక వెయ్యి 705 ఓట్లు ఉన్నాయి. అంతేగాక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. కొత్తగా యువ ఓటర్లు(18-19) 9లక్షల 99వేల 667 మంది ఉన్నారు. అందులో అబ్బాయిలు 5లక్షల 70వేల 274 మంది, అమ్మాయిలు 4లక్షల 29వేల 273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 120 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్ ఓటర్లు (80వేల పైబడి) 4లక్షల 40వేల 371 మంది ఉన్నారు. వీరి కోసం ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,933,దివ్యాంగులు 5లక్షల 6వేల 921 మంది ఉన్నారు. డిసెంబర్ 3వ తేదీన ఫలితాలు వెలవనున్నాయి. పోలింగ్ నిర్వహణలో లక్షా 85వేల సిబ్బంది, 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది.

## వారం - వర్జ్యం

తేది : 30-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ మ.2.25, ఆరుద్ర మ.3.01,
వ.మ.3.50-5.33, దు.ఉ.10.03-10.45,
2) మ.2.32-3.17, అనురాధ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకింగ్ వ్యవహారాలపైన దృష్టిని సారిస్తారు. సంఘ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం:** నూతన కార్యక్రమాలను చేపట్టడానికి కావలసిన వనరులు సమకూరుతాయి. స్వల్ప ధనలాభం

**మిథునం:** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. స్వల్పధనలాభ సూచన. సభలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** రాజకీయ,కళా పారిశ్రామిక రంగాలలోని వారికి అనుకూలం. ఋణాలు తీరుస్తారు.

**సింహం:** మీ అంచనాలకన్నా మీ ఇంటిలోని వారి ఊహే నిజమవుతుంది. సభలు, సన్మానాలు.

**కన్య:** నిజం చెప్పి చెడ్డవారవడం కన్నా.... అబద్ధం చెప్పి మంచివారు అనిపించుకోవడం ఉత్తమం.

**తుల:** వైఖరిలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రజాసంబంధాలు బాగుంటాయి.

**వృశ్చికం :** అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. ఆనందోత్సాహాలను కలిగి ఉంటారు. వాహన యోగం.

**ధనుస్సు:** సకుటుంబంగా బంధువర్గంతో మాటపట్టింపులు ఏర్పడతాయి. వస్తు కొనుగోలు.

**మకరం:** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**కుంభం:** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి. వీటిని నేర్పుగా ఉపయోగించుకోండి.

**మీనం:** సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల అప్రమత్తత అవసరం. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలంగాణ, ఎపిలో జోరు పెరిగిన బెట్టింగ్‌లు

అనుకూలంగా రాగా మరికొన్నింటిలో కాంగ్రెస్ గెలుస్తుందని వచ్చాయి. ఇక బి జెపికి ఐదారు సీట్లకు మించి రావని అన్ని సర్వేలు చెబుతుండగా తాము కచ్చితంగా 20 లేదా అంతకు మించిన స్థానాలు సాధిస్తామని ఆ పార్టీ నాయకులు ధీమాగా చె బుతున్నారు. బిజెపి తరపున ప్రధాని మోది, హోం మంత్రి అమిత్ షా సహా అనేక మంది మంత్రులు, ఇతర నాయకులు ప్రచారం చేయడం తమకు కలిసి వస్తుందని ఆ పార్టీ ధీమాగా వుంది. అయితే ఎన్నికల ఫలితాలు డిసెంబర్ మూడవ తేదీన వెలువడనుంది. గురువారం పోలింగ్ జరగనుండగా బుధవారం సాయంత్రం నుంచి బెట్టింగ్‌లు మొదలయ్యాయి. ఈ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిలో తెలంగాణతో పాటు ఎపికి చెందిన వారు అనేక మంది వున్నట్లు తెలిసింది. బెట్టింగ్‌లపై నిషేధం వు న్నా పందెంరాయుళ్లు మాత్రం ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 965473
2nd Prize Rs.7000/- 33066
3rd Prize Rs.3500/-
11647 23868 30410 36306 57715
59756 61457 68235 73856 85339
4th Prize Rs.200/-
0987 1700 2851 3044 4530 5183 6406
6833 7439 8850
5th Prize Rs.100/-
1524 2268 2384 3472 4031 4771 5715
5892 6405 8083
6th Prize Rs.50/-
0096 2019 3684 4852 6422 7571 9380
0114 2021 3688 5046 6445 7761 9668
0164 2117 3837 5088 6470 8095 9714
0340 2180 3917 5348 6476 8408 9731
0465 2322 3954 5570 6518 8478 9753
0660 2326 3984 5603 6752 8735 9759
0916 2329 4052 5849 6760 8775 9851
1080 2347 4088 5933 6774 8809 9877
1150 2545 4091 5995 6952 8861 9894
1287 2619 4120 6110 7024 8893 9918
1344 2633 4168 6258 7157 9049
1389 2655 4193 6276 7232 9164
1487 3216 4196 6298 7260 9212
1684 3493 4227 6311 7442 9248
1718 3669 4673 6392 7519 9362

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 548921
2nd Prize Rs.7000/- 96948
3rd Prize Rs.3500/-
01195 03396 17393 23859 55471
57929 60820 73479 76867 89155
4th Prize Rs.200/-
0607 2108 2176 3077 3413 4002 4108
4187 8123 8577
5th Prize Rs.100/-
0989 2165 2377 3272 3300 4790 5002
5331 6102 8948
6th Prize Rs.50/-
0026 1021 3063 4478 5792 7405 8361
0087 1041 3064 4764 6017 7406 8610
0103 1418 3142 4852 6091 7461 9142
0112 1644 3195 4865 6163 7547 9206
0267 1696 3345 4965 6198 7631 9208
0285 1841 3349 4983 6500 7656 9319
0346 1901 3362 4995 6552 7675 9333
0356 1938 3476 5040 6854 7773 9427
0372 2120 3546 5349 6863 7778 9435
0599 2163 3750 5420 6865 7877 9959
0641 2287 3761 5446 7044 8181
0688 2875 3797 5532 7064 8186
0789 2962 3834 5587 7113 8194
0802 2970 3875 5739 7188 8301
0958 3011 4352 5778 7216 8344

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 448795
2nd Prize Rs.7000/- 09086
3rd Prize Rs.3500/-
22133 22516 24361 24799 32137
39262 48585 49390 56155 90895
4th Prize Rs.200/-
0380 0692 1307 1357 2268 6920 7156
9146 9254 9923
5th Prize Rs.100/-
0207 0383 0412 1799 3110 3372 4024
5675 8047 9765
6th Prize Rs.50/-
0018 1570 2810 3933 6102 7843 9264
0069 1636 2880 4050 6400 7863 9318
0163 1747 2902 4084 6415 7890 9389
0559 1915 2921 4830 6491 8080 9513
0650 1921 3220 4864 6543 8172 9532
0664 1962 3267 4965 6596 8222 9560
0701 2086 3318 5039 6671 8249 9593
0833 2151 3343 5554 6745 8371 9695
0925 2188 3519 5561 6796 8435 9777
0954 2211 3611 5568 6958 8617 9839
1013 2247 3683 5607 7017 8638
1104 2501 3715 5685 7018 8651
1350 2542 3754 5702 7461 8678
1450 2568 3762 5861 7469 8683
1515 2796 3778 5974 7556 8940

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 173549
2nd Prize Rs.7000/- 45757
3rd Prize Rs.3500/-
09584 29287 31085 32964 37685
62273 66985 71555 80197 96262
4th Prize Rs.200/-
1027 1642 1722 2321 2529 4378 6268
6700 7472 8898
5th Prize Rs.100/-
0917 1398 1841 1963 2390 4897 7802
8059 8544 9896
6th Prize Rs.50/-
0023 1762 3243 4716 6109 7237 8503
0039 1808 3244 4773 6133 7414 8509
0091 2119 3337 4836 6235 7634 8646
0175 2141 3446 4926 6345 7817 8903
0244 2201 3547 5040 6369 7866 9087
0260 2203 3699 5187 6423 7935 9494
0458 2235 3838 5190 6485 8069 9692
0540 2325 3989 5316 6547 8083 9746
0762 2359 4076 5342 6599 8090 9755
1023 2523 4090 5382 6683 8115 9796
1144 2772 4244 5458 6743 8141
1298 2865 4461 5645 6889 8431
1420 2935 4503 5815 6909 8449
1530 3068 4611 6063 6948 8477
1589 3073 4713 6106 7201 8493

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 251387
2nd Prize Rs.7000/- 30004
3rd Prize Rs.3500/-
08495 14564 25141 37967 66571
77462 79507 85259 86173 93843
4th Prize Rs.200/-
0348 1341 2249 5092 6466 7194 7659
7779 8722 9633
5th Prize Rs.100/-
2107 2637 2699 3130 3598 4292 5750
5921 7156 9356
6th Prize Rs.50/-
0093 1101 2274 3917 5171 6795 8779
0120 1120 2617 4109 5261 7137 8874
0215 1230 2886 4127 5455 7332 8992
0282 1231 2961 4224 5556 7396 9149
0367 1255 3127 4247 5571 7474 9242
0375 1322 3312 4302 5654 7591 9378
0630 1342 3331 4309 5746 7652 9696
0690 1485 3333 4361 5940 7660 9748
0770 1570 3357 4417 6169 8050 9948
0780 1695 3443 4491 6205 8099 9989
0814 1698 3463 4594 6262 8146
0843 1863 3526 4693 6452 8262
0894 1865 3728 4872 6475 8390
0916 1946 3853 4991 6476 8585
0917 1954 3855 5073 6747 8639

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 859902
2nd Prize Rs.7000/- 95656
3rd Prize Rs.3500/-
03581 16892 43238 55363 57956
60129 61116 63355 69448 75203
4th Prize Rs.200/-
0516 0773 1922 3338 5403 5974 6536
8758 8875 9138
5th Prize Rs.100/-
0680 1671 4885 4996 6041 6615 7535
8119 8147 9964
6th Prize Rs.50/-
0027 1514 2940 4737 6709 8306 9560
0092 1585 3107 4919 6930 8389 9611
0359 1599 3439 5048 6947 8398 9648
0364 1648 3630 5244 7035 8438 9703
0384 1666 3638 5397 7070 8483 9720
0407 1831 3748 5939 7102 8549 9753
0453 1861 3883 6036 7120 8588 9787
0491 1892 3958 6101 7157 8656 9901
0755 1957 4188 6137 7368 8898 9905
0781 2077 4228 6181 7508 8950 9926
0789 2114 4360 6199 7511 8983
1079 2228 4390 6271 7809 9059
1090 2411 4454 6336 7886 9154
1320 2647 4466 6469 7950 9165
1451 2904 4482 6598 8104 9342

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 968131
2nd Prize Rs.7000/- 62211
3rd Prize Rs.3500/-
01829 36577 44325 45425 46016
59142 69241 86686 94666 98744
4th Prize Rs.200/-
0551 0803 1159 6294 6646 7302 8021
9231 9393 9659
5th Prize Rs.100/-
2501 3391 3573 3998 6022 6358 8210
8478 9546 9683
6th Prize Rs.50/-
0005 1041 2770 4495 5715 7659 9101
0028 1047 2824 4762 6127 7703 9281
0116 1056 3100 4769 6161 7733 9321
0300 1095 3173 4993 6322 7759 9419
0334 1284 3474 5087 6690 7820 9426
0351 1584 3543 5104 6718 7824 9488
0355 1909 3554 5126 6755 8119 9597
0374 1944 3616 5363 6787 8136 9601
0588 2016 3625 5411 6983 8232 9684
0674 2176 3872 5416 7192 8307 9938
0746 2435 3955 5441 7215 8398
0778 2437 4165 5448 7360 8406
0902 2536 4232 5458 7563 8408
0966 2625 4363 5557 7650 8550
1017 2731 4386 5576 7655 8871

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 237522
2nd Prize Rs.7000/- 97127
3rd Prize Rs.3500/-
14252 19622 29060 58966 63647
78059 83474 88969 95251 97571
4th Prize Rs.200/-
0460 1030 1288 1882 3199 3986 5213
6049 7049 8424
5th Prize Rs.100/-
1065 2238 2757 3118 4262 5208 5404
7568 7978 8177
6th Prize Rs.50/-
0002 1286 2647 4755 5943 7057 8940
0151 1290 2870 4803 6038 7243 9011
0156 1404 3087 5041 6162 7457 9260
0445 1543 3268 5104 6190 7464 9267
0537 1599 3282 5218 6215 7827 9492
0590 1632 3318 5248 6232 7906 9521
0597 1738 3324 5326 6369 7942 9570
0728 1825 3356 5352 6402 7956 9616
0747 1833 3458 5392 6468 8024 9821
0905 2122 3498 5398 6533 8303 9846
0983 2403 3602 5563 6558 8334
0995 2439 3838 5597 6755 8391
1047 2442 4056 5603 6781 8511
1186 2576 4173 5697 6816 8890
1213 2597 4286 5863 7048 8933

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:29/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 748467
2nd Prize Rs.7000/- 42238
3rd Prize Rs.3500/-
12524 14718 41468 53475 60483
64881 78792 84256 93222 98987
4th Prize Rs.200/-
2500 4446 4581 4703 5335 5625 5906
6465 7222 7753
5th Prize Rs.100/-
1527 3003 4560 5092 5929 6152 7712
7824 9752 9800
6th Prize Rs.50/-
0009 2150 3570 5653 7032 8220 9368
0012 2179 3805 5700 7104 8333 9392
0247 2234 3872 6163 7213 8454 9410
0582 2312 3973 6189 7268 8557 9436
0942 2509 4131 6190 7411 8570 9482
0944 2541 4179 6243 7421 8629 9520
1072 2556 4694 6331 7447 8668 9591
1272 2666 4812 6501 7551 8739 9966
1467 2698 4920 6587 7628 8799 9979
1736 2823 4984 6627 7726 8872 9998
1860 3130 5012 6649 7915 9070
1931 3250 5050 6677 7926 9123
1965 3284 5132 6720 7930 9149
1970 3334 5170 6722 7996 9194
2065 3399 5435 6846 8071 9367

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 237376
2nd Prize Rs.7000/- 64869
3rd Prize Rs.3500/-
11985 21632 24071 27195 37443
39021 51839 63007 66201 66794
4th Prize Rs.200/-
2278 4020 4290 5606 6162 7889 7992
8070 8247 8257
5th Prize Rs.100/-
0732 3360 3790 3939 5156 7179 7547
7688 7899 8456
6th Prize Rs.50/-
0004 1868 3287 4790 6708 8242 9215
0080 1913 3423 5531 6789 8267 9245
0302 1971 3429 5660 6908 8316 9317
0439 2002 3573 5669 6963 8422 9325
0452 2016 3633 5730 6969 8540 9466
0574 2302 3806 5839 7067 8640 9623
0702 2444 3830 5853 7187 8652 9751
0840 2462 3875 5864 7436 8704 9769
1174 2562 3935 5912 7528 8778 9908
1209 2669 4050 6173 7869 8806 9984
1219 2688 4302 6272 8020 8867
1579 2773 4331 6333 8082 8966
1595 2808 4364 6361 8105 8985
1667 2975 4483 6393 8114 9128
1718 3034 4498 6517 8203 9207

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:29/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 449496
2nd Prize Rs.7000/- 62678
3rd Prize Rs.3500/-
16443 27487 38653 49890 51503
51870 73451 84239 84797 95312
4th Prize Rs.200/-
0452 1317 1906 2201 2719 2889 5282
6851 8156 9357
5th Prize Rs.100/-
1358 1419 1549 3232 4837 5209 6097
7851 8169 8888
6th Prize Rs.50/-
0097 0977 2223 3398 5756 6795 8659
0125 1081 2285 3570 5817 7006 8952
0153 1185 2355 3638 5915 7214 9102
0265 1207 2508 3672 5986 7236 9121
0390 1396 2580 3709 5989 7354 9253
0501 1489 2597 3804 6087 7608 9400
0526 1547 2616 3920 6103 7616 9453
0608 1626 2717 4220 6145 7965 9470
0671 1704 2948 4243 6283 7982 9478
0693 1777 3030 4265 6288 8067 9525
0753 1887 3037 4484 6333 8095
0870 1954 3242 4698 6381 8126
0910 2018 3372 5028 6453 8161
0958 2020 3376 5193 6459 8227
0964 2035 3395 5594 6780 8602

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 672808
2nd Prize Rs.7000/- 94493
3rd Prize Rs.3500/-
15456 26826 37968 48452 48910
59203 59861 61799 72564 83864
4th Prize Rs.200/-
1848 2046 2061 2573 2593 3015 4915
4977 7363 7731
5th Prize Rs.100/-
0753 3860 4226 4752 5876 6204 6701
6753 8118 8476
6th Prize Rs.50/-
0132 1407 3076 4970 6051 7452 9278
0141 1485 3081 5115 6064 7661 9326
0225 1524 3617 5143 6119 7686 9412
0352 1635 3868 5145 6124 7995 9426
0556 1639 4027 5449 6166 7999 9461
0658 1714 4068 5629 6239 8361 9532
0747 1863 4166 5685 6272 8374 9546
0942 1894 4254 5761 6505 8443 9627
1060 1949 4431 5808 6517 8518 9685
1133 2015 4529 5881 6546 8535 9700
1168 2116 4577 5887 6553 8718
1213 2326 4697 5917 6766 8739
1240 2453 4935 5931 6905 8842
1262 2602 4958 5981 7234 9018
1390 2730 4965 6032 7436 9238

## ఎపిలో పనిచేసే తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

### ఓటు వేసేందుకు వేతనంతో కూడిన సెలవు మంజూరు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త. ఈ నెల 30 న తెలంగాణలో జరిగే ఎన్నికల్లో ఓటువేసేందుకు ఎపి ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అనుమతి మంజూరు చేశారు. తెలంగాణలో ఓటు హక్కు ఉన్నవారికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసేందుకు అనుమతించారు. అయితే ,సెలవు కోసం ఓటరు కార్డు జత చేయాల్సి ఉంటుంది. ఎపిలో ఉన్న తెలంగాణ ఉద్యోగులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎపి సిఈసి ఈ నిర్ణయం తీసుకున్నారు.

# డ్వాక్రా మహిళలకు డ్రోన్లు

### దేశంలో మరో ఐదేళ్లు ఉచిత రేషన్

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,నవంబరు 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్వాక్రా మహిళలకు డ్రోన్లను ఇచ్చే పథకంతో పాటు.. ఉచిత రేషన్ పొడిగింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రయోజనాలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 15వేల మహిళా స్వయం సహాయక బృందాల్లకు డ్రోన్లను అందించాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో మొదలుకొని 2025-26 వరకు డ్రోన్ల అందజేతను కొనసాగించనున్నట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దీనికోసం రూ.1,261 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ డ్రోన్ల ద్వారా స్వయం సహాయక బృందాల్లు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అద్దె ప్రాతిపదికన వ్యవసాయ ఆధారిత సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఫలితంగా ఒక్కో బృందం ఏటా రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలకు డ్రోన్ టెక్నాలజీని అందించనున్నట్లు ఆగస్టు 15న ఎర్రకోటపై చేసిన ప్రసంగంలో మోడీ ప్రకటించిన విషయం తెలిసిందే.కోవిడ్ మహమ్మారితో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఉచిత రేషన్ పథకం మరికొన్నేళ్లు కొనసాగనుంది.



బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు కేబినెట్ నిర్ణయాలు వెల్లడిస్తున్న కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్

జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వచ్చే దాదాపు 80 కోట్ల మంది ప్రజలకు మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ అందించాలని కేబినెట్ నిర్ణయించింది.ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన(పీఎంజీకేఏవై) పథకాన్ని 2024 జనవరి 1నుంచి మరో ఐదేళ్లు పొడిగిస్తున్నట్లు అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబరు 31తో ఈ పథకం ముగియనుండగా.. దీన్ని మరో ఐదేళ్లపాటు పొడిగిస్తామని ఇటీవల ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర కేబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. కరోనా మహమ్మారి కారణంగా లాక్‌డౌన్ విధించడంతో అనేకమంది ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవడం కోసం కేంద్రం 2020 ఏప్రిల్‌లో ఈ పథకాన్ని తీసుకొచ్చింది. అప్పటి నుంచి దీన్ని పలుమార్లు పొడిగిస్తూ వస్తున్నారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 80 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ప్రతినెలా ఉచిత రేషన్ అందిస్తోన్న విషయం తెలిసిందే.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఎన్నికల కోసం లక్షమందితో భద్రత 6లో

మాకు సైలెంట్ ఓటింగ్.. గెలుపు మాదే: మంత్రి కెటిఆర్ 8లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-11-2023 గురువారం సంపుటి : 29
సంచిక : 300 పేజీలు : 10+4 వెల : 6.50


# ఓటుకు అంతారెడీ

**ఉదయం 7 గం॥కు ప్రారంభం**

సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గం॥కే పూర్తి

ఉదయం 5.30కి మాక్ పోలింగ్ నిర్వహణ

ఆయా కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి

రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3.26 కోట్లు



బుధవారం హైదరాబాద్‌లో సామాగ్రితో పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. గురువారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. దీంతో హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాలో పోలింగ్ సామాగ్రి పంపిణీ బుధవారం ఉదయం నుంచే ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది డిఆర్సీ కేంద్రాలను చేరుకోగా, వారికి అధికారులు ఈవీఎంలు,ఇతర సామాగ్రిని అందజేశారు. సామాగ్రిని తీసుకుని సాయంత్రంలోగా సిబ్బంది తమ తమ పోలింగ్ కేంద్రాలను చేరుకున్నారు. గురువారం ఉదయం 7 గంటలకు ≫2

# బస్, రైల్వే స్టేషన్లు కిటకిట

ఓట్లు వేయడానికి హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు లక్షల్లో తరలిన ప్రజలు

బోసిపోయిన కాలనీలు



బుధవారం సికిందరాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్లో ప్రయాణికుల రద్దీ దృశ్యం

**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరగనున్న ఎన్నికల కోసం జంట హైదరాబాద్‌లో వున్న లక్షలాది మంది ఓటర్లు ఒక్కసారిగా పల్లెబాట పట్టారు. గురువారం నాటి పోలింగ్ కోసం ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సెలవు ప్రకటించడంతో చాలా మంది బుధవారమే తమ సొంత ఊళ్లకు పయ నమయ్యారు. ఈ నేపథ్యంలో జంట నగరాలు, శివార్లలోని బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ ఏర్పడింది. హైదరాబాద్ నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు ఓట్లు వేసేందుకు గ్రామాలకు తరలి వెళ్లడంతో కాలనీలు బోసిపోగా, నగర రహదారులపై వాహనాల రద్దీ తగ్గింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లుపూర్తవడంతో ఓటింగ్‌లో పాల్గొనేందుకు ప్రజలు తమ సొంత గ్రామాలకు తరలివెళుతున్నారు. రాష్ట్ర జనాభా నాలుగు కోట్లకు పైగా వుంటే ఇందులో రెండు కోట్ల మంది జంట నగరాలు, శివార్లలోనే వుండడం గమనార్హం. ఈ లెక్కన రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 40 శాతం వ రకు ఇక్కడే వున్నట్లుగా చెప్పాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు చిన్నా చితక వ్యాపారాలు, బడా వ్యాపారాలలో వుంటూ ఇక్కడే స్థిరపడ్డ అనేక మంది తమ ఓ టును మాత్రం సొంత ఊళ్లలోనే కొనసాగిస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకు రాజకీయ నేతలు కూడా మినహాయింపు కాదని చెప్పాలి. సిఎం కెసిఆర్, మంత్రులలో పలువురు, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహా అనేక మంది హైదరాబాద్‌లో నివాసం వుంటున్నా వారి ఓట్లు మాత్రం వారి సొంత ≫2

## తాజా పరిస్థితిపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

**పోల్ మేనేజిమెంట్‌పై అభ్యర్థులు, ఇన్‌చార్జీలకు రేవంత్ దిశానిర్దేశం**

**హైదరాబాద్,నవంబరు 29, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచార సరళి,జనం స్పందనపై గాంధీభవన్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతలు బుధవారం భేటి అయ్యారు. నెలరోజుల హోరాహోరీ ప్రచారం అనంతరం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, పార్టీ పరిస్థితిపై చర్చించారు. బిర్లా మందిర్, నాంపల్లి దర్గాలో పూజల అనంతరం గాంధీ భవన్‌లోని వార్‌రూంలో టిపిసిసి చీఫ్ ఎ రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్ రావు ఠాక్రే, సినియర్ ఉపాధ్యక్షులు మల్లురవితో పాటు మరి కొందరు ముఖ్య నేతలు భేటీ అయ్యారు. నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులపై నివేదికలు తెప్పించుకుని విశ్లేషించారు. డిసిసి అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జీలు, పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా పోల్ మేనేజిమెంట్‌పై అభ్యర్థులకు రేవంత్ దిశానిర్దేశం చేశారు. కొన్ని గంటల్లో జరిగే పోలింగ్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ప్రత్యర్థి పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరవేయకుండా అడ్డుకుని ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేయాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు అధిష్టానానికి అందించిన 3నివేదికలతో పాటు ప్రచారభేరి ముగిసిన తర్వాత సమర్పించిన నివేదికలపై ఆసక్తిగా చర్చించుకున్నారు. ఎన్నికల్లో పార్టీ గెలవబోతోందని 70 కి పైగా సీట్లు వస్తాయని కనుగోలు ఇంతకు ముందు నివేదిక ఇచ్చారని సమాచారం. నివేదిక సమర్పించిన నాటికి, తాజాగా ప్రచారం ముగిసిన తర్వాత మార్పులు ఉన్నాయా? సీట్ల సంఖ్య పెరుగుతాయా? లేదా? అనే విషయం నేతలు ఆరా తీశారు. 2018 నాటి ఎన్నికల పరిస్థితికి ఇప్పటి పరిస్థితికి తేడా బాగా ఉందని, అప్పటికీ, ఇప్పటికీ పార్టీ బలోపేతం అయిందని, అదే సమయంలో అధికార బిఆర్ఎస్ పార్టీ బాగా బలహీనపడిందని అంచనాకు వచ్చారు. ప్రభుత్వ వ్యతిరేకత పార్టీకి కలిసి వస్తుందని, అధికారాన్ని హస్తగతం చేసుకోబోతున్నామన్న ధీమా నేతలు వ్యక్తం చేశారు. గతఎన్నికల్లో పార్టీకి దూరంగా ఉన్న వర్గాలు ఈ సారి సానుకూలంగా మారాయని ≫2




## తెలంగాణ, ఎపిలో జోరు పెరిగిన బెట్టింగ్‌లు

**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం ఎన్నికలు జరగనుండగా ఒక్కరోజు ముందుగానే ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్‌లు మొదలయ్యాయి. తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడి పోతుందని కొందరు, గెలుస్తుందని ఇంకొందరు, హాంగ్ అసెంబ్లీ వస్తుందని మరికొందరు, కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందని ఇతరులు పందాలు కాయసాగారు. పందాలు కాస్తున్న వారు వారి స్థాయిని బట్టి ఒకటికి నాలుగు నుంచి పది రూపాయల వరకు వుండేలా చూస్తున్నారు. తెలంగాణ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం తెలిసిందే. అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిలు ఈ ఎన్ని కలను తీవ్రంగా పరిగణించి ఎవరికి వారే పోటాపోటీగా ప్రచారం చేయడం విదితమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగగా ఇంతటి తీవ్రస్థాయిలో ప్రచారం మాత్రం జరగలేదు. ఈసారి జరగనున్న ఎన్నికల సందర్భంగానే అన్ని పార్టీలు పోటాపోటీ ప్రచారాలు చేయడంతో గెలుపు ఎవరిదనే విషయం విశ్లేషకులు సైతం సరిగ్గా చెప్పలేక పోతున్నారు. కొన్ని సర్వేల్లో బిఆర్ఎస్‌కు ≫2

## ముగ్గురు పోలీసు అధికారులపై వేటు

**ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంతో ఇసి చర్య**

**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఒక్కరోజు ముందు పోలీసు శాఖకు బిగ్ షాక్. హైదరాబాద్ పోలీసు విభాగంలో సెంట్రల్ జోన్ డిసిపిగా వున్న నాన్‌కేడర్ ఎస్పీ వెంకటేశ్వర్లు నాయక్ (1991బ్యాచ్ ఎస్ఐ), చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జాహంగీర్ యాదవ్‌లను ఎన్నికల సంఘం విధుల నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో ఈ ముగ్గురు అధికారులు పక్షపాతం చూపారని, ముఖ్యంగా పార్టీల తరపున పంపిణీ అయిన డబ్బుల విషయంలో ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు రావడంతో ఎన్నికల సంఘం వీరిపై వేటు వేసింది. వీరి స్థానాల్లో కొత్త వారిని తాత్కాలికంగా నియమించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన తరువాత హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఆ సమయంలో ఉన్న ≫2




వార్త

న్యాయాన్ని, సుఖసంతోషాల్ని, మనిషిలోని దైవత్వాన్ని అన్నింటినీ యుద్ధం నాశనం చేస్తుంది.

- ఛార్లెస్ సయ్‌సర్

# ఎట్టకేలకు కార్మికులంతా క్షేమం

దేశ ప్రజలందరి ఆకాంక్ష,ఆశలు, ప్రార్థనలు, వీటితోపాటు దృఢసంకల్పంతో చేపట్టిన సహాయ కార్యక్రమాలు ఎట్టకేలకు ఫలించాయి. పదిహేడు రోజులుగా సొరంగంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపిన నలభైఒక్క మంది కార్మికులు భద్రంగా బయటకువచ్చారు. ఏ రోజుకు ఆరోజు ఎప్పటికప్పుడు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తమవుతున్నా గత పదిహేడు రోజులుగా లక్ష్యాన్ని సాధించలేకపోవడంతో అందరిలోనూ ఆందోళనలు మొదలయ్యాయి. అవాంతరాల మీద అవాంతరాలు తోసుకువస్తుండడంతో ఒకదశలో భారీ యంత్రాలు,సాంకేతిక నిపుణుల వ్యూహాలు, ప్రయత్నాలు ఫలించకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీనికితోడు అంతర్జాతీయ నిపుణులు క్రిస్మస్ పండుగ వరకు కార్మికులను బయటకు తీసుకువచ్చే అవకాశాలు కన్పించడం లేదని చెప్పడంతో అందరిలోనూ నైరాశ్యం, ఆందోళనలు నెలకొన్నాయి.ఈదశలో రంగంలోకి దిగిన నిపుణులైన కూలీలు, పెద్ద సాంకేతిక పరికరాలు ఏమీ లేకుండానే చిన్నచిన్న పనిముట్లతో విజయవంతంగా పూర్తి చేయడం అందరిని ఆనందోత్సవాలలో ముంచడమేకాదు ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన నిపుణులు, సాంకేతిక పరికరాలు చేయలేని ఈ పనిని కార్మికులు చేతులతో చిన్న చిన్న పనిముట్లతో పూర్తిచేశారు. ఉత్తరాఖండ్ చార్‌ధామ్ రహదారి నిర్మాణం పనిలో భాగంగా సిల్ క్యారా వద్ద ఒక సొరంగం తవ్వే పనిలో నిమగ్నమై ఉన్న నలభైఒక్క మంది కార్మికులు ఈ నెల 12న దీపావళి పండుగ రోజే అందులో చిక్కుకుపోయారు. ఈ సంఘటన యావత్ దేశాన్ని కదిలించిందనే చెప్పొచ్చు. ఆ కార్మికులను ఆదుకునేందుకు భారీ యంత్రాలతో విదేశీ నిపుణుల పర్యవేక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు రాత్రనకుండా, పగలనకుండా అవిశ్రాంతంగా పనిచేసినా ఫలితం కన్పించకుండా పోయింది.ముఖ్యంగా సొరంగానికి ఒకపక్క పని పూర్తికాకపోవడం, రెండోవైపు నుంచి రావాలంటే అరవై మీటర్ల పొడవున శిథిలాలు అడ్డంగా పడిపోవడంతో పరిస్థితి క్లిష్టంగా మారింది. దీనిని అధిగమించి లోపలికి వెళ్లేందుకు నిపుణులు చేస్తున్న ప్రయత్నాలు ఎంతకూ ఫలించలేదు. అడ్డంకుల మీద అడ్డంకులు ఏర్పడడంతో వారిని బయటకు తీసుకురావడం పెనుసవాల్‌గా మారింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, బిఆర్ఓ, సైన్యం లోని ఇంజినీరింగ్ విభాగం జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ వంటివి ఎన్నో రంగంలోకి దిగి రకరకాల ప్రయత్నాలు, పరిశీలనలు జరిపారు. భూమికి సమాంతరంగా సొరంగంలో గొట్టపు మార్గం ఏర్పరచాలని నిర్ణయించి యుద్ధప్రాతిపదికపై పనులు చేపట్టారు. దాదాపు 45 మీటర్లకుపైగా ఈ సొరంగ మార్గాన్ని పూర్తి చేసి మరో నాలుగైదు రోజుల్లో కార్మికులు ఉన్న ప్రదేశానికి మార్గం ఏర్పడుతుందనే అనుకుంటున్న దశలో మరో అడ్డంకి ఏర్పడింది. పన్నెండు మీటర్ల మేర ఇంకా తవ్వాల్సి ఉండగా పెద్దపెద్ద డ్రిల్లింగ్ యంత్రాలు కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. చివరకు సకల అవస్థలు పడి సాంకేతిక పరికరాల విభాగాలను తొలగించినా ఎదురుగా ఉన్న అడ్డంకిని అధిగమించే మార్గాలు కన్పించక మరో నెల రోజులు పడుతుందని అంచనా వేశారు.అన్ని రోజుల పాటు లోపల ఉన్న కార్మికులు మనోధైర్యం కోల్పోకుండా ఆరోగ్యపరిస్థితులు దిగజారకుండా ఎలా ఉండగలుగుతారు అనే ప్రశ్నలు ఉదయించాయి.ఈ దశలో సన్నని మార్గం ద్వారా బొగ్గును బయటకు తీసుకువచ్చే నైపుణ్యం ఉన్న కార్మికులు రంగంలోకి దిగడంతో పరిస్థితి ఆశాజనకంగా మారింది. చిక్కుకుపోయిన కూలీలను బయటకు తెచ్చే గొట్టపుమార్గం నిర్మాణానికి అడ్డంగా ఉన్న వాటిని తొలగించేందుకు కొన్ని చిన్నచిన్న పనిముట్లతో అత్యంత నైపుణ్యంతో ప్రారంభించారు. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ తవ్వక కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు పూర్తయింది.అయితే ఎలుకలుగా కలుగును తవ్వే ర్యాట్-హోల్ మైనింగ్ విధానం చట్టవిరుద్ధమే.కానీ అదే ప్రక్రియ నలభైఒక్క మంది కార్మికుల ప్రాణాలు కాపాడిందని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యుడు లెఫ్టినెంట్ జర్నల్ (రిటైర్డ్) ఒకరు మంగళవారం వెల్లడించారు. ఈ సొరంగంలో ర్యాట్‌హోల్ మైనింగ్ నిపుణులు పన్నెండు మీటర్ల శిథిలాలను కేవలం ముప్పైఆరు గంటలవ్యవధిలో తవ్వేశారు. వారి కృషివల్లనే కార్మికులు త్వరగా బయటకు వచ్చారు. బొగ్గుగనుల్లో మూడు నుంచి నాలుగుఅడుగుల ఎత్తైన సొరంగాలను అడ్డంగా తవ్వడానికి ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నాలజీ సాధారణంగా వాడుతుంటారు. కేవలం ఒక్కమనిషి పట్టేంత వీలుగా ఈ సొరంగాలు ఉంటాయి. మేఘాలయ బొగ్గుగనుల్లో ఈ సాంకేతికతను ఉపయోగించడాన్ని 2014లో జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధించింది. దేశవ్యాప్తంగా బొగ్గుగనుల్లో అప్పటి నుంచి ఈ నిషేధం అమలు అవుతూనే ఉన్నది. కానీ ఇప్పుడు ఆ నిషేధించిన విధానమే సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు ప్రాణదానం చేసిందనే చెప్పొచ్చు.ఏదిఏమైనాఅత్యంత, ఆధునిక సాంకేతికపరికరాలు, నిపుణులు చేయలేని పనిని కేవలం ర్యాట్‌హోల్ మైనింగ్ సిబ్బంది పూర్తి చేశారు. మొత్తం మీదతవ్వుకుంటూ లోపలికి వెళ్లిన ఈ ర్యాట్-హోల్ సిబ్బందినిచూసి లోపల చిక్కుకుపోయిన కార్మికులు చూసి ఆనందోత్సవంలో మునిగిపోయారు.దేశంలో ఎన్నో బొగ్గు గనుల్లోనూ, సొరంగమార్గాల్లో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నా కొన్ని ప్రాంతాల్లో తప్పడంలేదు. అయితే సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల ప్రాణాలు కాపాడేందుకు మరింత సాంకేతికపరమైన, పటిష్టమైన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

# ఎన్నికల్లో గెలిచేది ఓటర్లా! నాయకులా?

రాజకీయ పార్టీలు ఎన్ని ఎత్తుగడలు వేసినప్పటికీ ప్రజాస్వామ్యవ్యవస్థలో మెజారిటీ ఓటర్ల నిర్ణయమే శిరోధార్యం. చైతన్యవంతులైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు. భారత రాజ్యాంగం ద్వారా వర్గ, లింగ, విభేదాలు లేకుండా దేశంలోని పౌరులందరికీ ప్రాథమిక హక్కుల్లో భాగంగా సంక్రమించిన ఓటు హక్కును తమ పూర్తి విచక్షణను ఉపయోగిస్తూ రాజకీయపార్టీలు స్వార్థపూరిత స్వప్రయోజనాల కోసంవెదజల్లే ప్రలోభాలకు ఏమాత్రం లొంగకుండా నిర్భీతితో విని యోగించుకుని దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా తమ బాధ్యతను నిర్వర్తించాలి.పరిణతి లేనిఓటరు ఐదుసెకన్లలో చేసేపొరపాటు ఐదేళ్లపాటుగా మారుతుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పూర్తివిజ్ఞతను ప్రదర్శించి ప్రజాస్వామ్యస్ఫూర్తికి పట్టంకట్టాలి.


యేచన్ చంద్రశేఖర్

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3, 2023 గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేయడంతో ప్రారంభమైన నామినేషన్ల పర్వం చివరి తేదీయైన 10 నవంబర్ 2023 వరకు కొనసాగింది. నామినేషన్ల ఉపసంహరణ తేదీ నాటికి 4,798 మంది అభ్యర్థులు, 5176నామినేషన్లు దాఖలు చేయగా అందులో 606నామినేషన్లు తిరస్కరించబడి మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 2,898 నామినేషన్లు ఆమోదింపబడ్డాయి. అందులో 608 నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 2290 అభ్యర్థులు బరిలో మిగలగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం 36,655 పోలింగ్ స్టేషన్లలో 59,779 బాలెట్ యూనిట్లతో ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. కాగా ఈసారి శాసనసభ ఎన్నికలలో 1,58,71,493 పురుషులు, 1,58,43,339 స్త్రీలు, 2,557 ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటుహక్కును వినియోగించుకుని 2,290 అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన ఓట్లలెక్కింపు జరుగుతుంది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 18 నియోజకవర్గాలు ఎస్సీలకు, 9 నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించబడినవి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారతరాష్ట్ర సమితి మొత్తం 119 నియోజకవర్గాల్లో తన అభ్యర్థులను బరిలోనిలపగా, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నియోజకవర్గం నుండి తన అదృష్టాన్ని పరీక్షించుకుని విజయబావుటా ఎగరేసి 'హ్యాట్రిక్' సాధించి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇదిలావుండగా జాతీయపార్టీలైన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఒక కమ్యూనిస్ట్‌పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థితోసహా) భారతీయ జనతా పార్టీ (8 మంది జనసేన అభ్యర్థులతోసహా) మొత్తం 119 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలపగా స్వర్గీయ కాన్షీరాం ద్వారా స్థాపితమైన మరో జాతీయ పార్టీ బహుజన సమాజ్ పార్టీ 106మంది అభ్యర్థులను, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా 19 మంది అభ్యర్థులను హైదరాబాద్ పాతబస్తీలో పట్టున్న ఆల్‌ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 9 మంది అభ్యర్థులను బరిలో నిలిపాయి.అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకరిపై ఒకరు పైచేయి సాధించేలా ఎప్పటికప్పుడు ఎత్తుగడలను రచిస్తూ ఎన్నికల ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. మరోవైపు ఓటర్లను ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు భారీగా నగదు, మద్యపానం, ఇతర వస్తువుల రూపేణా ప్రయత్నించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దాడులలో ఎన్నికల సంఘం రూ. 659.20 కోట్ల విలువగల నగదు, ఇతర వస్తువులను జప్తు చేసింది. 2023 శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల్ని ప్రకటించింది. కాగా బిజెపి 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' నినాదంతో పాటు దశాబ్దాల పోరాట ఫలితంగా స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక దళితుడిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని చేస్తామని వాగ్దానం చేసి వంచించిన బిఆర్ఎస్ ఐదు దశాబ్దాలపాటు అధికారంలో కొనసాగి ఒక పర్యాయం కూడా బిసి వ్యక్తికి పూర్తికాలం పాటు ముఖ్యమంత్రిగా కొనసాగనివ్వని కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా ఎన్నికలకు ముందే, తాము అధికారంలోకి వస్తే బిసి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడంతోపాటు ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణకు తమ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని తగు నిర్ణయం తీసుకుంటామని సాక్షాత్తూ ప్రధానమంత్రి ద్వారా ప్రకటింప చేసింది.మరోవైపు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ప్రభుత్వం మాత్రం ఈ రెండు జాతీయ పార్టీలు ఒకే నాణేనికి ఉండే బొమ్మ, బొరుసు లాంటివని,వీటిని నమ్ముకుంటే మిగిలేది శుష్కప్రియత్వాలు శూన్యహస్తాలేనని ఎద్దేవా చేస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు విజయం తమదంటే తమదని భుజాలు చరుచుకుంటూ హేమాహేమీ



నాయకులతో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. 2018 ఎన్నికలలో ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 76.50 శాతం ఓటింగ్ నమోదుకాగా హైదరాబాద్‌లో అత్యల్పంగా 50 శాతం మాత్రమే ఓటింగ్ నమోదయింది. నియోజకవర్గం పరంగా వరంగల్ జిల్లాలోని నర్సంపేట్‌లో 84 శాతం ఓటింగ్ నమోదు కాగా హైదరాబాద్‌లోని యాఖత్‌పుర నియోజకవర్గంలో కేవలం 45 శాతం ఓటింగ్ నమోదయింది. ప్రత్యేకించి గ్రేటర్ హైదరాబాద్‌లోని 24 అర్బన్ స్థానాల్లో చాలావరకు గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 40 నుండి 55 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. తక్కువ పోలింగ్ శాతానికి ప్రధానంగా పట్టణ ప్రాంత విద్యాధికుల నిర్లిప్తతే కారణం. కార్పొరేట్, ఐటి, ఇతర రంగాలలో పనిచేసేలా చాలా మంది ఉద్యోగస్తులు పోలింగ్ రోజును కేవలం ఒక సెలవు దినంగాపరిగణించి సరదాగా సమయం గడిపేందుకు మొగ్గుచూపుతారు తప్ప బాధ్యతాయుతమైన పౌరులుగా భారత రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకుని తమ బాధ్యతను నిర్వర్తించడంలో అలసత్వం ప్రదర్శిస్తారు. కొందరు చదువుకున్న వారు వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాలను నిందిస్తూ కాలం వెళ్లబుచ్చారుతప్ప వ్యవస్థ బాగు కోసం తమలాంటి వారి సహకారం అవసరమన్న విషయాన్ని గుర్తించకపోవడం విడ్డూరం. విద్యావంతులు, సమాజాన్ని ప్రభావితం చేయగలిగే వ్యక్తులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థ ప్రక్షాళనకు నడుంబిగిస్తే పరిస్థితి తప్పకుండా ఆశాజనకంగా మారుతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా ఏ మాత్రం దూరదృష్టి లేకుండా కేవలం అధికార పగ్గాలు చేజిక్కించుకోవడమే లక్ష్యంగా కొందరు రాజకీయ నాయకులు తమకు తోచినవిధంగా వాగ్దానాలు గుప్పిస్తూ ఉచితాలు ప్రకటించడాన్ని దేశ,రాష్ట్ర అభివృద్ధికి కాంక్షించే ప్రతి పౌరుడే నిర్ద్వంద్వంగా ఖండించాలి. సామాజికంగా వంచనకు గురైన అట్టడుగు వర్గాలను, అర్హులైన పేదలను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత.అయితే అట్టి పథకాలు లబ్ధిదారులను స్వావలంబన దిశగా పయనింపచేసేలా, వారిలో ఆత్మవిశ్వాసం పాదుకొల్పి, దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా, ఉండేలా తప్ప తరతరాలు సోమరిపోతులుగానో లేదా జీవితాంతం పరాన్నజీవులుగానో మిగిలిపోయేలా చేయకూడదు. కాంగ్రెస్ చెప్పిన హామీలు అమలు కావాలంటే యేటా యాభై లక్షల కోట్ల బడ్జెట్ కావాలని, ఇప్పుడున్న తెలంగాణ బడ్జెట్ కేవలం మూడు లక్షల కోట్లేనని, ఆ పార్టీ ప్రకటించిన వాగ్దానాలు అమలు కావాలంటే 30యేళ్లు పట్టవచ్చు. అని మాజీ ఐఎఎస్ అధికారం,లోక్‌సత్తా వ్యవస్థాపకులు ఎన్నికల వాగ్దానాలపై స్పందిస్తూ చేసిన వ్యాఖ్యను విజ్ఞులైన ఓటర్లు గమనించాలి.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల బరిలో నిలిచిన మొత్తం 2290 అభ్యర్థులలో 521 (23 శాతం) మంది తమపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు పేర్కొనగా, 2018 లో 1777అభ్యర్థులకు గాను 368 (21శాతం)మంది తమపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు తమ నామినేషన్ పత్రాలలో పేర్కొన్నారు. పైన పేర్కొన్నవి సాధారణ క్రిమినల్ కేసులు కాగా 2023లో 15 శాతం మంది, 2018లో 13 శాతంమంది తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు వివిధ న్యాయస్థానాలలో విచారణలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 13, 2020న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నేరచరిత గల వ్యక్తులను తమ అభ్యర్థులుగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎంచుకోవడానికి గల ఆంతర్యాన్ని ప్రశ్నిస్తూనే సచ్ఛీలురైన వ్యక్తులను ఎంపిక చేయడానికి వారికి గల అవశ్యకతను కూడా ప్రశ్నించింది. నాటి తన ఆదేశాలలో, అటువంటి ఎంపికకు కారణాలను తెలియచేయాలని నేరచరిత్ర లేని ఇతర వ్యక్తులను అభ్యర్థులుగా ఎంపిక చేయాలని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా ఆదేశించింది. అయినప్పటికీ 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కూడా రాజకీయపార్టీలు తమపాత పద్ధతులను అనుసరిస్తూ అంగ,అర్థబలం గల 23శాతం మంది నేరచరితులను తమ అభ్యర్థులుగా ప్రకటించడం సుప్రీంకోర్టు సూచనలను బేఖాతరు చేసినట్లయింది. రాజకీయ పార్టీల ఈవైఖరి మనదేశంలో ప్రజాస్వామ్య మనుగడకు దర్పణం పడుతోంది. రాజకీయ పార్టీలు ఎన్ని ఎత్తుగడలు వేసినప్పటికీ ప్రజాస్వామ్యవ్యవస్థలో మెజారిటీ ఓటర్ల నిర్ణయమే శిరోధార్యం. చైతన్యవంతులైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు. భారత రాజ్యాంగం ద్వారా వర్గ, లింగ, విభేదాలు లేకుండా దేశంలోని పౌరులందరికీ ప్రాథమిక హక్కుల లో భాగంగా సంక్రమించిన ఓటు హక్కును తమ పూర్తి విచక్షణను ఉపయోగిస్తూ రాజకీయపార్టీలు స్వార్థపూరిత స్వప్రయోజనాల కోసంవెదజల్లే ప్రలోభాలకు ఏమాత్రం లొంగకుండా నిర్భీతితో వినియోగించుకుని దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా తమ బాధ్యతను నిర్వర్తించాలి.పరిణతి లేనిఓటరు ఐదుసెకన్లలో చేసేపొరపాటు ఐదేళ్లపాటుగా మారుతుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పూర్తివిజ్ఞతను ప్రదర్శించి ప్రజాస్వామ్యస్ఫూర్తికి పట్టంకట్టాలి. ●



దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.

స్వామి వివేకానంద



చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు కాని, నిజానికి అదొక నరకం.

జనరల్ విలియం షెర్మన్

## ప్రజావాక్కు

### పేదల బతుకులకు ధరలసెగ

రూపాయికే కిలోబియ్యం ఇస్తున్నారు. ఇక పేదలైన వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ నెలనెలా అందిస్తున్నారు. ఈ రెండు పథకాలతో అరకొరగా పేదల బతుకుల్లో కొంత ఊరట కలుగుతున్నా నిత్యం అదుపులేకుండా పెరుగుతున్న అన్ని నిత్యావసరాల ధరలతో పేదవర్గాల కుటుంబ పోషణ భారమై అల్లాడిపోతున్నారు. దీనికి తోడు రోజురోజుకు పెట్రో, డీజిల్ ధరలు చూస్తే పేట్రేగిపోతున్నాయి. ఇంక పేద, మధ్యతరగతి వర్గాల బతుకులకు పెరుగుతున్న ధరలు చూస్తే సెగ పుట్టిస్తున్నాయి. ఏం కొనేటట్టు లేదు. ఇక ఏం తినేటట్లు లేదు అన్న చందంగా మారిన అధిక ధరలు దిగిరాకపోతే తాత్కాలిక ప్రయోజనం కలిగించే సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు జరిగే మేలు సున్నా. పెరుగుతున్న ధరలను తక్షణమే నిలువరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేస్తేనే సమాజంలో పేద, మధ్యతరగతి వర్గాల జీవనం మెరుగుపడుతుంది. రెండుపూటలా తినే భాగ్యం కలుగుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

**పాఠశాలలంటే** కేవలం పాఠ్యపుస్తకాలు చదవడం,పరీక్షలు రాసి మార్కులు తెచ్చుకోవడమే కాదు ఇతరగ్రంథాలు చదవాల్సిందే. ప్రతిపాఠశాలకు లర్నింగ్ పీరియడ్ ప్రతిరోజూ ఉండాలి. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలు చదువుకోవాలి. పుస్తకపఠనం వల్ల కలిగే లాభాలు పిల్లలకు చెప్పాలి. పుస్తక పఠనం చిన్నప్పటి నుంచే అలవాటు చేస్తే, పుస్తక పఠనం మీద విరక్తి ఉండదు. పుస్తక పఠనంపై ఎప్పుడూ శ్రద్ధ ఉంటేనే కొత్త విషయాలు తెలుస్తాయి. సమయం ఇట్టే గడిచిపోతుంది. ప్రతి జిల్లాలో ఓపెన్ లైబ్రరీలు ఉండాలి.

-వి.వివేక్, దొండపర్తి, విశాఖపట్నం

### బిజెపి ఎత్తుగడలు

తమపార్టీ అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని బిజెపివారు అంటున్నారు. బిజెపి వాళ్లేకాదు ఏ పార్టీ వారు అధికారంలోకి వచ్చినా గుణగణాలు, నీతినిజాయితీ, సమర్థత, అనుభవం వీటిని చూసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేయాలి. ఇలాంటి వారు ముఖ్యమంత్రి అయితే నిస్వార్థంగా పనిచేయగలుగుతారు. ప్రజలకు మంచి చేయగలుగుతారు. అన్నివర్గాలను సమభావంతో చూడగలుగుతారు. ముఖ్యమంత్రి కాబోయే వారికి ముఖ్యంగా ఉండాల్సిన అర్హత కులం కాదు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఓటు వజ్రాయుధం

**భారత** రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి కుల,మత, వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరిగింది. భారతదేశం ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం.అమెరికా మాజీఅధ్యక్షులు అబ్రహం లింకన్ బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పది అని తెలియచేయడం జరిగింది. భారతదేశాన్నిపూర్వకాలంలో రాజులు. ఆంగ్లేయులు పరిపాలించడం జరిగింది. 1947ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం లభించిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా మనదేశాన్ని మనమే పరిపాలించుకోవడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. భారతదేశంలో 1952వ సం॥నుండి పంచాయతీనుండి పార్లమెంటు వరకు ఎన్నికలు జరుగుతున్నాయి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగం

**నేడు** నిరుద్యోగం విపరీతంగా ఉంది. చదివేందుకు ఏ కొరత లేదు.కానిఉద్యోగాల దగ్గరే చాలాఇబ్బంది. పరీక్షలు నిర్వహించడం, కొందరు కోర్టులకు వెళ్లడం, స్టే తెచ్చుకోవడం షరా మామూలే.ఉద్యోగాలు భర్తీ చేసే రాష్ట్రాలు చాలా తక్కువ. విదేశాలకు వెళ్లేవారు ఎక్కువగా ఉన్నారు. అయితే అందరూ విదేశాలకెళ్లలేరు కదా.కనుక ప్రతీయేడాదికి కనీసం లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలి.ఉన్నతచదువులు,మంచిమార్కులు వచ్చినవారికే ఉద్యోగాలు ఇవ్వాలి. కులం, మతం,ప్రాంతం ఇలాంటివి పక్కన పెట్టి ప్రతిభకేపట్టంకట్టాలి.ప్రతీ ఉద్యోగానికి రాతపరీక్ష పెట్టాలి. రాత పరీక్ష,మౌలిక పరీక్ష ఆధారంగా అభ్యర్థులనుఎంపిక చేయాలి.

-కె.వి కిశోర్‌కుమార్, విశాఖపట్నం

### సేవా సంస్థలను ఆదుకోవాలి

**ప్రభుత్వం** సమాజ సేవ చేయడం కోసం ఏర్పడిన సేవా సంస్థలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి. ప్రభుత్వం నుంచి వారికి కావలసిన రాయితీలు,సౌకర్యాలు తప్పకుండా అందించాలి.ప్రభుత్వం వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో సమాజ సేవ చేసేవారిని సముచితస్థాయిలో వారిని గుర్తించి, వారి సేవలను కొనియాడి, తగురీతిలో వారిని సన్మానించాలి. కనీసం నెలలో ఒకరోజైనా ఇలా సేవ కార్యక్రమాలు చేసే వారిని పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు పరిచయం చేయాలి. వారి నుంచి ప్రేరణ పొందిన వారిని సమాజ సేవకులుగా తయారు చేయాలి. సమాజానికి సేవ చేయాలనే భావన ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# వైమానిక రక్షణరంగంలో స్వదేశీ విధానానికి వీడ్కోలు?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

అమెరికా నుంచి 31 ఎంక్యూ 9బీ ప్రిడేటర్ సాయుధ డ్రోన్ల కొనుగోలుకు ఉద్దేశించిన కీలక ఒప్పందాన్ని వచ్చే యేడాదిమార్చి నాటికి ఖరారు చేసుకోవాలని భారత ప్రభుత్వం భావిస్తుంది. భారత్ తన సైనికబలగాల నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఈ హంటర్ కిల్లర్ డ్రోన్లను కొనుగోలు చేయాలని భారతప్రభుత్వం నిర్ణయించింది.ముఖ్యంగా చైనావెంబడి ఉన్న వాస్తవాధీన రేఖ వెంబడి భారత నిఘా అవసరాలకు ఇవి అత్యవసరమని భావిస్తుంది. ఈ డ్రోన్ల ధరను తదుపరి చర్చల్లో ఖరారు చేస్తారు. అయితే ఈ కాంట్రాక్టు విలువ దాదాపు 300 కోట్ల డలర్ల మేరకు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. చాలా ఎక్కువ ఎత్తులో ఎగరగలిగే ఈ డ్రోన్లు ఏకబిగిన 35 గంటలకుపైగా గాల్లో విహరిస్తూ ఉంటాయి. ఇవి నాలుగు హెల్‌ఫైర్ క్షిపణులను, 450కిలోల బాంబులను మోసుకెళ్లగలిగిన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వైమానిక సైనిక నిపుణులు చెబుతున్నారు. అయితే అమెరికా నుంచి అధిక ధరకు ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుపై తీవ్ర విమర్శలు పలు వర్గాల నుండి వస్తున్నాయి. అయినా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముందుగా తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. అమెరికా రక్షణ రంగఉత్పత్తుల సంస్థ జనరల్ అటామిక్స్ (జిఎ) నుంచి ఎంక్యూ-9బి రకానికి చెందిన 31 ప్రిడేటకర్ డ్రోన్లను కొనుగోలు చేసేందుకు కేంద్రప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకొని ఏ విమర్శనైనా ఎదుర్కోవడానికి సిద్ధమైంది. అందుకు సంబంధించి వచ్చే యేడాది మార్చిలో 2024 ఒక ఒప్పందాన్ని ఖరారు చేసుకునే యోచనలో ఉంది. ముఖ్యంగా భారతదేశానికి అమెరికాలోతయారైన డ్రోన్లసరఫరాకు సంబంధించి కొద్దివారాల్లో అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలుపుతుందని, తర్వాత మార్చి నాటికి రెండు ప్రభుత్వాలు మధ్య టర్మ్స్ అండ్ ఖండీషన్లపై ఒప్పందం ఖరారు అవుతుందని తెలిపాయి. డ్రోన్ల కొనుగోలుకు సంబంధించి భారత ప్రభుత్వం లెటర్ ఆఫ్ రిక్వెస్ట్‌పై అమెరికా స్పందించిన తర్వాతనే భారత్‌అమెరికా ప్రభుత్వాలు తుదిదశ చర్చలు జరుపుతాయని పేర్కొన్నాయి. ఈ చర్చల్లో కొనుగోలు ధరనుఖరారు చేస్తారని చెబుతూ ఉన్నప్పటికీ ఈ పాటికే ఒక చూచాయి అంచనాకు అంగీకారం కుదిరినట్లు వార్తలు మీడియాలో వెలువడుతున్నాయి. ఈ డ్రోన్ల డీల్ దాదాపు 25వేల కోట్లు ఉండే అవకాశంఉన్నది. ఈనెల మొదట్లో ఢిల్లీలో జరిగిన భారత్ అమెరికా రక్షణశాఖ మంత్రులు సమావేశంలో ప్రతిపాదిత ప్రిడేటర్ కొనుగోలుపై చర్చ జరిగినట్టు సమాచారం. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి మోడీస్వయంగా గత జూన్‌నెలలో డ్రోన్ల కొనుగోలు ఒప్పందంచర్చల్లో భాగమయ్యారు. దాదాపు మూడు బిలియన్ డాలర్లు జీఏకు భారత్ చెల్లించనున్నట్లు ప్రాథమిక మెమొరెండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్స్‌లో ఇరు వర్గాలు వెల్లడించాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్లో ఇదే మోడల్ ప్రిడేటర్ ఒక్కోడ్రోన్ ఖరీదు రూ.150 కోట్లు మాత్రమే ఉంది. అయితే ఒక్కోడ్రోన్ కొనుగోలుకు రూ.813కోట్లు చెల్లించేందుకు భారత ప్రభుత్వం సిద్ధపడటంపై ప్రతిపక్షాలు, ఇతరవర్గాలనుంచి తీవ్ర ఆశ్చర్యంతోపాటు విమర్శలు కూడా వచ్చాయి. ఈ అధిక చెల్లింపులు చేయడానికి కారణాలేమిటో ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు వివరణలు ఏమీరాలేదు. ముఖ్యంగా దేశరక్షణకు సంబంధించిన విషయాల్లో పారదర్శకంగా ఉండాల్సినప్రభుత్వం మౌనంగా ఉండటంతో విపక్షాలలో అనేకసందేహాలు తలెత్తుతున్నాయి.దీంతో ఇంకా డీల్‌ఫైనల్ కాలేదని కేంద్రప్రభుత్వం చెప్పుతుంది. జి-20 శిఖరాగ్ర సమావేశాల సందర్భంలో భారత్‌కు వచ్చిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ప్రధాని మోడీజరిపిన సమావేశంలో ఈ డీల్‌పై చర్చజరిగిందని రూ.25వేల కోట్లమేరకే ప్రిడేటర్ డ్రోన్ డీల్‌ను ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.దీంతోడ్రోన్లకొనుగోలులో ఏదో గోల్‌మాల్ జరుగుతున్నదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుపై ఆర్మీవిభాగంకూడా అసంతృప్తితోనే ఉన్నట్టు తెలుస్తుంది. 31డ్రోన్లు ప్రస్తుతం తమకు అవసరం లేదని, ప్రస్తుతం 18డ్రోన్లను కొనుగోలు చేస్తేచాలునని గత ఏప్రిల్‌నెలలో కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.డ్రోన్ల కొనుగోలుపై పునరాలోచించాలని కూడా ఓసారి ప్రభుత్వానికి సూచించింది. అయి నప్పటికీ ఇవన్నీ పట్టించుకోని కేంద్రప్రభుత్వం దీనిపై ఏకపక్షంగానే ముందుకు వెళుతుంది. కాగా ఒక్కో దేశానికి ఒక్కో రేటుకు డ్రోన్‌లను సరఫరా చేసేట్రాక్ రికార్డు జిఎ సంస్థకు అలవాటుగా ఉన్నట్లు తెలుస్తుంది. ●

# అనారోగ్య అనాథలుగా భవిష్యత్‌తరం


ఐ.ప్రసాదరావు

నేటిబాలలే రేపటిపౌరులుఅనే మాట వింటుంటాం కానీ నేడు 'నేటి పిల్లలే రేపటి అనారోగ్యవంతులు' అనే మాటతలచుకుంటేనే ఎంత బాధాకరమైన విషయం. తస్మాత్ జాగ్రత్త. నేటి పిల్లలు ఆరోగ్యపరంగా ఎంత బలహీనంగా ఉంటున్నారో ఇటీవల కాలంలో పలు నివేదికలు బహిర్గతం చేస్తున్నాయి. ఇటీవల చైనాలో చిన్నారుల్లో తలెత్తిన ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌లతో వేల కొలది ఆస్పత్రి పాలయ్యారు. ప్రపంచమంతా ఉలిక్కిపడుతుంది. మనదేశంలో కూడా ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో వివిధ అనారోగ్యాలతో మృతి చెందుతున్నారు అని వైద్య, ఆరోగ్య కుటుంబ సర్వేలు చెబుతున్నాయి. గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహారం లభించడం లేదు. దీంతో పుట్టిన పిల్లలు ఎన్నో లోపాలతో జన్మిస్తున్నారు. ఎదిగిన పిల్లల్లో కూడా పోషకాహారం లోపం, పేదరికం, అనారోగ్య వాతావరణం, అంటురోగాలతో ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఎంత బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం అని, అంకెలు, ర్యాంకులు,సంఖ్యల రూపంలో ముందు వరుసలో నిలబడుతున్నాం అని జబ్బలు చరుచుకుంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద 5వ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాం అని సంబరం జరుపుకుంటున్నాం. కానీ అనారోగ్యాలకు కారణం ఉపాధి కల్పించకపోవడమే కారణమని గ్రహించకపోవడం బాధాకరం. ఉచిత పథకాలు బియ్యం, గోధుమలు పంచుతూ, అరకొరగా పెన్షన్‌లు ఇస్తూ అందరినీ అభివృద్ధిపరుస్తున్నాం అని చెబుతూ ఎన్నికలవేళ ఓట్లు దండుకుంటూ గద్దె ఎక్కుతున్నారు. కానీ ప్రజల నిజజీవితంలో వాస్తవ అభివృద్ధి ఎంత? ఎలా ఉన్నది అని అందరూ ప్రశ్నించుకోవాలి. కేవలం ఐదు కేజీల బియ్యం, మూడు వేల రూపాయలు పెన్షన్‌ఇస్తే పేదల జీవితాల్లో వెలుగులు పూస్తాయా? ఉపాధి లేని అభివృద్ధి శూన్యం అని గ్రహించాలి. చదువుకున్న యువతకు ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించకుండా, కొద్ది మొత్తంలో నిరుద్యోగ భృతి కల్పించడం ద్వారా రాజకీయ పార్టీలు ఓట్లు రాబట్టుకోవచ్చు. కానీ సరైన జీవన ప్రమాణాలు



నెలకొల్పలేరు అనే విషయం గుర్తెరగాలి. ముఖ్యంగా మనదేశంలో అనారోగ్యాలకు ప్రధాన కారణం 'యాంటీ బయోటిక్స్' విపరీతంగా వాడుట. మనదేశ జనాభాకు అనుగుణంగా డాక్టర్లు, వైద్యసదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రైవేట్ వైద్యులను, చిన్న చిన్న వైద్య నిపుణులను, మందుషాపుల వారిని ఆశ్రయించడం ద్వారా వారి వారి సలహాల మేరకు విపరీతంగా ప్రతి చిన్న రోగానికి యాంటీ బయోటిక్స్ వాడటంతో రోగనిరోధక శక్తి తగ్గి ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో మరణిస్తున్నారు. కేవలం ఈ కారణంగా 2019లో 1.27 మిలియన్ల మంది మరణించారు అని వైద్య సర్వే తెలిపింది. యాంటీ బయోటిక్స్ బ్యాక్టీరియాపై ప్రభావం చూపుతాయి. కానీ వైరస్‌లపై పనిచేయవు అనే విషయం చాలా మందికి తెలియదు. దీంతో ప్రతిచిన్న అనారోగ్యాలకు యాంటీ బయోటిక్స్ వాడటం వల్ల రోగనిరోధక శక్తి కోల్పోవడం జరుగుతుంది. ఇక అపరిశుభ్రమైన వాతావరణం, అంటురోగాలకు కారణం అవుతుంది. పోషకాహార లోపం వెంటాడుతూనే ఉంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో 'న్యూమోనియా' పిల్లలకు శాపంగా మారుతోంది. క్షయవ్యాధి మరల దేశంలో పడగవిప్పుతుంది. శారీరక శ్రమ లేకపోవడం,మానసిక ఒత్తిడి పెరగడంవల్ల అనేక వ్యాధులు అందరిలో వ్యాప్తి చెందుతున్నాయి. దాదాపు అందరిలో ముఖ్యంగా ఊబకాయం, డయాబెటిస్, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, బరువు,థైరాయిడ్ హార్మోన్ డెఫిషియన్సీ, చర్మవ్యాధులు రోజురోజుకు పెరిగి భవిష్యత్తు తరాలకుశాపంగా మారుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ జాబ్స్ వల్ల కూడా అనేక రుగ్మతలు పెరుగుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్, పానీపూరీ, జంక్‌ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ కూడా అకాల మరణాలకు కారణమవుతున్నవేళ అందరూ జాగ్రత్తలు తీసుకోవాలి. ఎయిర్ పొల్యూషన్ వల్ల అనేక అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత దిగజారడం జరుగుతుంది. మహానగరాలు, పట్టణాలు, మెగా సిటీల్లో ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు అనారోగ్యాలకు గురి అవుతున్నారు. సెల్‌ఫోన్లు, టీవీలు, సామాజిక మాధ్యమాలు కూడా అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. అలాగే పిల్లలను గారాబంగా పెంచుట ముఖ్యంగా ఎసి గదుల్లో పెరగడం, శారీరక శ్రమలేకపోవడం వల్ల కూడా శారీరక మానసికరుగ్మతలకు కారణం అవుతుంది. ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లలపెంపకంలో మెళకువలు పాటించాలి. ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి. పిల్లలకు ఆస్తి, సంపదలతోపాటు అనారోగ్యాలకు కూడా వారసులం చేస్తున్నాం. అనే వాస్తవాన్ని గ్రహించాలి. ముఖ్యంగా శారీరక శ్రమ ఉండాలి. ఆటలు, క్రీడలకుప్రాధాన్యత ఇవ్వాలి. యోగ, ధ్యానం, మెడిటేషన్ వంటివి ఆచరించాలి. మంచి ఆహారం తీసుకోవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చైనాలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కలకలం

## భారత్‌లో6 రాష్ట్రాలు అలర్ట్!



**న్యూఢిల్లీ,నవంబరు 29 :** చైనాలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నేపథ్యంలో..ప్రజారోగ్య సంరక్షణ, ఆసుపత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష జరపాలని ఇటీవల భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలోనే పలు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి.చైనాలో గత కొంతకాలంగా చిన్నారుల్లో వ్యాపిస్తున్న శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ప్రపంచ దేశాలను మళ్లీ కలవరపాటుకు గురిచేస్తున్నాయి. భారత ప్రభుత్వం ఇటీవల దీనిపై స్పందిస్తూ.. రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు అలర్ట్ అయ్యాయి. రాజస్థాన్, కర్ణాటక,గుజరాత్, ఉత్తరాఖండ్, హరియాణా, తమిళనాడు రాష్ట్రాలు తమ ఆరోగ్యవ్యవస్థలను అప్రమత్తం చేశాయి. శ్వాసకోశ సమస్యలు తలెత్తితే వాటి పరిష్కరించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆసుపత్రులు, ఆరోగ్య సిబ్బందిని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదేశించాయి.సీజనల్ ఫ్లూ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక ఆరోగ్యశాఖ సూచించింది. సీజనల్ ఫ్లూ లక్షణాలను వివరిస్తూ ఓ అడ్వైజరీ జారీ చేసింది. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు నోటిని, ముక్కును కవర్ చేసుకోవాలని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించింది. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని పేర్కొంది. పదే పదే చేతులతో ముఖాన్ని తాకవద్దని తెలిపింది.ఈ శ్వాసకోశ వ్యాధి పట్ల ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ తమ అడ్వైజరీలో వెల్లడించింది. అయితే, ఈ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించింది. పిడియాట్రిక్ యూనిట్లలో అన్నివసతులను అందుబాటులో ఉంచాలని సూచించింది.

ఉత్తరాఖండ్‌లోని చమేలీ, ఉత్తర్‌కాశీ, పిథోర్‌గఢ్ జిల్లాలు చైనాతో సరిహద్దును పంచుకుంటున్నాయి. దీంతో ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షించాలని రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో శ్వాసకోశ సమస్య కేసులపై నిఘా పెట్టాలని పేర్కొంది. అసాధారణ శ్వాసకోశ సమస్యలతో ఎవరైనా ఆస్పత్రిలో చేరితే ఆ సమాచారాన్ని తక్షణమే రిపోర్ట్ చేయాలని హరియాణా ఆరోగ్యశాఖ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను ఆదేశించింది. తమిళనాడు,గుజరాత్ రాష్ట్రాలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ఫ్లూ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను హెచ్చరించాయి. చైనాలో గత కొన్ని రోజులుగా నిమోనియా వ్యాప్తి తీవ్రంగా ఉంది. ముఖ్యంగా చిన్నారులో ఈ సమస్య ఎక్కువగా ఉండటంతో ప్రపంచ దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. అయితే, అవి శీతాకాలంలో వచ్చే సాధారణ శ్వాసకోశ సమస్యలే అని, ఈ కేసుల్లో కొత్త వైరస్‌లను గుర్తించలేదని చైనా చెబుతోంది. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం.. ఇటీవల రాష్ట్రాలకు లేఖ రాసింది.ప్రజారోగ్య సంరక్షణ, ఆస్పత్రుల సంసిద్ధతపై తక్షణమే సమీక్ష అవసరమైన ఔషధాలు, ఆక్సిజన్, యాంటీబాడీలు, పిపిఇ, టెస్టు కిట్ల వంటివి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపింది.





# తొలుత భయపడ్డాం.. కానీ నమ్మకాన్ని వీడలేదు

## ప్రధాని మోడీకి ఫోన్‌లో వివరించిన టన్నెల్ నుంచి బయటకు వచ్చిన కార్మికులు

**న్యూఢిల్లీ,నవంబరు 29 :** ఉత్తరాఖండ్‌లో సొరంగం నుంచి బయటపడినకూలీలు ప్రధాని మోడీతో ఫోన్లో మాట్లాడారు. ఈ ప్రభుత్వం తమను కాపాడుతుందనే నమ్మకంతో తాము ధీమాగా ఉన్నామని ప్రధానికి వారు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్‌కాశీలో గల సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను క్షేమంగా బయటకు తీసుకురావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. 17రోజులపాటు సొరంగంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపిన ఆకూలీలు.. మంగళవారంరాత్రి ఎట్టకేలకు బాహ్య ప్రపంచాన్నిచూశారు. సహాయక చర్యలు పూర్తయిన అనంతరం ప్రధాని మోడీ కూలీలందరితో ఫోన్లో మాట్లాడి వారి క్షేమసమాచారం తెలుసుకున్నారు. 'మేం సొరం గంలో చిక్కుకుపోయినా చాలాధైర్యంగా ఉన్నాం. 17 రోజులు మేమంతా కలిసిమెలసి ఉన్నాం. యోగా, మార్నింగ్ వాక్ వంటివి చేసి మాలోని స్థైరాన్ని పెంచుకున్నాం అని బీహార్‌కు చెందిన ఓ కూలీ ప్రధానితో అన్నారు. 'నవంబరు 12న సొరంగంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా శిథిలాలు పడ్డాయి. అప్పుడే మేం ఇందులో చిక్కుకుపోయాయని అర్థమైంది. తొలి10-15 గంటలు చాలాకష్టంగా అనిపించింది. ఆతర్వాత అధికారులు సహాయక చర్యలు చేపట్టి మేం ఉన్నప్రాంతంవరకు ఓ గొట్టాన్ని పంపి అన్నం, పప్పు, డ్రైఫ్రూట్స్ వంటివి మాకు అందిం చారు. మేము చిక్కుకుపోయిన చోట ఓ మైక్‌ను అమర్చ డంతో మా కుటుంబ సభ్యులతోనూ మాట్లాడగలిగా..అని విశ్వజీత్ కుమార్ వర్మ అనే కార్మికుడు అన్నాడు.

## కరోనాకు వాడిన ఆ వ్యాక్సిన్లపై సంచలనాలు వెలుగులోకి

### తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్, 1200 మంది మృతి

**బీజింగ్, నవంబరు 29:** కొవిడ్ 19కి విరుగుడుగా రూపొందించిన ఫైజర్ వ్యాక్సిన్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ కారణంగా విపరీతమైన సైడ్ ఎఫెక్ట్‌లు ఉన్నట్లు ఆరోపణలు ఉండగా పరిశోధనలో అది వాస్తవమేనని తేలింది. ఈ వ్యాక్సిన్ తీసుకున్న 46,000 మందిని పరీక్షించగా 42,000 మందిలో సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లు తేలింది. సైడ్ ఎఫెక్ట్స్‌తో 1200మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వెయ్యికి పైగా దుష్ప్రభావాలు ఉన్నట్లు సమాచారం. ఫైజర్ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో 88 శాతం సైడ్ ఎఫెక్ట్స్ ముప్పు ఉన్నట్లు వార్తలు వెలువడడం ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికాకు చెందిన కంపెనీ ఫైజర్‌వ్యాక్సిన్‌ను తయారు చేసింది. ప్రపంచంలో 150కి పైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌ను పంపిణీ చేశారు. భారతీయులు కొద్ది మంది ఈ వ్యాక్సిన్‌ను తీసుకొన్నారు. ఫైజర్ వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్ వార్తలు భగ్గుమనడంతో భారత్‌లో విరివిగా ఉపయోగించిన కొవిషీల్డ్, కొవాక్సిన్ వ్యాక్సిన్లనుకూడాపరీక్షించాలనే డిమాండ్ వినిపిస్తోంది. కార్డియోమయోపతి, తీవ్రమైన శ్వాసకోశవైఫల్యం, ఇంజెక్షన్ సైట్ వాస్కులైటిస్, మూర్ఛలు, అలోపేసియా అరేటా, అనాఫిలాక్టిక్ షాక్, ప్రెగ్నెన్సీ అనాఫిలాక్సిస్, అప్లాస్టిక్ అనీమియా, థ్రోంబోసిస్, అరిథ్మియాస్, ఆర్థరైటిస్, ఉబ్బసం, బ్రోంకోస్పాస్మ్, గుండెపోటు, గుండె వైఫల్యం, ఛాతీ అసౌకర్యం, క్రానిక్ కటానియస్ లైపస్ ఎరిథెమాటోసస్, క్రానిక్ స్పాంటేనియస్ యూర్టికేరియా, హెమోలిటిక్ అనీమియా, కాలిట్రైస్, డెర్మటైటిస్, మధుమేహం, వరిసెల్లా జోస్టర్ వాపు, ఎంబాలిక్ సెరిబ్రల్ ఇన్‌ఫార్‌క్షన్, ఎండోక్రైన్ డిజార్డర్, ప్రురిటస్, కళ్లలోవాపు, ఫేసియల్ పారాలైసిస్, జెనిటల్ హెర్ప్స్, సెర్విసైటిస్, లూపస్ సిస్టిటిస్, లూపస్ ఎన్సెఫాలిటిస్, మల్టిపుల్‌సిలోరిసిస్, నియోనాటల్ మస్తీనియాగ్రావిస్, మైలిటిస్, నాన్ ఇన్ఫెక్టియస్ ఓఫోరిటిస్, థైరాయిడిటిస్, అల్సరేటివ్ ప్రొక్టిటిస్ తదితరాలు ఉన్నాయి.

## భర్త వ్యక్తిగత సమాచారం భార్యకు చెప్పాల్సిన అవసరం లేదు

### కర్ణాటక హైకోర్టు సంచలన తీర్పు

**బెంగళూరు, నవంబరు 29:** వ్యక్తిగత గోప్యత హక్కు, స్వయం ప్రతిపత్తి విషయంలో జీవిత భాగస్వామికి మినహాయింపు లేదని కర్ణాటక ఉన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. భర్త వ్యక్తిగత వివరాలను భార్యకు తెలపాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహ బంధంలో కొనసాగుతున్నా విడిపోయినా భాగస్వామి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే హక్కులేదని జస్టిస్ ఎస్.సునీల్‌దత్ యాదవ్, జస్టిస్ విజయకుమార్ ఏ పాటిల్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు హుబ్బళ్లికి చెందిన మహిళ తన మాజీ భర్త ఆధార్ సహా వ్యక్తిగత వివరాలను కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరించింది. హుబ్బళ్లికి చెందిన మహిళకు 2005లో వివాహం కాగా, ఓ పాప పుట్టిన తర్వాత భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దీంతో దంపతులు విడాకులు తీసుకున్నారు. భార్యకు భరణంగా రూ.10,000, వారి పాప సంరక్షణకు అదనంగా మరో రూ.5 వేలు చెల్లించాలని సదరు భర్తను కుటుంబ న్యాయస్థానం ఆదేశించింది. అయితే తన మాజీ భర్త కోర్టు ఆదేశాలను ధిక్కరించారని, భరణాన్ని ఇవ్వడంలేదని ఆమె ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయన ఆధార్ కార్డు వివరాలను ఇవ్వాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థను కోరారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా తాము వివరాలు ఇవ్వలేమని 2021 ఫిబ్రవరి 25న ఉడాయ్ తిరస్కరించింది. ఈ నిర్ణయంపై ఆమె హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి ధర్మాసనం ఆమెకు ఆధార్ వివరాలు అందచేయాలని గత ఫిబ్రవరి 8న ఆదేశించింది. అయితే సింగిల్ జడ్జి ఉత్తర్వులపై ఉడాయ్ మళ్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనానికి వెళ్లింది. అత్యవసర పరిస్థితుల్లో హైకోర్టు న్యాయమూర్తి ఆదేశిస్తేనే ఆధార్, ఇతర వ్యక్తిగత వివరాలను తెలియజేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉడాయ్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఉడాయ్‌కు అనుకూలంగా తీర్పునిచ్చింది. అంతకుమందు ఆ మహిళ వివాహం అనేది జీవిత భాగస్వామి వ్యక్తిగత సమాచార గోప్యతను సమర్థిస్తుందని, గుర్తింపుల కలయికను సూచిస్తుందని వాదించింది. ఈసందర్భంగా సుప్రీంకోర్టు పరిశీలకుల ధర్మాసనం ప్రస్తావిస్తూ ఏదైనా బహిర్గతం చేయడానికి ముందు వారి వ్యక్తిగత హక్కును పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. ఇద్దరు భాగస్వాముల కలయిక అయిన వివాహ బంధం ఒక వ్యక్తి గోప్యతా హక్కును మరుగుపరచదు. అటువంటి వ్యక్తిగత హక్కు స్వయంప్రతిపత్తిని సెక్షన్ 33 ప్రకారం గుర్తించి, రక్షించబడుతుంది. ఆధార్ చట్టంలోని సెక్షన్ 33 ప్రకారం విధానపరమైన హక్కును వివాహం స్వయంగా తొలగించలేదు అని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఇక అమెరికాలోనే హెచ్1బి వీసా రెన్యువల్

**వాషింగ్టన్, నవంబరు 29 :** అమెరికాలో పనిచేస్తున్న భారత టెక్ నిపుణులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. స్వదేశాలకు వెళ్లకుండా ఎన్నారైలు తమ హెచ్-1బీ వీసాలను రెన్యువల్ చేసుకునేలా ఓపైలట్ ప్రోగ్రామ్‌ను డిసెంబరు నుంచి అందుబాటులోకి తీసుకొస్తోంది.హెచ్-1బీ వీసా పునరుద్ధరణ విధానాన్ని మరింత సరళీకరించేలా అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.కొన్నికేటగిరీల హెచ్1బి వీసాలను దేశీయంగానే రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌ను డిసెంబరులో ప్రారంభించ నుంది. మూడు నెలలపాటు ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంటుందని వీసా సేవల డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ జూలీ స్టఫ్ వెల్లడించారు. తొలుత 20వేల మందికి ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద వీసా రెన్యువల్ చేయనున్నారు.'భారత్‌లో అమెరికా వీసాలకు డిమాండ్ ఎక్కువ. భారతీయ ప్రయాణికులకు వీలైనంత త్వరగా వీసా అపాయింట్‌మెంట్‌లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. అందులో ఒకటి దేశీయ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్ ప్రస్తుతానికి దీన్ని పైలట్‌గా ప్రారంభించనున్నాం. డిసెంబరు నుంచి మూడు నెలలపాటు అమెరికాలో ఉంటున్న హెచ్-1బీ వీసా దారులు.. వారి స్వదేశాలకు వెళ్లకుండానే వీసాలను రెన్యువల్ చేసుకో వచ్చు. పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20వేల మందికి వీసాలను ఇక్కడే పునరుద్ధరిస్తాం. ఇందులో మెజార్టీ భాగం భారతీయులే ఉంటారు. క్రమక్రమంగా ఈ ప్రోగ్రామ్‌ను విస్తరిస్తాం అని జూలీ వెల్లడించారు.ఈ ప్రోగ్రామ్‌తో భారతీయులే అధిక ప్రయోజనం పొందుతారని తాము విశ్వసిస్తున్నట్లు ఆమె తెలిపారు. 'ఈ సదుపాయంతో భారతీయులు వీసా అపాయింట్‌మెంట్ కోసం వారి దేశానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అంతే గాక, భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయాలు కూడా కొత్త దరఖా స్తులపై దృష్టి పెట్టొచ్చు అని జూలీ పేర్కొన్నారు. త్వరలోనే దీనిపై అధికారిక నోటీసులు జారీ చేస్తామని, ఈ వీసా రెన్యువల్‌కు ఎవరు అర్హులు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అన్న వివరాలను వెల్లడిస్తామని ఆమె తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రోగ్రామ్‌ను కేవలం హెచ్1బీ కేటగిరీ వర్క్ వీసాలకు మాత్రమే అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు స్పష్టం చేశారు. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్-1బీ వీసా(హెచ్1బి వీసా) అవకాశం కల్పిస్తుంది.




ఈ వీసాలు వినియో గిస్తున్న వారిలో భారతీయులే అధికం. గతంలో హెచ్-1బీ వీసా కలిగినవారు తమ వీసా పునరుద్ధరణ లేదా స్టాంపింగ్ కోసం అమెరికాను విడిచి బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదు. 2004 వరకు ఇదే విధానం అమల య్యేది. ఆ తర్వాత ఈ విధానంలో మార్పు చేశారు. హెచ్-1బీ వీసా కలిగిన వారు రెన్యువల్ కోసం తమ సొంత దేశానికి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడి యూఎస్ కాన్సులేట్ కార్యాలయాల్లో వీసా పొడిగింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే, కొన్ని సార్లు ఈ స్టాంపింగ్ కోసం వీసా అపాయింట్ మెంట్‌కు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలోనే అలాంటి వారికి ప్రయోజనం చేకూర్చేలా ఈ డొమెస్టిక్‌వర్క్ వీసా రెన్యువల్ ప్రోగ్రామ్‌ను అమెరికా అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇదిలా ఉండగా.. అమెరికాలో ఉన్నత విద్యకోసం వెళ్లేవారిలో భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతోంది.

గతేడాది రికార్డు స్థాయిలో 1,40,000 పైగా మందికి అమెరికా విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు జూలీ వెల్లడించారు. ఈ ఏడాదిలో ఈ సంఖ్య మరింత పెరగ నున్నట్లు తెలిపారు. ఇక, భారతీయులకు వీసా అపాయింట్‌మెంట్ వెయిటింగ్ సమయాన్ని కూడా తగ్గించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.



## పాక్ హైకోర్టులో నవాజ్‌షరీఫ్‌కు ఊరట

**ఇస్లామాబాద్, నవంబరు 29:** పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు అవినీతి కేసుల్లో ఊరట లభించింది. పాకిస్థాన్ హైకోర్టు మాజీ ప్రధానిపై 2018లో నమోదుచేసిన రెండు అవినీతి కేసులను కొట్టివేసింది. 73 ఏళ్ల షరీఫ్ తనపై నమోదయిన కేసులపరంగా ఇస్లామాబాద్ హైకోర్టులో సవాల్ చేసారు. అవెన్‌ఫీల్డ్ ప్రాపర్టీ, ఆల్ అజీజియా కేసుల పరంగా పాక్ అవినీతినిరోధక శాఖ ఈ కేసులు నమోదుచేసింది. హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమెర్ ఫరూక్, జస్టిస్ మియాన్‌గుల్ హసనల్ ఔరంగజేబ్ లతోకూడిన బెంచ్‌షరీఫ్‌పై నమోదుచేసిన ఈరెండు కేసులను కొట్టివేస్తు తీర్పుచెప్పింది. 2018 జులై నెలలోనే మాజీ ప్రధానికి ఈ కేసులపరంగా పదేళ్ల పాటు జైలుశిక్షపడింది. స్థిరాస్థి లావాదేవీల్లో అవినీతి చోటుచేసుకుందని అప్పటి ప్రభుత్వం ఆయనపై కేసులునమోదుచేసింది. అయితే ఆయన కొనుగోలుచేసిన ఆస్తులు ఆయన చెపుతున్న లెక్కలకు అందని విధంగాఉన్నాయని ప్రభుత్వ విభాగాలు వాదించాయి. అల్‌అజీజియా స్టీల్‌మిల్స్ కేసులో కూడా ఆయనకు 2018 డిసెంబరులోనే ఏడేళ్ల జైలుశిక్షపడింది. పాక్ అత్యున్నత దర్యాప్తుసంస్థ నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో నవాజ్‌షరీఫ్‌పై ఈ కేసులునమోదుచేసింది. ఈరెండు తీర్పులపైనే నవాజ్ హైకోర్టులో అప్పీలుచేసారు. 2019లో లండన్‌కు వెళ్లి షరీఫ్ ఆ తర్వాత మళ్లీ తిరిగి రాలేదు. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుడిగా అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. 2020 డిసెంబరులో ఆయన్ను పరారీలో ఉన్న నిందితుడిగా ఇస్లామాబాద్ హైకోర్టుప్రకటించింది.

## బఫెట్ హాత్‌వే గ్రూప్ వైస్‌ఛైర్మన్ కన్నుమూత

**వాషింగ్టన్, నవంబరు29:** స్టాక్ గురు వారెన్ బఫెట్ ఆర్థికవృద్ధికి విశేష కృషిచేసిన ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారు, బఫెట్‌కు కుడిభుజంగా నిలిచిన చార్లీ ముంగర్ 99వ ఏట కన్నుమైసారు. వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే ఇన్వెస్ట్‌మెంట్ పవర్‌హౌస్‌ను దశదిశలా విస్తరింప చేయడంలో ఆయన విశేషకృషిచేసారు. కాలిఫోర్నియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని చెపుతున్నారు. మరో నెల రోజుల్లో ఆయన వందవ పుట్టినరోజును జరుపుకోనున్నారు. చార్లీ భాగస్వామ్యం లేకుండా బెర్క్‌షైర్ హాత్‌వే ఇంతటి భారీ వృద్ధిని సాధించగలిగేది కాదని బఫెట్ పేరొనకన్నారు. ఆయన మేధోసంపత్తి, భాగస్వామ్యం లేకుండా హాత్‌వే నేటి స్థాయికి చేరుకునేది కాదని బఫెట్ తన సంతాపసందేశంలో పేర్కొన్నారు. ఈ ప్రముఖ ఇన్వెస్టర్ తన వాటాదారులకు పంపిన వార్షిక సమావేశం లేఖల్లో కూడా ముంగర్‌కు సంతాప సందేశం పంపించారు. బఫెట్‌గ్రూప్‌లోని బోర్డు సభ్యునిగా వ్యవహరించిన ముంగర్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ నిర్ణయాల్లో బఫెట్‌కు ఎంతో సాయం అందించారు. ఐదుదశాబ్దాలపాటు ఆయన నిర్విఘ్నంగా సేవలు అందించిన ముంగర్ బెర్క్‌షైర్ హాత్‌వేకు సుదీర్ఘకాలం వైస్‌ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. కీలకంగా వ్యవహరించినముంగర్ ఇప్పటికీ తెరవెనుక ఉండేందుకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. కంపెనీ గణనీయమైన విజయాలవెనుక తాను ఉన్నట్లు కూడా ఎక్కడా చెప్పుకునేవారు కాదు. అయితే వారెన్ బఫెట్‌మాత్రం ముంగర్‌దే ఈ విజయం అని ప్రతిచోటా చెపుతుండేవారు. చార్లీ ముంగర్ తనకు బిజినెస్ విలువలపై ఎంతో నేర్పించారని బఫెట్ పేర్కొంటూ ఉండేవారు. తొలినాళ్లలో అత్యంత చౌకగా లభించే షేర్లను కొనుగోలుచేసి,మార్కెట్ షేర్లు రిటర్నులు పెరిగే సమయంలో వాటిని విక్రయించి మరో కంపెనీలో పెట్టుబడులు పెడుతుం



దేవారు. ముంగడర్ బఫెట్‌లు ఇద్దరూ బర్క్‌షైర్ హాత్‌వే షేర్లను 1962లో ఏడు ఎనిమిది డాలర్లకు మించకుండా కొనుగోలుచేసారు. 1965లో న్యూ ఇంగ్లండ్ టెక్స్‌టైల్ మిల్ పూర్తిగా వీరి అధీనంలోకి వచ్చింది. రానురాను బెర్క్‌షైర్‌ను వీరిద్దరే తీర్చిదిద్దారు. జీకో ఇన్సూరెన్స్, బిఎన్ఎస్ఎఫ్ రైల్‌రోడ్ వంటి కంపెనీలను కొనుగోలుచేసిన ఈ ఇన్వెస్టర్ జోడీ ఆపిల్, కోకోకోలా వంటి కంపెనీల్లోకూడా భారీపెట్టుబడులు పెట్టేవారు. ప్రస్తుతం బర్క్‌షైర్ హాత్‌వే షేర్లు 5,46,869 డాలర్లకు పెరిగాయి. ముంగర్ మిచిగాన్ వర్సిటీనుంచి గణితంతో పటభద్రుడయ్యారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఆర్మీ ఎయిర్‌కార్ప్స్‌కు పనిచేయడం కోసం ఆయన కళాశాల విద్యను వదిలేసారు. ఆ తర్వాత హార్వార్డ్ వరిసటీనుంచి 1948లో లాడిగ్రీ పొందారు. అయితే ఆయన అండర్‌గ్రాడ్యుయేట్‌డిగ్రీని పూర్తి చేయకపోయినా హార్వర్డ్ లాడిగ్రీనిసాధించారు. అమెరికా సంప న్నుల్లో ఒకరిగా మారిన ముంగర్ రెండొందలకోట్ల డాలర్ల సంపదను సృష్టించారు. 2010లో ఆయన భార్య చనిపోయిన తర్వాత తనకున్న ఎనిమిది మంది పిల్లలకు బెర్క్‌షైర్ స్టాక్స్‌ను సమానంగా పంపకంచేసారు. గుడ్‌సామరిటన్ హాస్పిటల్, ప్రైవేట్ హార్వర్డ్ వెస్ట్‌లేక్ స్కూల్, కాస్ట్‌కో హోల్‌సేల్ కార్ప్ వంటి కంపెనీలకు బోర్డు డైరెక్టర్‌గా పనిచేసారు. అలాగే డైయిలీ జర్నల్ కార్ప్‌కు కూడా కొన్నేళ్లపాటు బోర్డు సభ్యునిగాపనిచేసారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-12-23) ఆదిలాబాద్ ద్వారకా నగర్ I; PV97GOL5579694, 5580624, 5645030, 5683332, 5704489, 5705496, 5725047, 5731534. ఆర్మూర్ జిఐ; PB56GOL5601529, 5661458, 5681834, 5703412, 5730701, 5730124, 5747874, 5771362, 5783087, 5783356. బాన్స్‌వాడ కామరెడ్డీ జీఎల్; P55MGOL5670906, 5729776. భద్రాచలం ఆర్‌టీసీ బస్ స్టాండ్; PX73GOL5622300, 5630162, 5685180, 5682818, 5693599, 5701494, 5701147, 5706520, 5720394, 5722801, 5755698, 5761435, 5762201, 5783839. భోధన్ నాందేడ్ మైన్ రోడ్ జీఎల్; P90HGOL5583340, 5588750, 5611236, 5619090, 5627978, 5691854, 5694667, 5694450, 5705426, 5702544, 5730920, 5730546, 5742762, 5744250, 5755073, 5801442. భూపాలపల్లి జయశంకర్ స్టాచ్యూ జీఎల్; PZ34GOL5729707, 5789475. (14-12-23) గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; P4J7GOL5599576, 5744355, 5802793. గజ్వేల్ పీడ్వేడ్ జీఎల్; P99CGOL5668387, 5694275, 5713235, 5720519, 5781628. గోదావరిఖని కళ్యాణ్ నగర్ జీఎల్; P6W4GOL5733970. హాలియా; P96UGOL5602194, 5635170, 5670712, 5683642, 5682469, 5681793, 5692060, 5785849. హుస్నాబాద్ అక్కన్నపెట్ చౌరాస్తా జీఎల్; P59MGOL5733456. ఇబ్రాహింపట్నం; P19WGOL5637751. జగిత్యాల ధర్మపురి రోడ్ జీఎల్; PU61GOL5613176, 5684242. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PZ29GOL5682470, 5802001. కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; P71MGOL5652678, 5650738, 5684475, 5705898, 5730179, 5743304, 5755165, 5765765. (15-12-23) కామరెడ్డి జీఎల్; P86QGOL5580290, 5628276, 5635098, 5636478, 5635672, 5636235, 5644385, 5644158, 5661957, 5659267, 5663620, 5668263, 5694419, 5701724, 5713816, 5724930, 5721464, 5720576, 5732821, 5732419, 5746302, 5747440, 5744621, 5745275, 5743533, 5746856, 5753502, 5753293, 5751880, 5765485, 5765101, 5764321, 5763871, 5775551, 5803277, 5803964. కరీంనగర్ జీఏసీ టవర్స్ జీఎల్; P565GOL5754655. ఖమ్మం జీఐ; PB54GOL5592036, 5592401, 5755967, 5793789, 5802345. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; P546GOL5629875, 5643110, 5721060, 5743041, 5745210. కోరుట్ల; PV44GOL5629247, 5633999, 5660191, 5722285, 5732437. కొత్తగూడెం మధుర బస్తి జీఎల్; P7B6GOL5701875, 5705646. (16-12-23): మంచిర్యాల; P544GOL5746128. మణుగూరు అశోక్ నగర్ జీఎల్; P21QGOL5725323, 5744041, 5803083. మెదక్ టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్ జీఎల్; P92HGOL5670117, 5702991, 5752296, 5763276, 5801906. మిర్యాలగూడ; P7B7GOL5599099, 5683987, 5693760, 5715288, 5723286, 5753900. నాగర్‌కర్నూల్; P21DGOL5746349, 5762305. నల్గొండ; P558GOL5588772, 5642767, 5791817. నర్సంపేట జయ్ శ్రీ థియేటర్ జీఎల్; P23DGOL5711756, 5756234. నిర్మల్ గంగా కాంప్లెక్ జీఎల్; PU60GOL5594326, 5593876, 5634456, 5667870, 5730822, 5763624, 5765788, 5773286, 5801429. నిజామాబాద్ జీఎల్; PB94GOL5731096, 5743318, 5791763. నిజామాబాద్ వినాయక్ నగర్ జీఎల్; P561GOL5580275, 5659954, 5704691, 5720303, 5733971, 5743833, 5780763. (18-12-23) పెద్దపల్లె సుభాష్ నగర్ కామన్ రోడ్ జీఎల్; PZ33GOL5628063, 5702432, 5763743, 5773539. సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; P91HGOL5712747, 5770709. సహద్‌నగర్ వెంకటేశ్వర కాలోనీ జీఎల్; P22DGOL5661892, 5696694. సంగారెడ్డి; P4D3GOL5598653, 5659677, 5659759, 5685231, 5685831, 5747112, 5747302, 5753041, 5757313, 5771074, 5782462. సతుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; P94HGOL5581109, 5628222, 5635077, 5638347, 5643358, 5702279, 5701484, 5716802, 5762506, 5785269, 5785483, 5783977, 5790182. శంషాబాద్; PY30GOL5589912, 5693391, 5745411, 5744450. సిద్దిపేట్ మెదక్ రోడ్ జీఎల్; PU57GOL5685174, 5701960, 5764810, 5781532, 5780610, 5791247. (19-12-23)చౌటుప్పల్ మార్కెట్ ఏరియా జీఎల్; P56MGOL5696533, 5720980. వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PU55GOL5684728, 5685890, 5783521. వరంగల్ జీఎల్; P04IGOL5682170, 5714041, 5746406, 5790601. వరంగల్ జీఎల్ రెండు; PB55GOL5685549, 5696401, 5722900, 5735000, 5762680. వరంగల్ కేయూ క్రాస్‌రోడ్ జీఎల్; P592GOL5592309, 5619374, 5629845, 5662699, 5668385, 5668476, 5684771, 5682952, 5705734, 5761930, 5781456, 5781371. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; P20QGOL5733327, 5762123, 5791843. (20-12-23): మహబూబాబాద్ టీఎల్; P89HGOL5591528.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



బుధవారం అమ్మవారికి పూజలు చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ (చార్మినార్), నవంబరు 29 ప్రభాత వార్త :** ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులడు జి.కిషన్ రెడ్డి అన్నారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో బుధవారం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పని చేసే వారిని ప్రజలు ఎన్నుకోవాలని మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఎక్కడైతే మద్యం, డబ్బులు పంపిణీ జరుగుతాయో అక్కడ అధికారులపై కూడా ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. దేశం వేగవంతంగా అభివృద్ధి చెందాలని, తెలంగాణ రాష్ట్రం అవినీతి రహితంగా ఉండాలని చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని ప్రార్థించటం జరిగిందని ప్రజలు ఎటువంటి ఆశలకు గురికాకుండా విశ్వసనీయంగా ఓటు వేయాలని ఆయన తెలియజేశారు. 17 రోజులు సొరంగంలో చిక్కుకు పోయిన 41 మంది కార్మికులు సురక్షితంగా బయటకు వచ్చారని కేంద్రంలోని ప్రధానమంత్రి నాయకత్వంలోని అధికారులు, ఉత్తరాంచల్ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఈ విషయంలో ఎంతగానో కష్టపడి వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి కొత్త పాలసీ జీవన్ ఉత్సవ్



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** జీవిత బీమా సంస్థ జీవన్ ఉత్సవ్ అనే కొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ముంబైలోని సెంట్రల్ కార్యాలయంలో బుధవారం ఈ కొత్త ప్లాన్‌ను చైర్మన్ ప్రారంభించగా, హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో జెడ్ఎం శ్యాంసుందర్ దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. రీజినల్ మేనేజర్ ఉతుప్‌జోసెఫ్ ఈ కొత్త ప్లాన్ లోని ముఖ్యాంశాలను వివరిస్తూ ప్రీమియం చెల్లింపు వ్యవధి తక్కువగా ఉంటుందన్నారు. కేవలం 5 సంవత్సరాల పరిపక్వత మరియు మరణ ప్రయోజనాలకు సంబంధించిన హామీ ఇవ్వబడ్డాయి. పాలసీ గడువు ముగిసిన తర్వాత సమ్ అస్యూర్డ్‌లో 10 శాతం సర్వైవల్ ప్రయోజనంగా పొందే అవకాశంఉంటుంది. అంతేకాకుండా సర్వైవల్ బెనిఫిట్ మొత్తాన్ని 5.5 శాతం కూడబెట్టుకునేందుకు మరో ఎంపిక అందుబాటులోకి తీసుకొచ్చింది. సంవత్సరానికి పాలసీదారు సేకరించిన విలువలో 75 శాతం వరకూ ఉపసంహరించుకునే వెసులు బాటు ఉంది. సంవత్సరానికి ఒకేసారి, పాలసీ కిందరుణం కూడా పొందే వీలు ఈ ప్లాన్ లో ఉంది. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిఎం రాజీబ్ బిస్వాస్ తోపాటు, సుబ్బారావు, రాజేష్ భరద్వాజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డివిడెండ్ ప్రకటించిన పవర్ ప్రాజెక్ట్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఈ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను డివిడెండ్‌ను థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రకటించింది. ఈ మేరకు మధ్యంతర డివిడెంట్‌ను ఇస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. దీని నిమిత్తం 2,182 కోట్ల రూపాయల మేర చెల్లించినట్లు నేషనల్ థర్మర్ పవర్ ప్లాంట్ (ఎన్టీపీసీ) వెల్లడించింది. ఇది కంపెనీ చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 22.50 శాతం అని పేర్కొంది. తన పెట్టుబడిదారులకు స్థిరమైన రాబడిని అందించడంలో దాని అంకితభావాన్ని నొక్కిచెబుతూ డివిడెండ్‌లను చెల్లించడం ఇది వరుసగా 31వ సంవత్సరమని తెలియచేసింది.

భారతీయ ఇంధన రంగంలో కీలకమైన విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉండటమే కాకుండా వ్యూహాత్మక కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా బలమైన ఆర్థిక, స్థిరమైన వృద్ధి రేటును సాధిస్తున్నట్లు వెల్లడించింది.

## వివిధ పురుగు మందులపై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** వ్యవసాయ పంటలకు ఉపయోగించే వివిధ క్రిమి సంహారిక పురుగు మందుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. డైకోఫాల్, డైనోక్యాప్, మేతోమిల్, మోనోక్రోటోఫాస్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ జాతిలో తొలి మూడు మందులకు ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, విక్రయాలు, పంపిణీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా మోనోక్రోటోఫాస్ మందు తయారీకి ఇక నుండి కొత్తగా ఎటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేయబోమని స్పష్టం చేసింది. మరోపక్క మరి కొన్ని పురుగు మందులను కూరగాయలు, పండ్ల తోటలకు వినియోగించ వద్దని హెచ్చరించింది. మలాథియాన్ పురుగు ముందును జొన్నలు, శనగ, సోయాబీన్, ఆముదం, పొద్దుతిరుగుడు, బెండ, వంకాయ, క్యాలీ ఫ్లవర్, ముల్లంగి, యాపిల్, మామిడి, ద్రాక్ష, టమాటాలకు, క్వినాల్‌ఫాస్ పురుగుమందున జూట్, యాలకులు, జొన్నక, మ్యాన్‌కోజెబ్ పురుగు మందును జొన్న, జామ, టాపియోకాకు, ఆక్సీఫోర్ ఫెన్ పురుగు మందును వేరుశెనగ, బంగాళాదుంపలకు, డైమిథోయేట్ పురుగు మందును పండ్లు, కూరగాయలకు, క్లోరీఫైరీఫాస్ పురుగుమందును రేగు, నిమ్మ, పొగాకు, బత్తాయి పంటలకు వినియోగించ వద్దని కేంద్రం హెచ్చరించింది.

## పత్తికి తగ్గిన డిమాండ్: తగ్గుముఖం పట్టిన ధరలు

**హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త:** డిమాండ్ లేకపోవడంతో దేశ వ్యాప్తంగా పత్తి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం శంకర్ 6రకం క్యాండీ పత్తి ధర 356 కిలోల జిన్డ్ కాటన్ 55,800 రూపాయలు పలుకుతోంది. ఇది సంవత్సర క్రితం 66 వేల రూపాయలకు కొనుగోళ్లు జరిగాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పలువురు రైతుల కనీస మద్దతు ధరల కంటే తక్కువకు అమ్ముకుంటున్నారు. ప్రస్తుత పత్తి సీజన్ అక్టోబరు 1 నుండి 2024 సెప్టెంబర్ 30 వరకూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కనీస మద్దతు ధరకు దాదాపు 2 లక్షల బేళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణతో పాటు, మరో ఎనిమిది రాష్ట్రాలోలన పత్తిని కనీస మద్దతు ధరలకే కొనుగోలు చేస్తున్నామని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ లలిత్‌కుమార్ గుప్తా వెల్లడించారు. అదే విధంగా సీడ్ కాటన్ క్వింటాలుకు కనీస మద్దతు ధర 6,620 రూపాయలు ఉండగా, పొడవైన పత్తిక్వింటాలుకు 7,020 రూపాయలు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం రోజుకు 1.5 లక్షల పత్తి బేళ్లు వస్తున్నాయి. సీజన్ ప్రారంభం నుండి మార్కెట్‌కు 47 లక్షల పత్తి బేళ్లు వచ్చాయి. గత ఏడాది ఇదే సమయానికి 35 లక్షల పత్తి బేళ్లు వచ్చాయి.

# ఎన్నికల కోసం లక్ష మందితో భద్రత

**340 కంపెనీల కేంద్ర బలగాలు**

**అసెంబ్లీ ఎన్నికల బందోబస్తుకు తరలిన పోలీసులు**

**మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బలగాల మొహరింపు**

**హైదరాబాద్ నుంచి సిసి కెమెరాల ద్వారా ఉన్నతాధికారుల నిరంతర సమీక్ష**

**గొడవలకు దిగేవారిని అరెస్టు చేయాలని ఆదేశం**



**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి గురువారం జరగనున్న పోలింగ్‌కు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు రెండు రోజుల ముందు ఖమ్మం జిల్లాలో ధాన్యం లారీని మావోయిస్టులు దగ్ధం చేయడంతో ఖమ్మం సహా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో పారా మిలటరీ బలగాలను తరలించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బలగాలను ఓవైపు మొహరించగా మరోవైపు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో భారీగా కూంబింగ్ చేబట్టారు. మరోవై పు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పోలింగ్‌ను హైదరాబాద్ నుంచి పోలీసు ఉన్నతాధికారులు సిసి కెమెరాల ద్వారా నిరంతరం సమీక్షించనున్నారు. ఇందుకు డిజిపికార్యాలయంతో పాటు బంజారాహిల్స్‌లో ఏడాది క్రితం ఏర్పాటైన కమాండ్ కంట్రోల్ వేదిక కానుంది.

ఈసారి జరిగే ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నెలన్నరగా హోరాహోరీ ప్రచారం సాగుతుండడం తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని పార్టీలు శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పోలింగ్ నాడు కొన్నిచోట్ల హింస చెలరేగే వీలుందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో దీనికి తగ్గట్లుగా సున్నిత, అతిసున్నిత ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి ఆయా చోట్ల సాయుధులను మొహరించారు. మరోవైపు ఎన్నికల వేళ మావోయిస్టులు ఖమ్మం జిల్లాలో ధాన్యం లారీని ద గ్ధం చేయడం సంచలనం రేపింది. మంగళవారం జరిగిన ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ సందర్భంగా లారీలోని సిబ్బందిని నక్సలైట్లు కొట్టగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని లారీని దగ్ధం చేసిన మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు చేబట్టారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలలో పారా మిలటరీ బలగాలను మొహరించారు. సరిహద్దు గ్రామాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఇతరులను, బయటి నుంచి వచ్చే వారిని నిలువరించసాగారు. రెండు రాష్ట్రాల మధ్య నుంచి రాష్ట్రంలోకి ప్రవహిస్తున్న గోదావరి నది, దాని ఉప నదుల తీరాల వెంట కూడా పోలీసులు గస్తీని ఏర్పాటు చేసి అనుమానితులపై నిఘా వుంచారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు మావోయిస్టుల ప్రభావం పెద్దగా లేక పోవడం గమనార్హం. అయిన ప్పటికీ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు, సింగరేణి గనులు వుండే ప్రాంతాలలో సాయుధ పోలీసుల పహారా కొనసాగుతోంది. ఎప్పటిలాగే ఈసారి ఎన్నికలను కూడా బహి ష్కరించాలని మావోయిస్టులు పిలుపునివ్వడంతో మావోయిస్టుల ప్రభావిత గ్రామాలలో కొంతమేర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ గ్రామాలలో పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకే ముగియనుంది. ఈ ప్రాంతాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనేలా చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం అక్కడి ప్రజలను వారు చైతన్య పరుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తొలిసారిగా అన్నిచోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా అమర్చిన కెమెరాల వల్ల ఆయా ప్రాంతాలలో జరిగిన పోలింగ్‌తో పాటు అక్కడ జరిగిన అన్ని ఘటనలు డిజిపి కంట్రోల్‌తో పాటు బంజారాహిల్స్‌లోని కమాండ్‌కంట్రోల్ రూం నుంచి అధికారులు నేరుగా తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీంతో పాటు హైదరాబాద్ పాత బస్తీ సహా కీలక ప్రాంతాలలోనూ పారా మిలటరీ బలగాలను మొహరించారు.

**ఎన్నికల కోసం లక్ష మందితో భద్రత, 340 కంపెనీల కేంద్ర బలగాలు:** ఇ దిలా వుండగా అసెంబ్లీ ఎన్నికల కోసం లక్ష మంది బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో 340 కంపెనీల కేంద్ర బలగాలను ఆయా ప్రాం తాలకు తరలించారు. ఎన్నికలు సజవుగా సాగేందుకు అన్నిచోట్ల తగిన బలగాలను మొహరించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్లు రంగంలో దించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు తావులేకుండా కీలకచోట్ల పారా మిలటరీ బలగాలను మొహరించారు. ఇప్పటికే అనేకచోట్ల నేర చరిత్ర వున్న వారిని బైండోవర్ చేయగా తప్పించుకు తిరుగుతున్న అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. బందోబస్తులో భాగంగా రాష్ట్ర బలగాలతో పాటు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన బలగాలను ఇప్పటికే అన్ని ప్రాంతాలకు తరలించడం పూర్తి చేశారు.

## ఫిరోజ్‌ఖాన్ ఇంట్లో అర్ధరాత్రి పోలీసుల సోదాలు

**ఓటరుకు లక్షరూపాయలు ఇవ్వజూపిన నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు**

**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ రాజకీయనేతల ఇళ్ళలో, వారి బంధువుల ఇళ్ళలో సోదాలు జరుగుతున్నాయి. మంగళవారం అర్ధరాత్రిదాటాక నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ ఇంట్లో భారీ నగదు ఉందన్న సమాచారంతో అర్ధరాత్రి ఆయన ఇంటికి వచ్చి పోలీసులు సోదాలు నిర్వహించారు. పోలీసులకు ఫిరోజ్‌ఖాన్ సహకరించారు. పోలీసుల తనిఖీల నేపథ్యంలో ఫిరోజ్‌ఖాన్ ఇంటికి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ లక్ష రూపాయలు ఆఫర్ చేశారని ఆరోపణలపై కేసును నమోదు చేశారు. సెక్షన్ 171సి, 188, 123 ఆప్‌పి యాక్ట్ కింద కేసు బుక్ చేశారు. ఓటర్లను డబ్బుతో ప్రలోభపెడుతున్నారని నిందారోపణ చేశారు. మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ ప్రకటించినప్పటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్‌నాయకులు ఇళ్లలో అత్యధికంగా ఆదాపు పన్నుశాఖ అధికారులు దాడులు చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని షానవాజ్ ఇంటిలో ఐటి దాడలు నిర్వహించింది.

## ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్

**నాగర్ కర్నూల్ జిల్లాలో ఘటన**

**హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారం ముగిసింది. అయితే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒక పార్టీతరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు ప్రభుత్వఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. నాగర్‌కర్నూల్‌జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులను విధుల నుంచి సస్పెన్షన్ ఉత్తర్వులను జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ జారీ చేశారు. సస్పెండ్ అయిన ఉపాధ్యాయుల్లో కొల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(సోషల్ స్టడీస్) ఉపాధ్యాయుడు, ఉప్పునుంతల మండలం పులియా నాయక్ తండ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్‌టీచర్(ఎస్‌జీటీ) ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ పార్టీల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదు. అలా పాల్గొంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నేపథ్యంలో వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆరుగ్యారెంటీలకు మతధార్మిక కేంద్రాలలో పూజలు

**ఆరు గ్యారెంటీలకు తొలి కేబినెట్‌లో చట్టబద్దత**

**నాంపల్లి దర్గా, బిర్లా మందిర్‌లో రేవంత్ మాణిక్ ఠాక్రే పూజలు**



**హైదరాబాద్, నవంబర్29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి మంత్రి వర్గంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్దత తీసుకొస్తామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారు. బుధవారం నాంపల్లి దర్గా, బిర్లా టెంపుల్ లో వద్ద రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు తెలంగాణ పార్టీ ఇంచార్జీ మాణిక్ రావుఠాక్రే అంజన్‌కుమార్‌యాదవ్, మధుయాష్కీ, వి.హనుమంతరావు, మల్లురవి, తదితరులు దేవాలయంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా గాంధీ తుక్కుగూడ విజయసంకల్పసభలో సెప్టెంబర్ 17నహామి ఇచ్చారని గుర్తుచేశారు. రైతుభరోసా కింద రైతుకు 15వేల రూపాయలు, కౌలురైతుకు నగదు ప్రోత్సాహం ఇస్తామని తెలిపారు. వ్యవ సాయ కూలీలకు 12వేల రూపాలయు వరి పం టకు 500 బోనస్ ఇస్తామని హామిని అమలు చేస్తామని బిర్లా మందిర్, దర్గాలో ప్రమాణం చేశారు. గృహజ్యోతి కింద 200 యూనిట్లు ఉచితంగా ఇస్తాం, ఇళ్ళులేని వారికి ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం,. ఇళ్ళస్థలాలు వుంటే ఐదులక్షలు నగదు ఇస్తాం. ఉద్యమకారులకు 250 చదరపు గజాల భూమి, యువ వికాసం కింద ఐదులక్షల విద్యాభరోసా మండలానికి ఒక ఇంటర్‌నేషనల్‌స్కూల్ చేయూత పథకం కింద నాలుగు వేల నగదు పెన్షన్ ఇస్తామని ఆయన తెలిపారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక, మల్లికార్జుఖార్గే, రేవంత్‌రెడ్డి, భట్టీ విక్రమార్క ఆరు గ్యారెంటీలను మొదటి క్యాబినెట్‌లో చట్టబద్దత తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని వాటిని అమలుచేస్తామని దేవుడి ముందు ప్రమాణం చేస్తూ ప్రకటించారు.

## పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త:** పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఆయా నియోజవర్గాల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్లను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌తోపాటు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి జిల్లాలోని 15 నియోజకవర్గాలలో 369 సెక్టార్‌లలో రూట్ అధికారులను నియమించినట్లు జిల్లాలో 4119పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు, పలుపోలింగ్ కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా 312 అభ్యర్థులు పోటీలోఉన్నారని, సిబ్బంది కొరత లేకుండా అదనంగా 20శాతం మందిని నియమించినట్లు, పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భం గా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, డిప్యూటీఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి, మల కోపేట, కార్వాన్, బహుదూర్‌పుర, సికింద్రాబాద్, సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాలలో సంబంధించిన డిఆర్‌సి సెంటర్‌లను పరిశీలించారు.

## యెండల లక్ష్మీనారాయణపై దాడిని ఖండించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త:** బాన్సువాడ క్యాంపు కార్యాల యంలో నిద్రిస్తున్న యెండల లక్ష్మీనారాయణతో పాటు బిజెపి కార్యకర్తలపై బిఆర్ఎస్ గుండాల దాడి చేయడాన్ని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఖండించారు. కార్యాలయాన్ని విధ్వంసం చేయడంతో పాటు లక్ష్మీనారాయణ డ్రైవర్‌పై భౌతిక దాడులు దిగడం హేయనీయమని కిషన్‌రెడ్డి అన్నారు. పది సంవత్సరాల పాలనలో చెప్పుకునేలా చేసిందేమి లేకపోవ డంతో ప్రజలు కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను నమ్మకపోవడంతో ఆ పార్టీలో అసహనం పెరిగిపోయిందన్నారు. బాన్సువాడ బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని డికె అరుణ పేర్కొన్నారు.

## క్యూలైన్ తెలుసుకునేందుకు పోల్ క్యూ రూట్ యాప్

**హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లాలో మొట్టమొదటి సారిగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసే క్యూలైన్ వివరాలు తెలుసుకునేందుకు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ వినూత్న చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రతి ఒక్కరు ఓటు వేయాలనే ఉద్దేశ్యంతో పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ తెలుసుకునేందుకు పోల్ క్యూ రూట్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. జిహెచ్ఎంసి వెబ్‌సైట్, మైజిహెచ్ఎంసి యాప్‌లలో పోల్ క్యూ రూట్‌యాప్‌ను ఆక్టివేట్ చేసుకోవాలన్నారు. ఈయాప్‌లో నియోజవకర్గం పేరు, పోలింగ్ స్టేషన్ పేరు, నమోదు చేస్తే వివరాలు క్యూ పరిస్థితి తెలుసుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. ఓటుహక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ యాప్‌ను రూపొందించారు. ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతిఒక్కరు పోలింగ్‌రోజునఓటు వేయాలన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన కెటిఆర్‌పై చర్యతీసుకోండి

**తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్‌పై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు**

**హైదరాబాద్, నవంబర్29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు దీక్షా దివస్ జరుపుకోవాలని పిలుపు ఇచ్చి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ మల్లు రవి సంయుక్తంగా ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఒక టివిలో ప్రసారమైన వీడియోను కూడా ఆయన ఫిర్యాదులో జతపరిచారు. బిఆర్ఎస్ పార్టీ ఆయన పిలుపుపై రక్తదాన శిబిరంకూడా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 144 సెక్షన్ ఉండగా ఎలా తెలంగాణభవనలో రక్తదానం జరుపుతారని ప్రశ్నించారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సరిహద్దులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి గురువారం ఓటు వేసేందుకు వచ్చే వారిని నియంత్రిస్తున్నారని భారత ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య స్థానికులు అటు ఇటు సంచరిస్తారని వారు ఆంధ్రకు పనిరీత్యా వెళ్ళారని ఓటు వేసేందుకు రాకుండా ఆంక్షలు పెట్టారని ఆయనఅన్నారు. పేడ్ న్యూస్ విషయంలో అధికార పార్టీకి చెందినదిగా భావించబడే ఓ పత్రికపై (వార్తకాదు) కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేశారు.

## స్మితా సబర్వాల్‌కు ఇరిగేషన్, శాంతికుమారికి అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు నీటిపారుదల శాఖ బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు విడుదల చేశారు. నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ శాఖకు కార్యదర్శిగా స్మితా సబర్వాల్‌ను పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్ఏసీ) ప్రభుత్వం నియమించింది. దీంతో పాటు, పునరావాసం, భూ సేకరణ విభాగ డైరక్టర్ బాధ్యతలు కూడా ఆమెకు అప్పగించింది. మరోవైపు రజత్‌కుమార్ పర్యవేక్షించే అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖల బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ నూతన కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. కేంద్ర జల సంఘంలో డిజైన్స్ సీఈ (వాయువ్య, దక్షిణ మండలం) అనిల్ జైన్‌ను చైర్మన్‌గాను, జె చంద్రశేఖర్ అయ్యర్, నవీన్ కుమార్, ఎస్కే సిబల్‌ను సభ్యులుగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు విడుదల చేసింది.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ బదలీ

**హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్యపై వేటుపడింది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు కమిషనర్‌ను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8న బెల్లంపల్లి జరిగిన సిఎం కెసిఆర్ ఆశీర్వాద సభకు ఎన్నికల నిబంధనల ఉల్లంఘిస్తూ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఏర్పాట్లు చేశారు. దీంతో అధికారులు స్పందించారు. ఆయనపై జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి చర్యలు తీసుకున్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను బెల్లంపల్లి నుంచి బదిలీ చేశారు. హైదరాబాద్ పరిపాలన కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మున్సిపల్ కమిషనర్‌గా రెవెన్యూ అధికారి భుజంగంకు అదనపు బాధ్యతలను పూర్తిస్థాయిలో అప్పగించారన్నారు.

# పోలింగ్ కోసం 1000 బస్సులు అదనం

## ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆర్టీసి




**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఓటరు పల్లె బాట పట్టాడు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం జరుగనున్న నేపథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజలు కుటుంబ సభ్యులతో కలసి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు పయనమయ్యారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రాంతాల నుంచి ఉద్యోగ, ఉపాధి, విద్య, వ్యాపారాల నిమిత్తం లక్షలాది మంది ప్రజలు హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అయినప్పటికీ వీరందరికీ ఓటు హక్కు సొంతూళ్లలోనే ఉంది. గురువారం పోలింగ్ జరుగనుండటంతో ఒక రోజు ముందే ఓటు వేసేందుకు తమ స్వగ్రామాలకు బయలుదేరి వెళుతున్నారు. దీంతో నగరంలోని జూబ్లీ బస్టాండ్, ఎంజీబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఈ బస్టాండ్లు మాత్రమే కాకుండా నగరం శివారు ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంది. ముఖ్యంగా ఉప్పల్, పటాన్‌చెరు, ఎల్బీనగర్, కొంపల్లి, సుచిత్ర, బోయిన్‌పల్లి, అల్వాల్, ఆరాంఘర్ ప్రాంతాలలో బస్సులు, ప్రైవేట్ బస్సుల కోసం వేల సంఖ్యలో ప్రయాణికులు వేచి ఉంటున్నారు. ఆర్టీసీ బస్సులలో సీట్లు దొరకని వారు ఎలాగైనా సొంతూరికి చేరుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రైవేట్ బస్సులలో సైతం ప్రయాణిస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీని బట్టి అదనంగా బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతుండగా, బస్సులు లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎంజీబీఎస్ నుంచి ప్రతీ రోజూ 3500 బస్సులు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వెళుతుంటాయి. అయితే, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మరో వెయ్యి బస్సులను అదనంగా నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఎంజీబీఎస్‌లో ఉదయం నుంచి ప్రయాణికుల రద్దీ కొనసాగుతోందనీ, ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా ఉన్నారని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఇక సొంత కార్లు ఉన్న వారు సైతం గ్రామాలకు బయల్దేరి వెళ్లారు. ఒకేసారి అన్ని కార్లు రోడ్లపైకి రావడంతో నగరంలో ఆయా చోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. మరోవైపు, ఓటు హక్కు వినియోగించుకునేందుకు లక్షలాదిగా ప్రజలు పల్లె బాట పట్టడంతో నగరంలోని రోడ్లన్నీ బోసిపోయి నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సెలవులు ప్రకటించాయి. ప్రైవేట్ సంస్థల కార్యాలయాలు సైతం తప్పనిసరిగా సెలవు ప్రకటించాలనీ, లేదంటే చర్యలు ఉంటాయని ఎన్నికల సంఘం హెచ్చరించడంతో ఆమేరకు ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలు సెలవులు ప్రకటించడంతో ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సైతం తమ సొంతూళ్లకు పయనమయ్యారు.

## అందరూ ఓటు హక్కును వినియోగించుకోండి

### ఓటర్లకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్29:** తెలంగాణ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గవర్నర్ తమిళిసై సౌందరాజన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె తెలుగులోనే ఒక ప్రకటన విడుదల చేశారు. ఓటర్లందరికీ నమస్కారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అందరు ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నానని తెలిపారు. ఓటు వేయడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత ప్రాధాన్యత కలిగిన హక్కు అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మరీ మరీ కోరుతున్నాను అని గవర్నర్ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల పోస్టల్ బ్యాలట్ కేసు విచారణ ముగించిన హైకోర్టు

### దరఖాస్తు చేసుకున్న వారందరికీ అవకాశమిచ్చామన్న ఎన్నికల కమిషన్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడంపై హైకోర్టులో ఉపాధ్యాయ సంఘాలు వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించలేదంటూ ఉపాధ్యాయ సంఘాలు వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణను ముగించిందని సంఘాల నేతలు తెలెఇపారు. పోలింగ్ విధుల్లో ఉన్న ఉపాధ్యాయులందరికీ పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం ఇవ్వకపోవడంతో ఓటువేసే హక్కును కోల్పోతున్నామని ఉపాధ్యాయ సంఘాలు పిటిషన్‌లో పేర్కొన్నాయి. ఎన్నికల విధుల్లో ఉండి దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నెల 28 వరకు 1.75 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది వాదనలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం విచారణను ముగిస్తున్నట్టు నప్రకటించింది.

## డబ్బులు పంచుతూ దొరికిన ఎక్సైజ్ సిఐ సస్పెన్షన్

**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓ పార్టీకి చెందిన అభ్యర్థి పక్షాన డబ్బులు పంచుతూ దొరికిన ఎక్సైజ్ సిఐ అంజిత్ రావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈనెల 27న మేడ్చల్ జిల్లా చెంగిచెర్ల క్రాస్ రోడ్స్ వద్ద డబ్బులు పంచుతూ దొరికిన విషయం తెలిసిందే. మేడిపల్లిలోని ఓ హోటల్ నుంచి డబ్బు సంచులతో కారులో బయలుదేరిన సిఐని స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. ఆయన కారును తనిఖీ చేసిన సమయంలో ఓ గోనె సంచిలో నోట్ల కట్టలతో పాటు ఐడీ కార్డు కూడా బయటపడటంతో ఆగ్రహానికి గురైన స్థానికులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ఒక పార్టీ అభ్యర్థి పక్షాన డబ్బులు పంచడం ఏమిటనీ, ఇంత నీచానికి దిగజారుతావా అంటూ చేయి చేసుకున్నారు. కోడ్ అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ చేయడం నిబంధనలకు విరుద్ధం కాగా, ఏకంగా ప్రభుత్వ సిఐ హోదాలో ఉండి డబ్బు పంపిణీ చేస్తూ అడ్డంగా దొరికిపోవడం పట్ల ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణించారు. ఈ ఘటనపై విచారణ జరిపి ఎక్సైజ్ సిఐ అంజిత్ రావుపై సస్పెన్షన్ వేటు వేస్తూ వరంగల్ డివిజన్ ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.

## డాక్టర్ గోపీనాథ్‌పై మోపిన ఉపా కేసును ఎత్తివేయాలి

### సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ భారత్ బచావ్ జతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంఎస్ గోపీ నాథ్ మరియు వారి సహచరులు రమేష్, ఎల్లయ్యలపై అక్రమంగా నమోదు చేసిన ఉపా కేసును ఎత్తివేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. వారిపై ఉపా కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. బీజేపీ సర్కార్‌కు ప్రజాస్వామ్య, అభ్యుదయ వాదులపై అక్రమ కేసులు పెట్టి, వారిని వేధించడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. ఇటీవల ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు మరికొందరిపై రాష్ట్ర ప్రభుత్వం ఉపా చట్టం కింద కేసు నమోనదు చేయగా, తీవ్ర నిరసనలు పెల్లుఉకడంతో ఎత్తివేస్తున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారని తమ్మినేని గుర్తు చేశారు. భారత్ బచావో అనే జాతీయ సంస్థను డాక్టర్ గోపీనాథ్ ఏర్పాటు చేసి అప్రజాస్వామిక, నియంతృత్వ పార్టీలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనే దుగ్ధతోనే పేలుడు పదార్థాలు సరఫరాచేసేందుకు రూ. 10 లక్షలు తీసుకున్నారని తప్పుడు ఆరోపణలు చేశారని.. ఇది ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను అణచివేయడంలో భాగమేనన్నారు. తక్షణమే ఉపా చట్టాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామికవాదులంతా ఈ చర్యలను ఖండించాలని పౌరహక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

## బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధిగా బండారు విజయలక్ష్మి



**హైదరాబాద్, నవంబరు 29 ప్రభాతవార్త:** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె, బిజెపి నాయకురాలు బండారు విజయలక్ష్మి ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై, నీటి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు వివరించారు. కాగా బండారు విజయలక్ష్మి ముషీరాబాద్ బిజెపి టికెట్ వస్తుందన్న ఆశించి, చివరకు పూస రాజుకు టికెట్ ఖరారు కావడంతో కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా ఉంటూ ఎన్నికల ప్రచారానికి కూడా దూరం ఉంటూ వస్తున్నారు. చివరకు పార్టీ రాష్ట్ర నాయకత్వంలో రాష్ట్ర స్థాయిలో పదవిని కట్టబెట్టి బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలియవచ్చింది.

## పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య

**వికారాబాద్,నవంబర్ 29, ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. సీఐ టంగుటూరు శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొంపల్లి సమీపంలో గల పాలిటెక్నిక్ కళాశాలలో హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన రాజు (20) ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం కళాశాలలో ఓ గదిలో రాజు ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ఇవ్వడంతో ఎక్కువ మంది విద్యార్థులు వారి వారి ఇండ్లకు వెళ్లగా, అధ్యాపకులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉండడంతో కళాశాలలో కొంత మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. దీంతో బుధవారం సాయంత్రం పాలిటె క్నిక్ కళాశాలలో వంట చేసే వ్యక్తి గదిలోకి వెళ్లి చూడగా రాజు ఫ్యాన్ కు వేలాడుతూ కన్పించాడు. వెంటనే కళాశాల ప్రిన్సిపల్ సంగమేశ్వర్ కు సమాచారం అందించడంతో, ప్రిన్సిపల్ స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కిందకు దించి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియాల్సి ఉందని, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

## ఢిల్లీ సిఎస్‌గా నరేష్‌కుమార్ పదవీ కాలం ఆరునెలలు పొడిగింపునకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

### కేంద్రం వాదనలకు సుప్రీం అనుమతి

**హైదరాబాద్, నవంబరు 28 , ప్రభాతవార్త :** ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేషకుమార్ పదవీ కాలం 6 నెలల పాటు పొడిగింపుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ నేతృంత్వంలోని ధర్మాసనం బుధవారం ఉత్పర్వులు జారీ చేసింది. ఈ నెల 30 న పదవీ విరమణ చేయనున్న సిఎస్ నరేష్‌కుమార్ పదవీ కాలాన్ని పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని సవాల్ చేస్తూ అమ్ ఆద్మీ పార్టీ (ఆప్ ) దాఖలు చేసిన పిటిషన్‌ను సిజె డివై చంద్రచూడ్, జస్టిస్ జె పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మరోమారు విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎఎం సింఘ్వీ వాదించారు. ఢిల్లీ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ (ఎస్‌జి ) తుషార్ మెహతా వాదనలు వినిపించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన రాజధాని ఢిల్లీ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ నియామకానికి సంబంధించిన అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఉన్నాయని తుషార్ మెహతా కోర్టుకు నివేదించారు. ఢిల్లీ ప్రభుత్వ పరిధిలోకి రాని పోలీస్, భూములు ఉత్తర్వులను చూసే అధికారాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉన్నాయని విన్నవించారు. రాజ్యాంగం నిర్దేశించిన అధికారాలను ఉల్లంఘించడం లేదని తెలిపారు. వాదనలు విన్న త్రిసభ్య ధర్మాసనం సిఎస్ పదవీ కాలం పొడిగింపుకు అంగీకరించింది. మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా సిఎస్ పదవీకాలాన్ని పొడిగించేందుకు కేంద్రానికి ఉన్న అధికారాలను వివరించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్29:** దీక్షా దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని బుధవారం ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. కాగా,అంతకు ముందు బిఆర్ఎస్ భవన్‌కు చేరుకున్న కెటిఆర్‌కు తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ చేపట్టవద్దని ఎన్నికల స్క్వాడ్ అభ్యంతరం తెలిపింది. ప్రచారం గడువు ముగిసినందున పార్టీ కార్యాలయాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని సూచించింది. అయితే దీక్షా దివస్ ఎన్నికల కార్యక్రమం కాదని బిఆర్ఎస్ నేతలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహిస్తామని తెలుపడంతో అందుకు ఎన్నికల అధికారులు అంగీకరించారు. దీంతో పెద్ద ఎత్తున కెటిఆర్‌తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు రక్తదానం చేశారు.

## కొత్త సిమ్ కార్డు కావాలంటే కొత్త నిబంధనలు పాటించాల్సిందే

### డిసెంబర్ 1 నుంచి అమలు

### విక్రయదారుల రిజిస్ట్రేషన్‌కు నేడే ఆఖరు

### ఉల్లంఘిస్తే రూ. 10 లక్షలు, జైలు శిక్ష

**హైదరాబాద్, నవంబరు 28 , ప్రభాతవార్త :** ఆన్‌లైన్ స్కాంలు, సైబర్ నేరాలను అదుపు చేసేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ్స శాఖ కొన్ని కఠిన నిబంధనలను తీసుకువచ్చింది. సిమ్ కార్డులు వల్ల సైబర్ పెరిగిపోతున్నాయని గుర్తించి వాటి విక్రయం, కొనుగోలులో నిబంధనలను కఠినతరం చేసింది. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. అందువల్ల కొత్తసిమ్ కార్డులు కొనడం, విక్రయించడం ఇక సులువు కాదు.కొత్త సిమ్ కార్డు విక్రయదారులు లేదా డీలర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి. వెరిఫికేషన్ తప్పనిసరి. విక్రయించిన సిమ్ కార్డుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుంది. పోలీస్ ధృవీకరణ బాధ్యత కూడా టెలికాం ఆపరేటర్లే తీసుకోవాలి. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 10 లక్షలు వరకు జరిమానా ఉంటుంది. సిమ్ కార్డులు కొనుగోలు చేయాలంటే ఆధార్, ఇతర గుర్తింపు కార్డులు కచ్చితంగా ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే సిమ్ కార్డుల జారి జరగదు. కొత్త నిబంధనల ప్రకారం పరిమిత సంఖ్యలో మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సాధారణ వినియోగదారులు గరిష్టంగా 9 సిమ్ కార్డులు పొందవచ్చు. సిమ్ కార్డుల డియాక్టివేషన్‌కు 90 రోజుల వ్యవధి ఉంటుంది. ఆ తర్వాతనే వేరే వారికి సిమ్ కార్డు కేటాయింపు జరుగుతుంది. విక్రయదారులు, డీలర్లకు రిజిస్ట్రేషన్ గడువు నవంబరు 30గా టెలికామ్ శాఖ ప్రకటించింది.

## బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

### రాష్ట్రానికి మరో రెండు రోజుల వర్ష సూచన

### నిజామాబాద్‌లో రాళ్ల వర్షం

### లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఆగ్నేయ బంగాళాఖాతం, దాన్ని ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలోని అల్పపీడనం క్రమంగా వాయుగుండంగా మారుతోంది. మరోపక్క బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. నిజామాబాద్‌లో అయితే ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన పడింది. ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా వెళుతూ, ఆగ్నేయ బంగాళాఖాతం వైపు విస్తరిస్తోందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం నాటికి ఇది మరింత బలపడి నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా మిచౌంగ్ తుపానుగా పరిణమించనున్నట్లు అధికారులు వివరించారు. ఈ నెల 29 నుండి డిసెంబరు 1వ తేదీ మధ్య తుపాను ప్రభావం దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలపై ఉంటుంది, కొన్ని చోట్ల భారీ నుండి అది భారీ వర్షాలు కూడా కురిసే వీలుందని హెచ్చరించారు. అదేవిధంగా గురువారం దక్షిణ అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఉన్న అండమాన్, నికోబార్ దీవుల మీదుగా గంటకు 25 నుండి 35 కిలోమీటర్ల నుండి 45 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. డిసెంబరు 1వ తేదీ నాటికి బంగాళాఖాతంలో గంటలకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతోను, 2వ తేదీన 50 నుండి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. కాగా తెలంగాణలో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సైతం అప్రమత్తమయ్యారు. వర్షాల వల్ల నగరంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ప్రధానంగా ఈ నెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఉన్నందున వర్షం వల్ల ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాగా గడచిన 24 గంటలోలన రాష్ట్రంలోని నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, మెదక్ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్‌లో అత్యధికంగా వర్షపాతం రికార్డయింది. నిజామాబాద్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షం పడింది. నిజామాబాద్ కేంద్రంలో వడగండ్ల వర్షం తో పాటు, తీవ్ర గాలి దుమారం లేవడంతో నగరం అల్లకల్లోలంగా మారింది. 45 నిముషాల పాటు ఎడతెరిపి లేకుండా ఏకుండపోతగా రాళ్ల వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రహదార్లపై చెట్లు కూలడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సగటున 20.4 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 11 మిల్లీ మీటర్లు, కామారెడ్డిలో 16 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 21.7 మిల్లీ మీటర్లు, మెదక్‌లో 20.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

## దేశంలో కరోనా తాజా కేసులు-79

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 79కసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,886కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,297 మంది కోలుకోగా 291 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,298కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.

# ముమ్మరంగా వరి కోతలు

### యంత్రాలు, కూలీలకు పెరిగిన డిమాండ్

### ఇతర రాష్ట్రాల నుండి తెప్పిస్తున్న హార్వెస్టర్లు

### భారీగా పెంచేసిన కూలీ రేట్లు, యంత్రాల అద్దె

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సీజన్ వరి కోతలు జోరందుకున్నాయి. ఈ వరి కోతలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతుండడంతో కూలీలు, యంత్రాలకు డిమాండ్ పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో అన్ని పంటల కంటే 130.37 శాతంతో వరి అగ్రస్థానంలో నిలిచింది. వరి సాధారణ విస్తీర్ణం 49.98 లక్షల ఎకరాలకు గాను 65 లక్షల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. తద్వారా 1.40 కోట్ల టన్నుల వరకూ ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మరోపక్క రాష్ట్రంలలో వరి చేలు అన్నీ ఒకేసారి కోత దశకు చేరడంతో కూలీల కొరత, వరి కోత యంత్రాలకు గిరాకీ పెరిగింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ వరి కోతలు కోయడానికి కూలీలు దొకడం లేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు 500 రూపాయల నుండి 800 రూపా యల వరకూ అడుగుతున్నారు. మనుషులతో పంటను కోయిస్తే కూలి ఖర్చు పెరగడంతో పాటు, ఎక్కువ సమయం పడుతుండడంతో రైతులు ఎక్కువగా హార్వెస్టర్లపైనే ఆధారపడుతున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచ తప్పడం లేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు. కోతలు దాదాపు ఒకే సమయంలోమొదలై సుమారు 20 రోజుల వరకూ కొనసాగుతాయి. వరి కోతలు షురూ కావడంతో వరి హార్వెస్టర్లకు భారీగా డిమాండ్ పెరిగింది. గతంతో పోల్చితే హార్వెస్టర్ల యజమానులు వాటి అద్దె ధరలను భారీ పెంచారు. ఈ ఏడాది కురిసిన అత్యధిక వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లడంతో అనేక చోట్ల కోతకు సిద్ధంగా ఉన్న పంట పొలాల్లో వరి కోత యంత్రాలు దిగబడుతుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫోర్ వీలర్, చైన్ మిషన్‌లకు గిరాకీ పెరిగింది. సాధారణంగా కోత దశలో ఉన్న పంట పొలాలు పొడిగా ఉంటే హార్వెస్టర్‌కు గంటకు 2,200 రూపాయల లెక్కన ఎకరా విస్తీర్ణాన్ని దాదాపు 1.20 గంటల్లో కోస్తున్నాయి. అదే బురద మయంగా ఉన్న తడి పొలాల్లో చైన్ మిషన్ ట్రాక్ మిషన్, ఫోర్ వీలర్ సాయంతో గంటకు సుమారు 3,500 రూపాయల లెక్కన ఎకరా విస్తీర్ణాన్ని దాదాపు 1.30 గంటల సమయానికి పైగా నూర్పిడి జరుగుతోంది. కర్నాటక, మహారాష్ట్ర, తమిళ నాడు, పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వరి కోతలకు హార్వెస్టర్లను తెప్పిస్తూ వరి కోతలు జరుపుతున్నారు. దీంతో గత ఏడాది కంటే పెంచి రేట్లు వసూలు చేస్తున్నారు. బురదతో కూడిన భూముల్లో గంటకు 3,500 రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ అవకాశాన్ని బట్టి వరి కోత యంత్రాలకు అద్దె తీసుకుంటున్నారు. గత ఏడాది 2,600 రూపాయల నుండి 2,800 రూపాయల వరకూ వరి కోత యంత్రానికి వసూలు చేశారు. అలాగే బురద లేని భూముల్లో గత ఏడాది గంటకు 1,700 రూపాయల నుండి 1,800 రూపాయలు ఉండేది. ప్రస్తుతం గంటకు 2,100 రూపాయల నుండి 2,700 రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు.



## విద్యుత్‌పై అదనపు చార్జీల అధికారం రాష్ట్రాలకు లేదు

### పన్నులు, రుసుములు, సెస్‌ల పేరుతో భారం మోపొద్దు

### మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** విద్యుత్‌ఉత్పత్తి, అంతరాష్ట్ర సరఫరాల విషయమై అదనపు చార్జీలు విధించే అధికారం రాష్ట్రాలకే లేదని కేంద్రంస్పష్టంచేసింది. ఇది థర్మల్, పవన, జల, సోలార్ తదితర వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ సరఫరాలపై వర్తి స్తుందని కేంద్ర విద్యుత్‌మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు తెలిపింది. కొన్ని రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తి సరఫరా చేసే విషయంలో నీటి పన్ను, సెస్ తదితర కింద అదనపు చార్జీలను వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని, ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. థర్మల్, పునరుత్పాదక లేదా జల వంటి వేటి ద్వారా అయినా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను వినియోగదారులకు సరఫరా చేసే విషయంతో పాటు, అంతరాష్ట్ర సరఫరాలపై కొన్ని రాష్ట్రాలు అదనపు చార్జీలు, సెస్‌లు, పన్ను లు, రుసుముల ముసుగులో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నా యని, ఇది ఎంత మాత్రం ఆమో దయోగ్యం కాదని పేర్కొంది. వీటికి సంబంధించి విద్యుత్ కొనుగోలు విషయమై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా మార్గదర్శ కాలను విడు దల చేసింది. ఏదైనా పన్నులు, సుంకాలు, సెస్‌లు, చార్జీలు వంటివి అన్ని కలుపుకొనే వాటిని రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలకు విద్యుత్‌ను సరఫరా చేస్తాయని తేల్చిచెప్పింది. రాజ్యాంగ నిబంధనలను ఉటంకిస్తూ పన్నులు, సుంకాలు విధించే అధికారం ప్రత్యేకంగా షెడ్యూల్‌లో పేర్కొనబడిందని మంత్రిత్వ శాఖ ఎత్తిచూపింది. రాష్ట్రాల ద్వారా పన్నులు, సుంకాలు విధించే అధికారాలు కేంద్రానికే ఉంటుందని వివరించింది. అయితే ఇదే సమయంలో విద్యుత్ వినియోగం లేదా అమ్మకంపై పన్నులు విధించేందుకు రాష్ట్రాలకు అధికారం ఇస్తుందని తెలియచేసింది. అయితే విద్యుత్ ఉత్పత్తి పేరుతో ఎలాంటి పన్నులు, సుంకాలు మాత్రం విధించే అధికారం ఉండదని రాజ్యాంగంలోని షెడ్యూల్‌లో స్పష్టంగా ఉందని పేర్కొంది. అదేవిధంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 286 ప్రకారం రాష్ట్రాలకు వెలుపల సరఫరా జరిగే వస్తువులు లేదా సేవలు లేదా ఈ రెంటిపై ఎలాంటి పన్నులు, సుంకాలు విధించ కుండా రాష్ట్రాలను స్పష్టంగా నిషేధిస్తుందని తెలిపింది. అయితే ఆర్టికల్ 287, 288 ప్రకారం విద్యుత్ వినియోగంలేదా అమ్మకాలపై పన్నులు విధించడాన్ని నిషేధిస్తుందని మార్గదర్శకాల్లో వెల్లడించింది.

## ఆర్‌జీయూకేటీకి గ్రీన్ యూనివర్సిటీ అవార్డు

### అవార్డు రావడానికి కారణమైన అందరిని ప్రశంసించిన వీసీ వెంకటరమణ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బాసరలో గల ప్రతిష్టాత్మకమైన రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యా లయం సీవోపీ28 గ్రీన్ యూనివర్సిటీ అవార్డు-2023కి ఎంపిక చేయబడింది. సీవోపీ 28 గ్రీన్ యూనివర్సిటీ అవార్డుల జ్యూరీ ఆర్‌జీయూకేటీని గుర్తించి ప్రశంసించిందని యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ అవార్డును పొందడం వెనుకాల యూనివర్సిటీ స్థిరమైన అభ్యాసాలకు సమగ్ర నిబద్ధతకు, పర్యావరణాన్ని రక్షించడానికి, పర్యావరణ విలువలను పెంపొందించడానికి, స్థిరమైన పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన క్యాంపస్ వాతావరణాన్ని సృష్టించడానికి మరియు పెంపొందించడానికి అంకితభావాన్ని గుర్తించారని పేర్కొన్నారు. అవార్డును పొందడంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరియు అధ్యాపక సిబ్బందిలో ఉన్నటువంటి పర్యావరణ సుస్థిరతను పెంపొందించాలనే అసాధారణమైన ప్రయత్నం అచంచలమైందని, అద్భుతమైందన్నారు. యూనివర్సిటీకి గౌరవప్రదమైన హరిత విశ్వవిద్యాలయ పురస్కారం-2023 కోసం ఈ అవార్డుకు సంబంధించిన జ్యూరీ ద్వారా విశ్వవిద్యాలయం అర్హతలను బట్టి సిఫారసు చేసిందని అధికారులు తెలిపారు. యూనివర్సిటీ అవార్డును పొందిన సందర్భంగా ఆర్‌జీయూకేటీ వీసీ ప్రొఫెసర్ వి వెంకటరమణ అవార్డును పొందడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. ఈ అవార్డును డిసెంబర్ 1న దుబాయ్ యూఏఈలోని మొబిలిటీ పెవిలియన్ గ్రీన్ జోన్ ఎక్స్‌పో సిటీలోని గ్రీనింగ్ ఎడ్యుకేషన్ హబ్‌లోని ఫోర్జన్ రూమ్‌లో అవార్డును అందజేయనున్నారు.

## భార్యాభర్తల గొడవతో బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం ఢిల్లీకి!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** స్విట్జర్లాండ్ నుంచి బ్యాంకాక్ బయలుదేరిన లుఫ్తాన్సా విమానాన్ని బుధవారం ఉదయం దారి మళ్లించారు. దాంతో అది ఢిల్లీ లోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. ఇద్దరు ప్రయాణికుల అభ్యంతరకర ప్రవర్తనే ఈ పరిస్థితికి దారి తీసిందని సమాచారం. భార్యభర్తల మధ్య గొడవ కారణంగా విమానాన్ని దారి మళ్లించారు. అయితే వారి గొడవకు కారణం మాత్రం తెలియరాలేదు అని విమానాశ్రయ సిబ్బందిని ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడించాయి. మొదట తన భర్త ప్రవర్తన గురించి భార్య పైలట్‌కు ఫిర్యాదు చేసింది. భర్త తనను బెదిరిస్తున్నాడని, సిబ్బంది జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ గొడవ గురించి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు వెల్లడించిన పైలట్లు ఢిల్లీలో ల్యాండింగ్‌కు అనుమతి కోరారు. ల్యాండింగ్ అనంతరం వారిని విమానం నుంచి దింపేశారు. టెర్మినల్ ఏరియా వద్ద వారితో అధికారులు మాట్లాడారని తెలుస్తోంది. ఆ తర్వాత కొద్దిసేపటికే విమానం టేకాఫ్ అయింది. ఇదిలా ఉంటే మొదట ఆ విమానం పాకిస్థాన్‌లో దిగాల్సి ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల ఆ ప్రయత్నం అమలుకాలేదు. ఇటీవల కాలంలో విమానంలోని సిబ్బంది, తోటి ప్రయాణికులతో కొందరు అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. కొద్దిరోజుల క్రితం ఈజిప్టు నుంచి ఢిల్లీ బయల్దేరిన విమానంలోని సీట్లను ఒక ప్రయాణికుటు ధ్వంసం చేశాడు. అంతేగాకుండా తోటి ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించాడు. విమానం ఢిల్లీలో దిగిన తర్వాత అతడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు.

## అమెరికా ఆసుపత్రులపై సైబర్ దాడులు

### వైద్యసేవలకు తీవ్ర అంతరాయం



**వాషింగ్టన్, నవంబర్29:** అమెరికాలో సైబర్ నేరగాళ్లు థ్యాంక్స్‌గివింగ్ సెలవు రోజున రెచ్చిపోయారు. పలు రాష్ట్రాల్లోని ఆసుపత్రులపై సైబర్ దాడులకు పాల్పడ్డారు. వెబ్‌సైట్‌లను హ్యాక్ చేయడంతో అత్యవసర వైద్య సేవలు, ఇతర సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. టెక్సాస్, న్యూజెర్సీ, న్యూమెక్సికో, ఓక్లహోమాల్లోని 30 ఆసుపత్రుల్లో అర్డెంట్ హెల్త్ సంస్థ వైద్య సేవలను అందచేస్తోంది. ఈ సంస్థ సేవలు కొనసాగిస్తోన్న ఆసుపత్రుల్లోని మెడికల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్ సోమవారం హ్యాకింగ్‌కు గురైంది. ఈ నేపథ్యంలో క్లినికల్, ఫైనాన్షియల్ ఆపరేషన్స్ నిలిచిపోయాయి. అలాగే, అత్యవసర విభాగాల్లోని రోగులను వేరే ఆసుపత్రులకు తరలించారు. సైబర్ దాడులపై స్పందించిన ఆర్డెంట్. సాఫ్ట్‌వేర్ సేవల్ని పునరుద్ధరించడానికి తమ సాంకేతిక నిపుణులు ప్రయత్నిస్తున్నారని పేర్కొంది. అప్పటి వరకు సాధారణ వైద్యసేవలు కొనసాగుతాయని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎమర్జెన్సీ వార్డుల్లోని రోగులకు మాత్రం ఇతర ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపింది. అత్యవసర పరిస్థితి లేని సర్జరీలను వాయిదా వేసినట్లు ప్రకటించింది. అయితే సైబర్ దాడిలో ఎలాంటి సమాచారం చోరీకి గురైందో ఇప్పుడే చెప్పలేమని, దీన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ వెల్లడించింది. కొన్ని అత్యవసర, ఎంపిక ప్రక్రియలను రీషెడ్యూల్ చేస్తున్నాం. సాఫ్ట్‌వేర్ వ్యవస్థను పునరుద్ధరించే వరకూ కొంతమంది అత్యవసర రోగులకు ఇతర ఏరియా ఆసుపత్రులకు మళ్లిస్తున్నాం. ఆర్డెంట్ హెల్త్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఓక్లహోమా లోని హిల్‌క్రెస్ట్ హెల్త్‌కేర్, న్యూమెక్సికోలోని లవ్‌లేస్ హెల్త్, టెక్సాస్‌లోని యుటి హెల్త్‌లు సైబర్ దాడులకు ప్రభావితమైన వాటిలో ఉన్నాయి. రోగుల ఆరోగ్య సంరక్షణ రికార్డులను ట్రాక్ చేసే కంప్యూటర్ ప్రోగ్రామ్‌లను సైబర్ దాడి ప్రభావితం చేసిందని హాస్పిటల్ అధికారులు చెప్పారు. ఈ దాడి తమ నెట్‌వర్క్‌ను ఆఫ్‌లైన్ లోకి తీసుకువెళ్లిందని ఆర్డెంట్ తన ప్రకటనలో తెలిపింది. దీనిపై థర్డ్ పార్టీ ఫోరెన్సిక్, ఇంటెలిజెన్స్, దర్యాప్తు అధికారులకు నివేదించినట్లు కంపెనీ పేర్కొంది. హెల్త్‌కేర్ ప్రొవైడర్ల కార్యకలాపాలకు అంతరాయం కలిగించే రాన్‌సమ్‌వేర్ దాడులు అవుతున్నాయి. సైబర్ సెక్యూరిటి కంపెనీ ఎమ్సిసాఫ్ట్ నిపుణుడు బ్రెట్‌కాలో మాట్లాడుతూ ఈ ఏడాది అమెరికాలో కనీసం 35 దాడులు జరిగాయని చెప్పారు. డ్యూటీలో తక్కువ మంది భద్రతా సిబ్బంది ఉన్నారని హ్యాకర్లు విశ్వసించినప్పుడు సాధారణంగా సెలవు కాలాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## గుజరాత్ వెళ్లే రైలులో 90 మందిప్రయాణీకులకు అస్వస్థత

**అమ్మాదాబాద్, నవంబరు 29:** గుజరాత్ వైపు వస్తున్న రైలులో కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల 90 మందిప్రయాణీకులు అస్వస్థతకు గుంయ్యారు. ఈ ప్రయాణీకులు తమ ఆహారం ట్రైన్‌లో కాకుండా ప్రైవేటుగా కొనుగోలుచేసుకున్నారని, ఐఆర్‌సిటిసి కేటరింగ్ ఔట్‌లెట్‌లో కాదని అధికారులు వెల్లడించారు. పూణె రైల్వేస్టేషన్‌లో ఈ వార్త విన్న వెంటనే అధికారులు అప్రమత్తం అయి ప్రయాణీకులకు వైద్యసేవలందించారు. సుమారు 50 నిమిషాల తర్వాత రైలు తన గమ్యస్థానానికి బయలుదేరింది. భారత్ గౌరవ్ ్రైలును ఒక ధార్మిక కార్యక్రమం కోసం కొందరు ప్రైవేటుగా బుక్‌చేసుకున్నారు. గుజరాత్‌లోని పాలితానాప్రాంతం బృందం ఈ రైలును బుక్‌చేసుకుంది. అయితే ఈగ్రూప్‌లోని వ్యక్తులు ఆహారాన్ని ప్రైవేటుగా కొనుగోలుచేసుకున్నారు. ఈ ఆహారం సేవించిన వెంటనే వీరు అస్వస్థతకు లోనయినట్లు సోలాపూర్, పూణె స్టేషణ్లమధ్యలో ఫిర్యాదులుచేసారు. పొట్టనొప్పి, నీళ్లవిరేచనాలు, తలపోటు వంటివి హటాత్తుగా వచ్చినట్లు రైల్వే పౌరసంబంధాల అధికారి ధీరజ్ తెలిపారు. పూణె రైల్వేస్టేషన్‌లో వైదునయల బృందం అందరుప్ర యా ణీకులకు చికిత్సలు అందించింది. రైలులోనే వారికి చికితనసలు అందించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో చికిత్సలు అందించిన తర్వాత 50 నిమిషాలకు పూణెస్టేషన్‌నుంచి రైలు బయలుదేరిం దని, ప్రయాణీకుల ఆరోగ్యం నిలకడగా ఉందని పౌరసంబంధాల అధికారి తెలిపారు.

## మాకు సైలెంట్ ఓటింగ్, గెలుపుమాదే

### రేవంత్ 2 చోట్ల ఓటమి ఖాయం

### గోషామహల్‌లో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

### మీడియాతో కెటిఆర్ చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్29:** సైలెంట్ ఓటింగ్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని, మేమే గెలుస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. ములుగు, గోశామహాల్, హుజురాబాద్‌లో గెలుస్తున్నామని, ఖమ్మంలో కూడా కొన్ని గెలుస్తామన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు స్పందించారు. రాజాసింగ్‌ది లోద్ కమ్యూనిటీ, ఆ కమ్యూనిటీ వాళ్లు వచ్చి మాతో మాట్లాడారని, మార్వాడి కమ్యూనిటీ వాళ్లు కూడా వచ్చి మాట్లాడారని మద్దతు పలికారన్నారు. కాంగ్రెస్ ఆఫీస్‌లో తయారైన సర్వేలు చూస్తే పప్పులోఓ కాలేసినట్లేనని వ్యాఖ్యానించారు.

కొడంగల్‌లో బిఆర్ఎస్ గెలుస్తుందని, కామారెడ్డిలో కెసిఆర్ గెలుస్తున్నారని, రేవంత్‌రెడ్డి రెండు చోట్ల ఓడిపోతున్నారని తెలిపారు. చాలా ప్రాంతాల్లో బిజెపి,కాంగ్రెస్ పరస్పరం సహకరించుకుంటున్నా యని, రెండు పార్టీలు కుమ్మకయ్యారని, రాహుల్‌గాంధీ ఎందుకు గోషామహల్‌లో రాహుల్‌గాంధీ ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు.
కరీంనగర్,కోరుట్లలో రేవంత్ ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీ చేసిన ప్రచారమంతా పార్లమెంట్ ఎన్నికల కోసమేనని, హైదరాబాద్‌లో బిఆర్ఎస్ వేవ్ ఉందని తెలిపారు.
పొలిటికల్ టూరిస్టులు వస్తు పోతుంటారని, చివరి వరకు ఉండేది కెసిఆర్ మాత్రమేనని తెలిపారు. గులుగుడు గులుగుడే గుద్దుడు,గుద్దుడే అని, సైలెంటన ఓటు బ్యాంక్ బిఆర్ఎస్‌కే అనుకూలంగా ఉందన్నారు.

## కుకీజో తెగకు ప్రత్యేక యంత్రాంగం కావాలి

### మూడు కిలోమీటర్ల మేర లాంగ్‌మార్చ్




**ఇంపాల్, నవంబరు 29:** సరిహద్దు రాష్ట్రంఅయిన మణిపూర్‌లో వేలాదిమంది కుకీ జో ప్రజలు రోడ్లపైకి వచ్చి తమకు ప్రత్యేక పాలనా యంత్రాంగం కావాలని డిమాండ్‌చేసారు. చుర్‌చందాపూర్‌లో అందోళనకారులు జోయునైటెడ్ ఆధ్వర్యంలో వేలాది మంది రోడ్లపైకి వచ్చి బ్యానర్లు చేతపట్టి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంతేకాకుండా మూడు కిలోమీటర్లమేర లాంగ్ మార్చ్ నిర్వహించారు. లంకా పబ్లిక్‌గ్రౌండ్‌నుంచి డిసి కార్యాలయం వద్ద ఉన్న వాల్‌ఆఫ్ రిమెంబర్స్ వరకూ మార్చిని కొనసాగించారు. కుకీజో తెగ ప్రజలు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లోప్రత్యేక పాలన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడంలో కేంద్రం తాత్సారంచేస్తోందని వారు ఆరోపించారు. నిరసన అనంతరం మణిపూర్ పర్యటనకు వచ్చిన కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు, డిప్యూటీ కమిషనర్‌కు వినతపత్రాలు అందచేసారు. అయితే తమకు ఎలాంటి స్పందన రాలేదని వారు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మా తెగకు చెందిన ప్రజానీకానికి ప్రత్యేక యంత్రాంగం అనేది అత్యవసరమని, తమపై రోజురోజుకూ అత్యాచారాలు, అరాచకం పెరిగిపోతున్నదని వారు ఆక్రోశించారు. గడచిన మే 3వ తేదీనుంచి తమ తెగ ప్రజలపై మరింతగా దాడులు జరుగుతున్నాయని, ప్రత్యేకయంత్రాంగం ఏర్పా టయితేనే మైయిటీ తెగ ప్రజానీకం తమకు మంచి స్నేహితులుగా భావిస్తామని వారంటున్నారు. కాంగ్‌పోక్పి జిల్లాలో కూడా కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ కోటు ,మిజోరమ్ సరిహద్దులో ఉన్న ఫెర్జ్‌వాల్ జిల్లాలో కూడా భారీ ర్యాలీలునిర్వహించారు. టెంగ్‌నౌపాల్, సైకుల్; జెమ్‌ప్యూత్లాంగ్ జిల్లాల్లోకూడా ఇతే తరహా ర్యాలీలు కొనసాగాయి. అయితే నిరసనల కారణంగా చుర్‌చంద్‌పూర్, బిష్ణుపూర్; కాంగ్‌పోక్పి, ఇంపాల్ పశ్చిమ జిల్లాల్లో భారీ ఎత్తున రక్షణ చర్యలుచేపట్టారు. అయితే నాగాలు అత్యధికంగాఉన్న ఉక్రుల్ జిల్లాలో మాత్రం ర్యాలీని రద్దుచేసారు.

నాగా తెగ ప్రజలు అక్కడ కుకీజో తెగరాలీ కొనసాగించేందుకు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేసారు. సుమారుగా 180 మందివరకూ మణిపూర్ అల్లర్లలో చనిపోగా, వేలాదిగా ఇప్పటికీ నిరాశ్రయులయ్యారు. రాష్ట్రం లో రెండు జాతులమధ్య కొనసాగుతున్న వైరం అత్యంత హింసాత్మకంగా మారినసంగతితెలిసిందే.

## సీఎస్‌గా మరో ఐఏఎస్ అధికారి మీకు లేరా?

### కేంద్రం, ఎల్జీలకు సుప్రీం చురకలు



**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఢిల్లీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ పదవీకాలం మరో ఆరునెలలు పొడిగించాలన్న కేంద్రం నిర్ణయాన్ని సుప్రీం కోర్టు ఆమోదించడంతోపాటు కేంద్రానికి చురకలు కూడా వేసింది. ఢిల్లీప్రధాన కార్యదర్శిగా పనిచేసే అనుభవం ఉన్న మరో ఐఏఎస్ అధికారి మీకు లేరా, ప్రస్తుతం ఆయన సూపరాన్యుయేషన్‌లో ఉన్నారు. సూపరాన్యుయేట్‌చేసిన తర్వాత మళ్లీ తాజాగా ఉత్తర్వులు ఇవ్వండి అని కేంద్రానికి చురకలుచేసింది. ఢిల్లీప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ మరో 24 గంటల్లో రిటైర్ కానున్నారు. ఢిల్లీప్రభుత్వం సీఎస్ పదవీకాలం పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. ఢిల్లీ కేంద్రపాలితప్రాంతం అధికారుల బదలీలు, నియామకాలకు సంబంధించి కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌ను కూడా తీవ్రంగా వ్యతిరేకించిన కేజ్రీవాల్‌ప్రభుత్వం ఇపుడు ప్రధాన కార్యదర్శి పదవీకాలం పొడిగింపు కూడా తీవ్రంగా వ్యతిరేకించింది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న సుప్రీం బెంచ్ ఈ పిటిషన్‌ను విచారణచేస్తూ ఆరునెలల పొడిగింపు వల్ల చట్టాన్ని ఉల్లంఘించినట్లు భావించలేమని వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీప్రభుత్వంలోని అధికారుల బదలీలు, నియామకాలకు కేంద్రం అధికారాలున్నాయన్నా కేంద్ర వాదనను అంగీకరించిన సుప్రీం, ఇందుకుసంబంధించి ఢిల్లీ సీఎస్‌గా పనిచేసేందుకు మరో ఐఏఎస్ అధికారిలేరా మీకు అని ప్రశ్నించింది. కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై విచారణ జరుగుతున్నది. ఆర్డినెన్స్‌ను రివర్స్‌చేస్తూ ఉత్తర్వులు లేవన్న సుప్రీం ఆరునెలల పొడిగింపును అనుమతించింది. సీఎస్ నరేష్ కుమార్ పదవీకాలాన్ని మరో ఆరునెలలపాటు పొడిగించాలని కేంద్రం సిఫారసులుచేసింది. అయితే కేవలం ఒక్క వ్యక్తికే మీరు కట్టుబడి ఉన్నట్లుంది. అంతకుమించి మీకు మరో ఐఏఎస్ లేరా అని సుప్రీంప్రశ్నించింది. బెంచ్‌పై ఉన్న న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాలు కూడా ఉన్నారు. పొడిగింపునకు మీకున్న అధికారాలు చెప్పండి, అలాగే ఏ నిబంధనల ప్రకారం మీరు పొడిగింపును సిఫారసుచేస్తు న్నారన్న అంశం స్పష్టంచేయాలనికోరారు. గతవారం లోనే ఢిల్లీ ఎల్జీ వికె సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌లమధ్య అధికారుల బదలీలు, నియామకాలకు సంబంధించిన పెద్ద వివాదమే నడుస్తున్నది. ఇందుకు సంబంధించి ఎల్జీ, కేంద్రం సమిష్టిగా ప్యానెల్‌ఖ రూపొందించాలని, ఆ ప్యానెల్‌మీరే సిఫారసుచేయండి, ప్యానెల్‌నుంచే ఒక పేరును ఢిల్లీప్రభుత్వం పికప్‌చేస్తుందని సూచించారు. ఎట్టకేలకు ఆరునెలలపాటు పొడిగింపునకు అనుమ తిస్తూనే కేంద్రానికి సుప్రీం చురకలువేసింది.

## పౌరసత్వ సవరణ చట్టం అమలు ఎవ్వరూ ఆపలేరు

### కోల్‌కత్తా ర్యాలీలో హోం మంత్రి అమిత్‌షా



**కోల్‌కత్తా, నవంబరు 29:** కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణబిల్లును అమలుచేస్తుందని, ఎవ్వరూ ఆపలేరని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టంచేసారు. బిజెపిపరంగా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అమిత్‌షా బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శల దాడిచేసారు. బుజ్జగింపు రాజకీయాలు, సరిహద్దుల్లో చొరబాట్లు, అవినీతి, రాజకీయ హింస వంటివి రాష్ట్రంలోపెరిగిపోయాయని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛమైన ప్రభుత్వం రావాలనే కోరుతున్నారని అమిత్‌షా అన్నారు. బిజెపి లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని అమిత్‌షా రాష్ట్రంనుంచే ప్రారంభించారు. 2026లో బిజెపి మూడింట రెండొంతుల మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని ఇప్పటినుంచే అర్థం అవుతోందని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పనితీరు అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావంచూపుతుందని అందువల్లనే బిజెపి రాష్ట్రంలో విజయంపై తాను ధీమాగా ఉన్నట్లు తెలిపారు. వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ చట్టంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ బిల్లును వనయతిరేకిస్తున్నారని అయితే ఏ ఒక్కరూ ఈ చట్టం అమలును ఆపలేరని అన్నారు. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు వ్యతిరేకంగా ఉన్నాయని, అయినా కూడా అమలవుతుందని, ఇందుకు సంబంధించి కేంద్రం నియమనిబంధనలు రూపొందిస్తోందని అన్నారు. చారిత్రక ఎస్ప్లాండే వద్ద జరిగిన ర్యాలీలోప్రసంగించిన అమిత్‌షా తన ప్రసంగంలో పార్టీకేడర్‌ను లోక్‌సభ ఎన్నికలకు కార్యోన్ముఖులను చేయడానికేనని తేలింది. పార్టీకి 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 42 స్థానాల్లో 18స్థానాలను గెలిచిన సంగతి తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో మొత్తం అన్ని స్థానాలను గెలుచుకోగలమన్న ధీమాను వ్యక్తంచేసారు.

## ఐఆర్‌ఆర్ కేసు:బాబు ముందస్తు బెయిలుపై

## ఎపి హైకోర్టు విచారణ రేపటికి వాయిదా



**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంతంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు(ఐఆర్‌ఆర్) కేసులో రాష్ట్ర శాసనసభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బయిల్ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఐఆర్‌ఆర్‌లో మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగా యంటూ సిఐడి ఆరోపిస్తుంది.ఇందులో చంద్ర బాబును నిందితునిగా చేర్చింది.ఈ కేసులో ముందస్తు బెయిల్‌ను కోరుతూ చంద్రబాబు హై కోర్టును ఆశ్రయించారు.ఆయన తరపున ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయ వాది నాగముత్తు వాదనలు వినిపించారు.సిఐడి న్యాయవాదులు పూర్తి వాదనలు విన్పించాల్సి ఉంది. డిసెంబర్ 1కి హైకోర్టు ఈ కేసులో తదుపరి విచారణను వాయిదా వేసింది.ఇక అసైన్డ్ భూముల వ్యవహారంలో మాజీ మంత్రి పి,నారా యణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్,క్వాష్ పిటిసన్లపై విచారణను హైకోర్టు డిసెంబరు11కి విచారణను వాయిదా వేసింది.

**రుషికొండ తవ్వకాలపై విచారణ డిసెంబరు 27కి వాయిదా**

విశాఖపట్టణంలోని రుషికొండపైఅక్రమ తవ్వకాలు, భవన నిర్మాణాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. డిసెంబరు మొదటి వారంలో ఈ అభియోగాలపై కేంద్ర పర్యావరణ, అటవీశాఖ పంపిన బృందం పరిశీలిస్తుందని కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. దాంతో దుపరి విచారణనుబడిసెంబరు 27కి వాయిదా వేసింది.

**ఎయులో నిధుల దుర్వినియోగంపై దాఖలైన పిటిషన్ వాచారణ 8 వారాలకు వాయిదా**

ఎయులో నిధులదుర్వినియోగంపై హైకోర్టులో దాఖ లైన పిటిషన్‌విచారణ 8వారాలకు వాయిదా పడింది. ఈకేసులో మాజీ వైస్‌చాన్సలర్ తన పదవి కాలంలో పలుఅక్రమాలు చేసారని,నిధులు దుర్వి నియోగం చేసారనే ఆరోపణలతో ఒక పిటిషన్ దాఖ లైంది.ఈ పిటిషన్ విచారణ సందర్భంలో గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి తదుపరి విచారణను చేపడతామని హైకోర్టు స్పష్టం

## చింతమడకలో ఓటు హక్కును వినియోగించుకోనున్న సిఎం కెసిఆర్

### కొడంగల్‌లో రేవంత్, హైదరాబాద్‌లో కెటిఆర్, కవిత, సినీ సెలబ్రిటీస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 29:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. పలువురు రాజకీయ ప్రముఖులు,సినీ ప్రముఖులు ఓటు వేసేందుకు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఓటు మాత్రం చాలా కీలకం. ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడక గ్రామంలో తన ఓటు హక్కును గురువారంనాడు వినియోగించుకోనున్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్ దంపతులు హెలికాప్టర్‌లో గురువారం ఉదయం చింతమడకకు రానున్నారు. చింతమడకలో హెలిప్యాడ్‌ను మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా, సిద్ధిపేట భారత్‌నగర్ అంబిటస్ స్కూల్‌లో మంత్రి హరీశ్‌రావు దంపతులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, బిఎస్‌డిఏవి పబ్లిక్ స్కూల్‌లో ఎమ్మెల్సీ కవిత తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్‌నగర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో మహేశ్‌బాబు, నమ్రత, మంచు మోహన్‌బాబు, విష్ణు,లక్ష్మీ, మనోజ్, విజయదేవరకొండ, ఆనంద్ దేవరకొండ, శ్రీకాంత్, ఎఫ్ఎన్‌సీసీ: రాఘవేంద్రరావు, జీవిత,రాజశేఖర్, విశ్వక్‌సేన్, దగ్గుబాటి రాణా, సురేశ్‌బాబు, జూబ్లీహిల్స్ క్లబ్: చిరంజీవి, సురేఖ, రాంచరణ్,ఉపాసన,నితిన్, ఎమ్మెల్యే కాలనీ: రవితేజ, ఓబుల్‌రెడ్డి స్కూల్: జూనియర్ ఎన్టీఆర్,ప్రణతి, బిఎస్ఎన్ఎల్ సెంటర్: అల్లు అర్జున్, స్నేహారెడ్డి, అల్లు అరవింద్, అల్లు శిరీష్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్: నాగార్జున,అమల, నాగచైతన్య,అఃల్ ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## మణిపూర్ మిలిటెంట్‌గ్రూప్ యుఎన్ఎల్ఎఫ్ శాంతి ఒప్పందం

**ఇంపాల్, నవంబరు 29:** మణిపూర్‌లోని అత్యంత పురాతనమైన సాయుధ గ్రూపు



యుఎన్ఎల్ఎఫ్ రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలతో త్రైపాక్షిక శాంతి ఒప్పందం చేసుకుంది. హోంమంత్రి అమిత్‌షా ఒప్పందం చేసుకున్నట్లు ట్వీట్‌చేసారు. ముఖ్యమంత్రి ఎన్‌బీరేన్‌సింగ్ మాట్లాడుతూ ఇప్పటికే సాయుధ గ్రూపులతో చర్చలుజరుపుతున్నామనిచెప్పారు. అత్యంత పురాతనమైన చరిత్ర ఉన్న యుఎన్ఎల్ఎఫ్ ఆరుదశాబ్దాలుగా భారత ప్రభుత్వ దళాలపై పోరాటంచేస్తోంది. ప్రస్తుతం జరిగిన శాంతి ఒప్పందం వల్ల ప్రస్తుతం అండర్‌గ్రౌండ్‌లో ఉన్న నాయకులు ఆర్‌కె మేఘన్ స్వేచ్ఛాజీవనానికి పునాదులు వేసింది. యునైటెడ్ నేషనల్ లిబరేషన్‌ఫ్రంట్ సార్వభౌమ మణిపూర్ కావాలంటూ దశాబ్దాలుగా గెరిల్లా పోరు కొనసాగిస్తోంది. మణిపూర్‌లోయలో యుఎన్ఎల్ఎఫ్ తోపాటే పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వంటి ఇతర సంస్థలు కూడా స్వతంత్ర మణిపూర్ కావాలంటూ డిమాండ్‌చేస్తున్నాయి. స్వాతంత్ర్యానికి ముందున్న మణిపూర్ రాజ్యాన్ని భారత్‌లో విలీనంచేయడాన్ని ఈ రెండుగ్రూపులు అంగీకరించడంలేదు. సుదీర్ఘ కాలం తర్వాత చర్చలు జరిపిన మణిపూర్‌ప్రభుత్వంతో మిలిటెంట్‌గ్రూపులు సానుకూల వైఖరినిఅవలంభించారు. యుఎన్ఎల్ఎఫ్ కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ ప్రభుత్వాలతో శాంతి ఒప్పందంపై సంతకాలుచేసింది. దీనితో ఆరుదశాబ్దాలపాటు సాగిన సాయుధ పోరుకు ముగింపు పలికినట్లయింది.
ప్రధాని నరేంద్రమోడీ సమ్మిళిత అభివృద్ధి ఆకాంక్ష ఈ శాంతి ఒప్పందంతో నెరవేరినట్లయిందని హోం మంత్రి అమిత్‌షా ఈ సందర్భంగా వెల్లడించారు.

# వేలాది మంది మహిళలకు పురుడు పోసి..



పుట్టిన ఊరు వదిలి పక్కనే ఉన్న పట్టణానికి వెళ్లి పేరు సంపాదించుకునే వారు ఎందరో! కానీ దేశం కాని దేశంలో అడుగుపెట్టి ప్రత్యేక గుర్తింపు సంపాదించుకునే వారు అరుదుగా ఉంటారు. డాక్టర్ జులేఖా దౌద్ కూడా ఇదే కోవకు చెందుతారు. మహారాష్ట్రలో పుట్టి పెరిగిన ఆమె.. పుట్టుకతోనే ఎన్నో కష్టాల కోర్చారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లోనూ వైద్య విద్య అభ్యసించాలని సంకల్పించుకున్నారు. ఇలాంటి సవాళ్ల ప్రతికూలతల్ని ఎదిరించి అనుకున్నది సాధించడమే కాదు. దేశం కాని దేశంలో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అలాంటి స్థితి నుంచి వచ్చిన జులేఖా.. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ డాక్టర్లలో ఒకరిగా పేరుసంపాదించుకున్నారు. అంతేకాదు. తనిప్పుడు సుమారు మూడున్నర వేల కోట్ల అధిపతి కూడా!

ప్రస్తుతం 84 ఏళ్ల వయసులోనూ చురుగ్గా, ఓపిగ్గా రోగులకు వైద్య సేవలందిస్తోన్న జులేఖ స్ఫూర్తి గాథ ఎంతోమంది యువ వ్యాపారవేత్తలకు ఆదర్శం. జులేఖాది నిరుపే కుటుంబం. ఆమె తండ్రి సాదిక్ వలీ దినసరి కూలీ. నాగ్‌పూర్‌లో నిర్మాణ రంగం లో పనిచేసే ఆయనకు కూలీ డబ్బులు వస్తే కానీ ఆ రోజు వాళ్ల కడుపు నిండేది కాదు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల నడుమ పెరిగిన జులేఖా.. చదువుతోనే తన కుటుంబం స్థితిగతుల్ని మార్చాలని సంకల్పించుకున్నారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలోనే చదువు సాగించిన ఆమె.. తెలివైన విద్యార్థినిగా పేరు తెచ్చుకున్నారు.

**ఎడారి దేశంలో....** అయితే మెడిసిన్ చదవాలనేది జులేఖా చిన్ననాటి కోరిక. అనుకున్నట్లుగానే.. ఇంటర్ పూర్తి కాగానే తల కల నెరవేర్చుకున్నారామె. మహారాష్ట్రలోని ప్రభుత్వ మెడికల్ స్కూల్‌లో మెడిసిన్ సీటు సంపాదించిన ఆమె. గైనకాలజీ ప్రధాన సబ్జెక్టుగా కోర్సు పూర్తిచేశారు. ఆపై 1960లో తన తండ్రి సలహా మేరకు యూఎఈ వెళ్లిన జులేఖా.. అక్కడే డాక్టర్‌గా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. తద్వారా ఆ దేశంలో మెడిసిన్ ప్రాక్టిస్ చేసిన తొలి భారతీయ మహిళగా గుర్తింపు పొందారామె. నిజానికి యూఎఇలో ఇప్పుడున్నంత అభివృద్ధి జులేఖా ఆ దేశానికి వెళ్లినప్పుడు లేదు. ఆ సమయంలో ఈ దేశం ఒక ఎడారి ప్రాంతంగా ఉండేది. విద్యుత్ సదుపాయాలు, కనీస వైద్య సౌకర్యాలు కూడా అక్కడ లేవు. ఇక ఈ రంగంలో టెక్నాలజీ ఊసే అప్పటికి ఇంకా రాలేదు. అయితే ఇలాంటి ప్రతికూల పరిస్థితుల నడుమ పనిచేయడానికి ఎవరూ ఆసక్తి చూపరు. పైగా ప్రాక్టీస్ పూర్తికాగానే వైద్యాని ఒక ఆదాయ వనరుగా, వ్యాపారంగా మలచుకోవాలని చూస్తుంటారు చాలామంది. కానీ జులేఖా మాత్రం అలా ఆలోచించలేదు.ఎలాంటి వైద్య సదుపాయాలు లేకపోయినా.. ఉన్నంతలోనే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించదాలనుకున్నారామె.

**ఇంటింటికీ వెళ్లి...** ఈ ఆలోచనతోనే 1964లో షార్జాలో ఓ చిన్న క్లినిక్‌తో వైద్య సేవలందించడం ప్రారంభించారు జులేఖా. ఓ వైపు ఆస్పత్రుల కొరత ఉన్నా, తన వద్దకొచ్చే గర్భిణుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నా.. ఓపికతో వారికి సుఖ ప్రసవాలు చేసేవారామె. కొన్ని సందర్భాల్లో ఇంటింటికీ వెళ్లి మరీ సహజ ప్రసవాలూ చేసేవారు. అంతేకాదు.. గర్భిణుల్లో ప్రసవానికి సంబంధించిన ఒత్తిళ్లు, భయాల్ని పోగొట్టి.. వారిని సుఖ ప్రసవాలకు సిద్ధం చేయడంలో విజయవంతమయ్యారు. ఇలా వేలాది మంది మహిళలకు పురుడు పోసి పసి బిడ్డల్ని గుండెలకు హత్తుకున్నారు జులేఖా. ఆపై తన వైద్య సేవలు విస్తరించుకుంటూ పోయిన ఆమె. 1992లో షార్జాలో జులేఖా హాస్పిటల్స్‌ను నెలకొల్పారు. ఆపై దుబాయ్‌లో మరో ఆస్పత్రిని ప్రారంభించారు. వీటికి తోడు యూఎఇలో మూడు మెడికల్ సెంటర్లు, మూడు ఫార్మసీలు ప్రారంభించి.. 30కి పైగా వైద్య విభాగాల్లో సేవలందించడం మొదలు పెట్టారు. 2016లో నాగ్‌పూర్‌లోనూ సకల సదుపాయాలతో ఆలెక్సిస్ పేరుతో ఓ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించారు జులేఖా.

**30 బెడ్లతో ప్రారంభమై....** షార్జాల్లో తన మొదటి ఆస్పత్రిని కేవలం 30 బెడ్లతో ప్రారంభించిన జులేఖా.. ప్రస్తుతం విశాలమైన భవన సముదాయంలో దాన్ని 185 పడకలకు విస్తరించారు. ఇదే కాదు.. దుబాయ్ ఆస్పత్రిలోనూ 140 పడకల్ని అందుబాటులో ఉంచారు. ఇలా అటు యూఎఇ, ఇటు నాగ్‌పూర్‌లలో ప్రారంభించిన అన్ని ఆస్పత్రుల్లో 30కి పైగా వైద్య విభాగాల్లో రోగులకు సేవలందిస్తున్నారు జులేఖా. ఈ క్రమంలో గైనకాలజీ, పిడియాట్రిక్స్, కార్డియాలజీ, పీడియాక్రటిక్ కార్డియాలజీ, క్యాన్ససం కేర్, పల్మనాలజీ, ప్లాస్టిక్ సర్జరీ బేరియాట్రిక్ సర్జరీ మూత్రపిండ సమస్యలు, నేత్ర వైద్యం, చర్మ సమస్ల, జీర్ణ సంబంధిత సమస్యలు, ఆర్థోపెడిక్స్, ఫిజియోథెరపీ.. ఇలా దాదాపు ప్రతి వైద్య విభాగంలోనూ నాణ్యమైన సేవలందేలా చొరవ తీసుకుంటుంన్నారు. ఒకసారి రోగి ఆస్పత్రిని సంప్రదిస్తే.. ఆరోగ్య సమస్య పూర్తిగా నయమ య్యాకే తిరిగి ఇంటికి వెళ్లాలన్నది ఆమె సిద్ధాంతం. ఈ ఆలోచనలతోనే అనారోగ్యాలు, నిర్ధరణ పరీక్షలు, చికిత్సలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరికరాలు, టెక్నాలజీని తమ ఆస్పత్రుల్లో అందుబాటు ఉంచారామె. అంతేకాదు.. ఆయా వైద్య విభాగాల్లో వందలాది మంది వైద్య నిపుణులు, స్టాఫ్ నర్సులతో. పూర్తి స్థాయి నాణ్యమైన వైద్య సేవల్ని అందిస్తూ, ప్రపంచంలోనే అత్యుత్తమ డాక్టర్లలోఒకరిగా పేరు సంపాదించుకున్నారీ డాక్టరమ్మ.

**సమాజానికి తన వంతుగా...** అవసరంలో ఉన్న వారికి ఉచితంగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలందించడంతో పాటు.. వివిధ ఆస్పత్రులు నిర్వహిస్తూ దీన్ని వ్యాపారంగానూ మలచుకున్నారు జులేఖ ప్రతస్తుతం రూ. 3632 కోట్ల సంపాదనను ఆర్జించిన ఆమె... యుఎఈ ఫోర్బ్స్ విడుదల చేసిన అత్యంత సంపాదన వనరుల జాబితాలోనూ చోటు దక్కించుకున్నారు. తన వైద్య సేవలకు గుర్తింపుగా బోలెడన్ని అవార్డులు రివార్డులు అందుకున్న ఆమె ఖాతాలో 'ప్రవాసి భారతీయ సమ్మాన్ పురస్కార, జీవిత సాఫల్య పురస్కారం, మిడిల్ ఈస్ట్ హెల్త్‌కేర్ ఇండస్ట్రీ అవార్డు.. వంటి ప్రముఖ అవార్డులున్నాయి. ప్రస్తుతం తన 84 ఏళ్ల వయసులోనూ అలుపు లేకుండా, చురుగ్గా వైద్య సేవలందిస్తున్నారామె. ఇక గత కొన్నేళ్లుగా.. సమాజ సేవలకూ నడుం బిగించారు జులేఖా. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంకు నాగ్‌పూర్‌లో అత్యుత్త వైద్య సెంటర్‌ను ప్రారభించేందుకు రూ.198 కోట్లు వెచ్చించగా.. తన వంతుగా రూ.20 కోట్లను విరాళంగా అందించారామె. ఇక డాక్టర్ జులేఖా టస్'ను నెలకొల్పిన ఆమె.. ఈ వేదికగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు కొన్ని రకాల మందులు, సర్జికల్ యాక్సెసరీస్.. వంటివీ ఉచితంగా అందిస్తున్నారు. మురికి వాడల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూనే.. మానసిక సమస్యలున్న చిన్నారులకు ఉచితంగా వైద్య సేవలందించిన అంశాలపై ప్రత్యేక వర్క్‌షాప్స్, సెమినార్స్, నిర్వహిస్తూ యువ వైద్య విద్యార్థుల్లో నైపుణ్యాల్ని మరింతంగా పెంచుతున్నారు జులేఖా. ❑

# మీరు ఆనందంగా ఉన్నారా?



పిల్లలు హాయిగా నవ్వుతూ తుళ్లుతూ ఆనందంగా పెరగాలని కోరుకోని అమ్మానాన్నలు ఉండరు. అది సాధ్యమవ్వాలంటే ముందు మీరు సంతోషంగా ఉండాలి.

❖ సంతోషంగా ఉన్న తల్లిదండ్రులే తమ సమయాన్ని పిల్లలతో ఎక్కువగా గడపడానికి ఇష్టపడతారట. వారితో సానుకూల సంభాషణలు జరుపుతారు. దీంతో పిల్లలూ తమ ఆలోచనలు, ఇబ్బందులు వంటివేవైనా వారితో పంచుకోవడానికి వెనకడరు. అలా వారి మధ్య బలమైన బంధం ఏర్పడుతుంది.

❖. మనసు తేలికగా ఉంటే చక్కని ప్రణాళికలూ వేయగలుగుతాం అవునా? అంటే చిన్నారుల భవిష్యత్తు, వారికి సరైన మార్గాన్ని సూచించడం వంటివన్నీ సాధ్యమవుతాయి. ఇలా వారికి మంచి చెడు, క్రమశిక్షణ విలువ వంటివి తెలియజేసినవారూ అవుతారు.

❖ మీ భావోద్వేగాలను బట్టే ఇంటి వాతావరణం ఉంటుంది. అది సానుకూలంగా ఉండాలంటే మీ ప్రవర్తన మీపై ఆధారపడి ఉంటుంది. మాట్లాడే మాట, చేతులు అన్నీ అదుపులో ఉండాలి. అలా ఉండాలంటే గొడవలు, ఆఫీసు ఒత్తిళ్లను బయటే వదిలిరండి. ఇంటికి వచ్చాక మీ పూర్తి సమయం పిల్లకే అనుకోండి వాళ్లతో గడిపే ఆ సమయంలో మీ మనసూ తేలిక పడుతుంది. పిల్లలకీ మీతో గడిపే వీలు చిక్కుతుంది. వాళ్ల సందేహాలను తీర్చడం, కొత్తఅంశానలు నేర్పించడం చేస్తే కోరుకున్న రంగాల్లో రాణిస్తారు.

❖ చెబితే కంటే పెద్దవాళ్లని చూసే చిన్నారులు ఎక్కువగా నేర్చుకుంటారు. కాబట్టి ఇలా చేయండి. అలా ఉండండి అని సూచనలు ఇవ్వకుండా.. మీరు ఆటలు వ్యాయామం వంటివి వాళ్లతో కలిసి చేయడానికే ప్రయత్నించండి. పిల్లలు మిమ్మల్ని అనుసరిస్తారు. ఆరోగ్యానికి తోడు ఆహ్లాదం కూడా. ❑

# నోరూరించే కొబ్బరి ఖీమా బాల్స్..



**కావలసినవి :** కొబ్బరి – ఒక చిన్న చిప్ప, కారం–అర టీస్పూ, పసుపు–చిటికెడు, గరంమసాలా–అరటీస్పూను, ధనియాల పొడి–అరటీస్పూను, కొత్తిమీర తరుగు–మూడు టీస్పూన్లు, శనగపిండి–రెండు టీస్పూన్లు , పచ్చిమిర్చి–రెండు టీస్పూన్లు, ఎండుమిర్చి–రెండు స్పూన్లు, కరివేపాకు–రెండు రెమ్మలు, ఉప్పు రుచికి సరిపడా, నూనె– రెండు టేబుల్ స్పూన్లు

**తయారీ విధానం :** పచ్చిమిర్చిని సన్నగా తరిగి పెట్టుకోవాలి. కొబ్బరి చిప్పలోని కొబ్బరిని తురుముకోవాలి. కొబ్బరి తురుముని గిన్నెలో వేసి కారం, పసుపు, గరం మసాలా, ధనియాలపొడి, కొత్తిమీర తరుగు, రుచికి సరిపడా ఉప్పువేసి కలపాలి. చివరిగా శనగపిండివేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఉండలుగా చుట్టుకోవాలి. బాణలిలో నూనెవేసి వేడెక్కిన తరువాత ఉండలను వేసి వేయించాలి. ఉండలు వేగిన తరువాత పచ్చిమిర్చి ముక్కలు, కరివేపాకు వేసి మూడు నిమిషాలు వేయించితే కొబ్బరి ఖీమా బాల్స్ రెడీ ఉల్లిపాయ ముక్కలు, నిమ్మరసంతో సర్వ్ చేసుకోవాలి. ❑

# రాచరికపు అందాలు నగల్లో..









అర్థం చెప్పె రాధాకృష్ణులు, అందానికి ప్రతిరూపాలైన రవివర్మ చిత్రలేఖనాలు, అలనాటి రాజదర్బాన్ని ప్రతిబింబించే మ్యూరల్స్ వంటివన్నీ నగల్లో ఒదిగితే ఎలా ఉంటుంది. ఈ ఆలోచనే డిజైనర్లకు వచ్చిందేమో అనిపిస్తుంది. ఈ పోట్రెయిట్ ఆభరణాలని చూస్తే..











## చెలి చిట్కా



క్యాబేజీ ఉడికేట ప్పుడు వచ్చే వాసననచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑

# చికిత్సతో పాటు కౌన్సెలింగ్ అవసరం..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** కొందరి విషయంలో ప్రేమకూడా ఒక మానసిక రుగ్మతగా భావించవలసివస్తోంది. కొన్ని సందర్భాలతో కొన్ని రుగ్మతలు లేదా ఉద్యోగలోపాలు ఉన్నవారు ప్రేమలోపడుతారని అనిపిస్తోంది. నా స్నేహితురాలి విషయం పరిశీలిస్తే నాకు ఈ భావాలు కలుగుతున్నాయి. ఆమె చిన్నప్పటి నుంచి మంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నది. 10వ తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చింది. ఇంటర్‌లో రాత్రిపగలు విశ్రాంతి లేకుండా చదివి ర్యాంకు తెచ్చుకున్నది. పేరున్న ఇంజినీరింగ్ కాలేజీలో సీటు సాధించింది. మొదటి ఏడాది బాగానే చదివింది. అయితే రెండవ సంవత్సరం చదువులో వెనకబడింది. ఎప్పుడు గదిలో ఒంటరిగా ఉండటానికి ప్రయత్నించేది. స్మార్ట్ ఫోనే లోకంగా గడిపేది. రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్‌లో సగం పేపర్లు పెండింగ్ పడటంతో ఆమె వ్యవహారంపై అందరికి అనుమానం వచ్చింది. కాలేజి యాజమాన్యం ఈ విషయం వారి తల్లితండ్రులకు తెలిపారు. వారు ఆమెను ఇంటికి తీసుకెళ్ళి కారణం అడిగితే తనకు ఏకాగ్రత కుదరడం లేదని, చదివింది మరచిపోతున్నానని చెప్పింది. అయితే ఇంటి వద్ద ఉండగానే ఒక రోజు తీవ్రంగా ఎవరి మీదో కేకలు వేసి స్మార్ట్‌ఫోన్ నేలకేసి కొట్టి ముక్కలు చేసింది. బెడ్ మీద పడుకుని ఎక్కిఎక్కి ఏడవడం ప్రారంభించింది. దీంతో ఆమె తల్లి గదిలోకి వెళ్ళి అనునయించి, సముదాయించింది. నెమ్మదించిన తరువాత కారణం అడిగితే ఏమో తెలియడంలేదని చెప్పింది. తనకే తెలియకుండా ఇలా ప్రవర్తిస్తున్నానని తెలిపింది. అయితే ఇదో గాలి తత్వం అని భావించిన తల్లిదండ్రులు పొరుగూరిలోని మంత్రికుని వద్దకు తీసుకుని వెళ్లి మంత్రాలు వేయించి తాయెత్తు కట్టించారు. వారం తరువాత కాలేజికి పంపారు. రాను రాను ఆమె ప్రవర్తనలో విపరీత ధోరణి చోటు చేసుకోవడంతో తన రూంలో ఉన్న ఇతర విద్యార్థిణులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ ఆమె తల్లి దండ్రులను పిలిపించి విషయం చెప్పారు. ఆమె ఏదో మానసిక రుగ్మతలతో బాధపడుతున్నదని, సైకియాట్రిస్టుకు చూపడం మంచిదని సలహా ఇచ్చారు. ఆమె తల్లిదండ్రులు ఇక చేసేది లేక నగరంలో ఉన్న ఒక మానసిక వైద్య కేంద్రానికి తీసుకెళ్ళారు. డాక్టరు అన్ని పరీక్షించి ఆమె తీవ్రమైన డిప్రెషన్‌కు లోనవుతున్నదని, అలాగే హఠాత్తుగా ఆమెలో మ్యూనియా లక్షణాలు కనిపిస్తున్నాయని చెప్పారు. దీనిని బైపోలార్ డిజార్డర్ అంటామని కొంత దీర్ఘకాలం చికిత్స తప్పదని చెప్పారు. వారం రోజులు ఆసుపత్రిలోనే ఉంచి, తరువాత ఇంటికి తీసుకెళ్ళారు డాక్టర్ చెప్పిన ప్రకారం మందులు వాడుతున్నారు. ఏడాదిగా మందులు వాడుతున్నప్పటికి ఆమెలో ఎలాంటి మార్పు రాలేదు. దీనితో ఒక సైకాలజిస్టు సలహాతో ఆమె ప్రవర్తన దృక్పథం, అలవాట్లు, వ్యసనాలను గూర్చి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆమె సెల్‌ఫోన్ కాల్ డేటా పరిశీలించారు. ఆమె ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం పజ్జీగేమ్ ఆడటానికి అలవాటు పడిందని, అలాగే ఒక అబ్బాయితో పరిచయం పెంచుకున్నదని తెలుసుకున్నారు. అతను ఇంటర్ ఫెయిలై గాలికి తిరుగుతున్నాడని, వ్యసనపరుడని ఆరాతీస్తే తెలిసింది. ఇప్పుడు అతని నుంచి దూరం చేయడం ఎలాగో అర్థం కాకుండా బాధ పడుతున్నారు. దీనికి మీరు సరైన మార్గం సూచించగలరు.

– ఒక సోదరి, తిరుపతి



**జవాబు :** అమ్మా మీరు అన్నట్టు కొందరి విషయంలో ప్రేమ వ్యవహారాలలో రుగ్మత లక్షణాలు దాగి ఉంటాయి. సహజంగా మానసిక రుగ్మతలకు హార్మోన్ల అసమతుల్యత కారణం దానికి మూలం పలు అంశాలు ఉంటాయి. కొందరు యువకులలో శృంగార (సెక్స్) హార్మోన్లు విపరీతంగా ప్రకోపిస్తుంటాయి. దీనివల్ల వారు అపరిపక్వ ప్రేమలో పడుతుంటారు. వారు కోరుకున్నది లేక అనుకున్నట్టు జరగకపోతే విపరీతంగా స్పందిస్తుంటారు. అలాగే ఉన్మాదం, ఇతర సమస్యలు ఉన్న వారిలో కూడా శృంగార తపన ఉండే అవకాశాలు ఉన్నాయి. దీనివల్ల కొన్ని సందర్భాలలో వారు తీవ్రంగా స్పందిస్తుంటారు. అందుకే పాతకాలంలో 'పెళ్లి చేస్తే పిచ్చికుదురుతుంది' అన్న సామెత ఉంది. కాబట్టి యవ్వనంలో మానసిక రుగ్మతలతో బాధపడే వారిలో శృంగారపర కోర్కెలు కాంక్షలు ఆరాటం లాంటి అంశాలను పరిశీలించడం మంచిది. ఆ కోణంలో గమనించి సరైన కౌన్సెలింగ్ ఇస్తూ సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించడం తప్పనిసరి. మీ స్నేహితు రాలికి చికిత్సతో పాటు కౌన్సెలింగ్ చేయించడం మంచిది. ❑

వ్యథ

# నామస్మరణ





మహాదేవుడైన శంకరుడు హాలాహలము తాగి వ్యాకులుడైనప్పుడు రామ నామమును మనసారా స్మరించుటచేతనే, ఆ కష్టము తొలగెను' అని సమర్ధ రామదాసు తన దాస బోధలో వివరించారు. ఇంకా ఆయన పరమాత్ముడగు వారి నామము జపించి ప్రహ్లాదుడు తండ్రి బెట్టు పలు కడగండ్ల నుండి బతికెను అని నామ ప్రాశస్త్యాన్ని అనేక ఉదాహరణలతో తెలిపారు. ఇక సాయి సాయి సాహిత్యంలో నవవిధ భక్తులనూశ్రయించి కృతకృత్యుయిన వారెందరో అందులో ఒక సంఘటన, ఆ రోజు 31 మార్చి, 1915. ఇది నాచ్నే మనసులో ముద్రించుకొనిపోయిన పర్వదినం. ఆనాడు ఆయన శాంతారాం మోరేశ్వరఫాన్సే ఇంకా మరి కొందరితో ప్రయాణం చేస్తున్నాడు దట్టమైన అడవి గుండా. అదీ ఎడ్ల బండిపైన. రహదారి కూడా ఎత్తు పల్లాలతో కనుమ గుండా పోతోంది. వారు పాన్‌షెట్ కనుమ వద్దకు వచ్చారు. అక్కడ పెద్ద పులులు ఉంటాయి కూడ. ఒక చోట భయంతో ఎద్దులు వెనుకకు నడవసాగాయి. అది ఇరుకుదారి. బండి ఏ మాత్రం ప్రక్కకు కాస్త ఒరిగినా అందరూ లోయలోనే పడతారు. ఎద్దులుఎందుకు వెనకకు పోతున్నాయో శాంతారాం చూచాడు. ఎదురుగా భయంకరంగా పెద్ద పులి పడుకుని బండిలోని వారివైపు చూస్తుంది. పైగా దాని కనులు చీకటిలో మెరవసాగాయి. ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్నట్లుంది వారి పరిస్థితి. బండి వెనకకు వెళ్లి లోయలో పడకుండా పెద్ద రాయిని పెట్టేందుకు దిగుదామని శాంతారాం అనుకున్నాడు. వెంటనే సాయి భక్తుడైన నాచ్నే 'జై సాయిబాబా! పరుగు పరుగున వచ్చి మమ్మల్ని ఈ ఆపద నుండి కాపాడు' అని అరిచాడు. బండిలోని వారంతా కూడా జై సాయిబాబా అని పెద్దగా అరచారు. సాయి నామం సాయి చెవులకు సోకింది. ఆ అరుపులు విని సాయి ఊరుకుంటాడా! ఇక పులికి భయం వేసి బండి పక్కనుండే పరుగు పరుగున పారిపోయింది. వారు ఆ గండం నుండి బయటపడ్డారు సాయి నామస్మరణ చేసి. ఏనుగులచే తొక్కించినా ఏమీ కాలేదు అలనాటి ప్రహ్లాదునకు. నాచ్నే, తదితరులకు అడవిలో అర్ధరాత్రి పులి వలన ప్రాణ హాని కలగలేదు. ఇదే సాయి నామమహిమ. ఏ కాలమదైనా, ఏ సమయమందైనా సాయిని స్మరించెదము గాక. మార్చి 31, నాటి నేచ్నేను కాపాడినట్లు సాయి నామము మనలను కూడా కాపాడు గాక.

– యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం



# హెడ్‌కోచ్‌గా ద్రవిడ్ కొనసాగింపు!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా రాహుల్‌ద్రవిడ్‌ను కొనసాగిస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. ప్రధాన కోచ్‌గా కొనసాగేందుకు ద్రవిడ్‌కూడా సుముఖత వ్యక్తంచేసాడు. దీనితో బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. రాహుల్‌తోపాటు ఇప్పటికే ఉన్న సహాయక సిబ్బంది పదవీకాలాన్ని కూడా బిసిసిఐ పొడిగించింది. దీనిప్రకారం బ్యాటింగ్‌కెటచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్‌కోచ్ పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌కు పొడిగింపు లభించింది. అయితే వీరు ఎప్పటివరకూ ఈపదవిలో ఉంటారనేది మాత్రం బిసిసిఐ వెల్లడించలేదు. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీలు జరగనున్నాయి. టీమిండియాతో గత రెండేళ్లప్రయాణం ఎన్నో జ్ఞాపకాలు అందించిందని, ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూసామని మేనేజ్‌మెంట్‌తోపాటు జట్టునుంచి కూడా తనకు ఎంతో సహకారం లభించిందని ద్రవిడ్ అన్నాడు. డ్రెస్సింగ్‌రూమ్‌లో సృష్టించిన వాతావరణం పట్ల ఎంతో గర్వంగా ఉందని, జట్టులో మంచి ఆటగాళ్లు ఉన్నారని, మేం సరైన దారిలోనే ఉన్నామన్నారు. మా సన్నద్ధతపై స్పష్టత ఉందని నాపై నమ్మకం ఉంచి ఛాన్స్ ఇచ్చిన బిసిసిఐకి ధనవయవాదాలు నా విజన్ పట్ల విశ్వాసంతో మద్దతుగా నిలిచిందని పేర్కొన్నాడు. వన్డేప్రపంచకప్ ముందు జట్టు చాలా సవాళ్లను ఎదుర్కొన్నదని అన్నింటిని తట్టుకుని నిలబడగలిగామన్నాడు. ఆసమయంలోకూడా బిసిసిఐ మద్దతు మరువేమని, జట్టుకోసం కొన్నిసార్లు కుటుంబానికి దూరంగాఉండాల్సి వచ్చేందని, నాకోసం నాకుటుంబసభ్యులు చాలా తానయగాలు చేసారన్నాడు. వారి మద్దతు ఎప్పుడూ మరువలేనన్నాడు. బిసిసిఐ అధ్యక్షుడు రోజర్‌బిన్నీ, కార్యదర్శి జైషాలు కూడా రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వన్డేప్రపంచకప్ తర్వాతకోచ్‌గా ద్రవిడ్ పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. దాంతో ఆతడిని అదేపదవిలో కొనసాగమని క్రికెట్ మాజీలు, బిసిసిఐ పెద్దలుకొంతకాలంగా ఆడుగుతూ వస్తున్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌లు కూడా అదే కోరుకున్నారు. తొలుత విముఖతచూపించిన ద్రవిడ్ ఆ తర్వాత అంగీకరించాడు.

# ప్రొటీస్‌తో సిరీస్‌కు వీరిద్దరూ ఉన్నట్లేనా?



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ప్రస్తుతం టీమిండియా టి20 సిరీస్ ఆడుతోంది. సీనియర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీతోపాటు జస్‌ప్రీత్‌బుమ్రా, షమీ, సిరాజ్, జడేజా వంటి సీనియర్లు లేకుండానే సూర్యకుమార్ కెప్టెన్సీతో బరిలోకి దిగింది. వచ్చేనెల 10నుంచి సుమారు నెలరోజులపాటుసాగే దక్షిణాఫ్రికా పర్యటనకు సీనియర్లు మొత్తం వస్తారన్న అంచనాలున్నాయి. కానీ స్టార్ బ్యాటర్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శరనమలు మాత్రం పరిమిత ఓవర్ల సిరీస్‌లకు అందుబాటులోకి రాకపోవచ్చన్న సమాచారం ఉంది. ఇప్పటికే విరాట్‌కోహ్లీ వన్డే టి20 సిరీస్‌నుంచి తనకు విశ్రాంతి ఇవ్వఆలని బిసిసిఐకి ప్రతిపాదించాడు. టెస్టు సిరీస్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత ఇప్పటివరకూ విరాట్‌పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు. తాజాగా వన్డేప్రపంచకప్‌లో ఆతడే టాప్ స్కోరర్ అయినా దక్షిణాఫ్రికాతో వన్డేలకు దూరంగా ఉండాలనుకోవడం మాత్రం అభిమానుల్లో అనుమానాలను పెంచుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌నుంచి వైదొలిగేందురకే ఈ నిర్ణయం తీసుకున్నాడా అన్న చర్చనడుస్తోంది. మరోవైపు కెప్టెన్ రోహిత్‌శర్మనుంచి ఎలాంటి ధృవీకరణ రాలేదు. బుమ్రా, జడ్డు, షమీ, సిరాస్‌లు మాత్రం మూడు ఫార్మాట్లలో ఉంటారు. దక్షిణాఫ్రికాతో టీమిండియా మూడు వన్డేలు, రెండు టెస్టులను టీమిండియా ఆడుతుంది. డిసెంబరు 10న మొదలయ్యే టూర్ జనవరి 7తో ముగుస్తుంది. భారత జట్టుచీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ఈ సిరీస్‌లకు జట్ల ఎంపికపై కసరత్తులుప్రారంభించింది. ప్రస్తుతం కోహ్లీ కుటుంబంతో లండన్ విహారయాత్రకు వెళితే రోహిత్‌కూడా యుకెలోనే ఉన్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆసీస్‌తో వన్డేప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమితో భారత ఆటగాళ్లు తీవ్ర నిరాశకు గురైన సంగతి తెలిసిందే.

# అదానీ కంపెనీని కొనేస్తున్న ఐటిసి!




**ముంబై, నవంబరు 29:** అదానీ గ్రూప్ తన కోర్ వ్యాపారాలపై దృష్టిసారించే క్రమంలో కొన్ని వ్యాపారాల నుంచి ఇటీవల తప్పుకుంటున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ఎఫ్‌ఎంసిజి వ్యాపారాన్ని విక్రయించాలని చూస్తోంది. ప్రముఖ మీడియా సంస్థ తాజా నివేదిక ప్రకారం అదానీ గ్రూప్ అదానీ విల్మార్‌లో తన వాటాను ఐటిసికి విక్రయించవచ్చని వెల్లడైంది. ఎడిబుల్ ఆయిల్ తయారీ కంపెనీలో అదానీ గ్రూప్‌కు ఉన్న 44శాతం వాటాను అదానీ విక్రయించాలని చూస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో అనేక ఇన్వెస్టర్లతో వాటా విక్రయంపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఐటిసి కొనుగోలు ఆసక్తి చూపినట్లు సమాచారం. అయితే దీనిపై ఎలాంటి అధికారి ప్రకటన వెలు వడలేదు. దేశంలో పురాతనమైన, ఎఫ్‌ఎంసిజి వ్యాపారంలో బలమైన ఆటగాడిగా కొనసాగుతున్న ఐటిసి ఇప్పటికే అనేక ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ సన్‌ఫీస్ట్ బిస్కట్, ఆశీర్వాద్ గోధుమ పిండి, యప్పీనూడుల్స్ కంపెనీ ఎఫ్‌ఎంసిజి ఆదాయంలో 83-84శాతం వాటా కలిగి ఉన్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ ఉత్పత్తుల ద్వారా ఐటిసి రూ.19,123 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. అయితే ప్రస్తుతం ఐటిసి ఈ విభాగంలో తన పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించాలనుకుంటోంది. చాలా కాలంగా ఎడిబుల్ ఆయిల్ వ్యాపారంలోకి ప్రవేశించేందుకు ఐటిసి ఆసక్తి కనబరుస్తోంది. అందువల్ల ప్రస్తు తం అదానీ విల్మర్ వాటాలను కొంటుం దా లేక తన సొంత బ్రాండ్ ఏర్పాటు చేసుకుంటుందా అనే విషయం తెలియాల్సి ఉంది. అదానీగ్రూప్ తనవాటాను విక్రయించడానికి జిక్యూజి భాగస్వాములు, ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో చర్చలు జరుపుతోంది. అదానీ విల్మార్ వాటా విలువ రూ.20 నుంచి రూ.24 వేల కోట్లుగా ఉం టుందని అంచనా.

# డిసెంబరు 1 నుంచి కొత్త మార్పులు..

**ముంబై, నవంబరు 29:** సంవత్సరం చివరి నెల డిసెంబర్ ప్రారంభం కానుంది. నవంబరు నెల ముగియబోతోంది. డిసెంబర్ నెలలో చాలా ముఖ్యమైన మార్పులు జరగబోతున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. బ్యాంకింగ్ రంగం నుంచి టెలికం రంగానికి ఈ మార్పులు జరగనున్నాయి. అలాగే ఇంటి వంటగదిపై కూడా ప్రభావం చూపుతుంది. గ్యాస్ సిలిండర్ ధరలు నెల మొదటి రోజు మారుతుంది. గత కొన్నేళ్లుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు. కానీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల్లో మార్పులు నిరంతరంగా కనిపిస్తున్నాయి. ఈ మార్పు నవంబరు నెలలో రెండు సార్లు కనిపించింది. మొదటి తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచారు. ఆ తర్వాత ధర రూ.2000కి పడిపోయింది. ఆ తర్వాత ధరలు తగ్గాయి. ఈ సారి గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలలో కొంత మార్పు ఉండవచ్చు. మీరు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, పెన్షన్ పొందినట్ల యితే నవంబరు నెలాఖరులోపు మీ జీవిత ధృవీకరణ పత్రాన్ని కచ్చితంగా సమర్పించాలి. మీరు దీన్ని చేయక పోతే, తదుపరి పెన్షన్ రావడం ఆగిపోవచ్చు. ఒక పెన్షనర్ సంవత్సరానికి ఒకసారి తన జీవితాఇకి సంబంధించిన రుజువు ఇవ్వాలి. సూపర్ సీనియర్ సిటిజన్లు అంటే 80 యేళ్ల పైబడిన వారికి అక్టోబరు 1నుంచి నవంబరు 30వరకు, 60యేళ్ల పైబడిన 80యేళ్ల లోపు వారికి నవంబరు 1నుంచి నవంబరు 30వరకు ఈ సదుపాయం కల్పించారు. డిసెంబరు 1నుంచి టెలికం రంగంలో కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. మొబైల్ సిమ్ కొనుగోలు నిబంధనలను ప్రభుత్వం కఠినతరం చేసింది. దీని అర్థం పూర్తి కెవైసి లేకుండా ఏ దుకాణ దారుడు ఏ సిమ్‌ని విక్రయించలేరు. మరోవైపు ఏవ్యక్తి కూడా పెద్దమొత్తంలో సిమ్ కార్డులను కొనుగోలు చేయలేరు. నిబంధనలను మార్చడం ద్వారా టెలికం డిపార్ట్‌మెంట్ ఒక ఐడిపై పరిమితి సిమ్‌కార్డులను జారీచేసే నిబంధనలలను రూపొందించింది. నకిలీ సిమ్ కార్డుల వల్ల జరిగే మోసాలను అరికట్టేందుకు వీలుగా డిపార్ట్‌మెంట్ ఈ విధంగా చేసింది. ఎవరైనా ఈ నిబంధనను పాటించకుంటే రూ.10 లక్షల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం క్రెడిట్ కార్డు వినియోగం బాగా పెరిగింది. మరోవైపు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, దాని రెగాలియా క్రెడిట్ కార్డులో అందుబాటులో ఉన్న లాంజ్ యాక్సిస్ ప్రోగ్రామ్‌లో మార్పులు చేసింది. ఈ మార్పు డిసెంబరు 1 నుంచి అమల్లోకి రానుంది.









# మరోమూడేళ్లు ఐపిఎల్‌లో ధోనీ

**చెన్నై:** టీమిండియా మాజీ కెప్టెన్ చెన్నై సూపర్‌కింగ్స్ సారథి మహేంద్రసింగ్‌ధోనీపై దక్షిణాఫ్రికా దిగ్గజ బ్యాటర్ ఎబిడివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ధోని ఒక సర్‌ప్రైజ్ ప్యాకేజ్ అని ఆతడి భవిష్యత్తు అంచనావేయడం ఎవరికీ సాధ్యంకాదన్నాడు. ఏదేమైనా ఐపిఎల్ 2024 వేలం నేపథ్యంలో సీఎస్కే ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయం తనకు సంతోషం ఇచ్చిందని హర్షం వ్యక్తంచేసాడు. 2023లో సిఎస్కే విజేతగా నిలిచింది. అంతకుముందు సీజన్‌లో ఘోరంగా విఫలం అయింది. 41ఏళ్ల ధోనీ వయసు రీత్యా వచ్చే ఏడాది ఐపిఎల్‌కు వీడ్కోలు పలుకుతాడని అన్నారు. కానీ రిటెన్షన్ గడువు ముగిసే నేపథ్యంలో సిఎస్కే తమ రిటెన్షన్ లిస్టులో ధోనీపేరును చేర్చడం అభిమానుల్లో కొతనత ఉత్సాహం నింపింది. ఈక్రమంలోనే ఎబీడీ స్పందిస్తూ ధోనీ మరో రెండుమూడేళ్లపాటు ఐపిఎల్‌లో కొనసాగుతాడు. ఆసత్తా ఉందని అన్నాడు. రిటెన్షన్‌లో ఆతడిపేరు చూడగానే ఎంతో సంతోషం కలిగిందని, గత సీజన్ ఆతడికి చివరిది అవుతుందంటూ వార్తలు వచానచయి. అయితే 2024 సీజన్‌కూడా ఆడేందుకు సిద్ధం అవుతున్నాడని అన్నాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.